ఆదివారం
గత వారం జ్ఞాపకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
PUBLISHED FROM ONGOLE, GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-5-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 101, పేజీలు : 10+4 వెల : 6.50

భర్తకు రూ. 50వేల భరణం చెల్లించాలని ఆదేశం 5లో

పంజాబ్‌లో ఆగని గ్యాస్ లీక్‌లు

# పేదలకు రాజధానిలో ఇళ్ల స్థలాలు

## 50 వేల మందికి అమరావతిలో ఇవ్వనున్నట్లు ప్రకటించిన సిఎం జగన్

## గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 10 లేఅవుట్లలో పట్టాలు

## ఎన్టీఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 11 లేఅవుట్లలో పట్టాలు

## 1402.58 ఎకరాల్లో 50,004 మందికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు

## హైకోర్టుకు అదనపు భవనం నిర్మాణం,14 కోర్టు హాళ్లకు అవసరమైన సదుపాయాల కల్పన



**విజయవాడ,మే11, ప్రభాతవార్తప్రతినిధి:** ఇళ్లులేని 50వేలమంది పేదవారికి నిర్దేశిత వ్యవధిలో అమరావతి రాజధాని ప్రాంతంలో ఉచిత నివేశన స్థలాల పత్రాలు ఇస్తామని సిఎం వైఎస్ జగన్ తెలిపారు. ఈ విషయంలో అధికారులు పూర్తి స్థాయి కార్యచరణ అమలుకు అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారని తెలిపారు. పేదల కోసం ఇళ్లు ఇవ్వాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఎవ్వరు అడ్డుకోలేరన్నారు. నవరత్నాలు పేదల ఇళ్ళు కింద గుంటూరు,ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన పేదల సొంతింటిల్లు కల నేరవేర బోతుందన్నారు. ప్రస్తుతమున్న హైకోర్టుకు అదనపు భవనం నిర్మాణంకూడా పూర్తవుతోందన్నారు. పురపాలక పట్టణాభివృద్ధి శాఖపై సిఎం జగన్ గురువారం తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకంటూ సొంత ఆస్తిలేని ప్రతి కుటుంబానికి ఉచితంగా నివేశనస్థలం, గృహాన్ని ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇది ఇళ్లులేని నిరుపేదల చిరకాల వాంఛ నేరవేర్చే బృహత్త కార్యక్రమన్నారు. ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలకు చెందిన సుమారు 50వేల మంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. 1402.58 ఎకరాల్లో 50,004 మందికి పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని, మొత్తం 21 లేఅవుట్లలో పేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందుతాయని తెలిపారు. గుంటూరు జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 10 లేఅవుట్లల్లో, ఎన్టీఆర్ జిల్లాకు చెందిన లబ్ధిదారులకు 11 లే అవుట్లలో ఇళ్ల పట్టాలు అందిస్తామన్నారు. ఈ స్థలాల్లో మౌలిక సదుపాయాలకల్పనకు అన్నిరకాలు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ ల్యాండ్ లెవలింగ్ పనులు ముగిసాయన్నారు. దాదాపు 180 కిలో మీటర్ల మేర అంతర్గత గ్రావెల్ రోడ్లు వేసే పనులు కూడా చేపడుతున్నామని వెల్లడించారు. హైకోర్టు అదనపు ≫2

# రెండు 'సర్వోన్నత' విలక్షణ తీర్పులు



## ఎన్నికైన సర్కార్‌కే అన్ని అధికారాలు

### ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరటనిచ్చిన 'సుప్రీం'

### అసెంబ్లీ అధికారం తిరుగులేనిదన్న ఐదుగురు సభ్యుల ధర్మాసనం, ఢిల్లీపై కేంద్రం అధికారం పరిమితమే

### 2019 నాటి సింగిల్ జడ్జి తీర్పును కాదన్న బెంచి



**న్యూఢిల్లీ, మే 11:** దేశ రాజధాని ఢిల్లీలో పాలనా సర్వీసులపై నియంత్రణ ఎవరికి ఉండాలనే వివాదంలో కేంద్రానికి గట్టి షాక్ తగిలింది. ఢిల్లీ పాలన వ్యవహారాలపై సుప్రీంకోర్టు గురువారం సంచనల తీర్పు వెలువరించింది. ఢిల్లీ ప్రభుత్వానికి అధికారాలు లేవన్న గత తీర్పును తోసిపుచ్చింది. 2019 నాటి సింగిల్ జడ్జి తీర్పుతో ఏకీభవించబోమని స్పష్టం చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారి అని, నిజమైన అధికారాలు అసెంబ్లీకే ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అధికారుల నియామకంసహా ఢిల్లీ ప్రభుత్వానికి అన్ని అధికారాలు ఉంటాయని ≫8

## సభ్యుల అనర్హతపై మా జోక్యం లేదు..

### మహారాష్ట్రలో షిండే సర్కార్‌కు ఊరట

### స్పీకర్‌దే ఆ బాధ్యత

### గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టిన 'సుప్రీం'

### థాకరే పునర్నియామకంలోనూ జోక్యం చేసుకోలేం



**న్యూఢిల్లీ, మే 11:** మహారాష్ట్రలో శివసేనసంక్షోభంపై సుప్రీంకోర్టులో విచారణ జరిపిన సుప్రీం ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వ ఏర్పాటు చెల్లనేరదని చెప్పలేమని స్పష్టంచేసింది. అలాగే అసెంబ్లీలో బలపరీక్షను ఎదర్కొనకుండా నేరుగా రాజీనామాచేసినందున ఇప్పటికిప్పుడు ఉద్ధవ్‌థాకరేను మళ్లీ ముఖ్యమంత్రిగా కొనసాగించేందుకు అవకాశం లేదని, ఆదిశగా జోక్యం కూడా చేసుకోబోమని సుప్రీం ధర్మాసనంస్పష్టంచేసింది. అలాగే తిరుగుబాటు ఎమ్మెల్యేలపై తాము అనర్హత వేటు వేయలేమని కూడా సుప్రీం బెంచ్ స్పషష్టంచేసింది.
సర్వోన్నత న్యాయస్థానం కీలకవ్యాఖ్యలుచేస్తూ మహారాష్ట్ర గవర్నర్ ≫8

# ఎందుకు దుష్ప్రచారం?

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై విపక్షాలు చేస్తున్న ప్రచారం తప్పంటున్న ప్రభుత్వ ఆర్థిక సలహాదారు దువ్వూరి కృష్ణ



**విజయవాడ,మే11, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఏపీ ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడు, సిఎం ప్రత్యేక కార్యదర్శి దువ్వూరి కృష్ణ వెల్లడించారు. టిడిపి హయంలో 21.87శాతం, సీఏజీఆర్ రుణాలు చేసారన్నారు. సిఎం జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వహయాంలో 12,69 శాతం మాత్రమే సీఏజీఆర్ అప్పులు చేసామన్నారు. ఆర్థికంగా రాష్ట్ర వృద్ధి రేటు బాగుందన్నారు. గురువారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎవరికి పరిచయం లేని వ్యక్తిని ఆర్థిక వేత్తగా గుర్తించి వారి ద్వారా ప్రభుత్వంపై తప్పుడు సమాచారం ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోందంటూ పేర్కొన్నారు. ఆర్థిక అంశాలపై మాట్లాడాలంటే అనుభవం ఉండాలన్నారు. ఏదైనా ఆర్థిక రంగానికి సంబంధించిన ప్రత్యేక కోర్సు అయినా చేసి ఉండాలని ఇటువంటి సున్నితమైన అంశాలపై అపోహాలు సృష్టించడం ఏమిటీ? అంటూ ప్రశ్నించారు. ఆర్థిక అంశాలపై మాట్లాడే వ్యక్తుల అనుభవం ప్రభుత్వం అభ్యంతర వ్యక్తం చేస్తోందన్నారు.
ప్రభుత్వం అప్పు ఎంత అనేది ప్రశ్నార్థకం అయితే అది పూర్తిగాప్రభుత్వ వెబ్‌సైట్‌లల్లో అందుబాటులో ఉందని తెలిపారు. అపక్రటిత అప్పు అనేది ఉంద న్నారు. రాష్ట్ర విభజన జరిగే సమయానికి రిజర్వు బ్యాంకు నివేదిక ప్రకారం రూ.1,96,202 కోట్లుగా ఉందన్నారు. ఈ నాలుగేళ్లలో రూ.4,42,442 కోట్ల రుణాలు ఉన్నట్లు ఆర్బీఐ చెప్పిందన్నారు. ఇక ప్రభుత్వ హామీ ఇచ్చే రుణాలు తీసుకున్న కార్పొరేషన్లు తీసుకున్న అప్పు రూ.1,44,875 కోట్లు రుణం ఉందన్నారు. అందులో విద్యుత్తు సంస్థల రుణమే రూ.45వేల కోట్లు ఉందని తెలిపారు. ఏ రాష్ట్రమైనా అప్పు చేయాలంటే బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలు, బాండ్ల ద్వారా రుణం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. గతంలో టిడిపి ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన సమాచారం మేరకు కేంద్రం ఇచ్చిన వివరాలు ప్రకారం ఎపి అప్పు తక్కువే ఉందని చెప్పారన్నారు. ప్రభుత్వ గ్యారెంటీలు లేకుండా తీసుకున్న రుణం రూ.56,017 కోట్లు, విద్యుత్తు సంస్థలు, ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలు తీసుకున్న అప్పు 64,472 కోట్లు ఉందన్నారు. గ్యారెంటీ లేకుండా అప్పులు తీసుకుని తీర్చే శక్తి పవర్ సెక్టారహ్‌కు మాత్రమే ఉందన్నారు. రెవెన్యూ ఎక్స్‌పెండేచర్ ఎప్పుడు వృధా కాదన్నారు.
ఎలక్షన్ స్టంట్ కోసం ఖర్చు చేస్తే అది తప్పు అన్నారు. గత తెలుగుదేశం పార్టీ పాలనలో క్యాపిటల్ ఎక్స్‌పెండేచర్ 2014-15 నుంచి 2018-19 వరకు మొత్తం రూ. 76,139 కోట్లు సగటున రూ.15,227 కోట్లు ఉందని తెలిపారు. ఆర్థిక దుర్వినియోగం టిడిఇపి ప్రభుత్వ హయాంలో జరిగిందన్నారు. వాహన మిత్ర ఇచ్చి ఫైన్‌లు వేసి ప్రభుత్వం దండుకుంటువందని టిడిపి నేత చంద్రబాబు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అన్నారు. చంద్రబాబు పాలనలో వాహనాలపై రూ.270.39కోట్లు ఫైన్‌లు వేస్తే తమ ప్రభుత్వ పాలనలో రూ.183.94 కోట్లు మాత్రమే ఫైన్‌లు వేసారని తెలిపారు. కోవిడ్ సంక్షోభ సమయంలో రూ.66,116 కోట్లు ఆదాయం నష్టపోయామన్నారు. ఐనప్పటికి ఆ సంక్షోభాన్ని అధిగమించి అన్ని సంక్షేమ పథకాలు అమలు చేసామన్నారు.

జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాంధ్రరాష్ట్రం: విజయసాయి 2లో

## మునిసిపల్ స్కూళ్లు పాఠశాల విద్యాశాఖలో విలీనంపై హైకోర్టు స్టే

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం మున్సిపల్ స్కూల్స్‌ను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ఇచ్చిన జీవోపై న్యాయస్థానం స్టే విధించింది. మున్సిపల్ స్కూళ్ళ విలీనాన్ని వ్యతిరేకిస్తూ పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య(ఎంటిఎఫ్) అధ్యక్షులు ఎన్.రామకృష్ణ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు. దీనిపై గురువారం న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ కేసు విచారణ సందర్భంలో పిటిషనర్ తరపు న్యాయవాదులు ప్రభుత్వ ఈ చర్యవలన పట్టణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు విద్య అవకాశాలు తగ్గుతాయని వాధించారు. ఆస్తుల కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. దీనిపై మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇబ్బంది కలుగుతుందని తెలిపారు.
తీవ్రంగా మున్సిపల్ హైస్కూళ్లను విలీనాన్ని వ్యతి రేకించినా ప్రభుత్వం జీవో జారీ చేసిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2115 మున్సిపల్ పాఠశాలలు ఉండగా, వీటి విలీనంపై ధర్మాసానం స్టే ఇచ్చింది. పురపాలక చట్టాలకు, 74 అధికరణానికి వ్యతిరేకంగా జీవో 84 ఉందని న్యాయస్థానం అభిప్రాయపడింది. జీవో 180 ద్వారా పురపాలక పాఠశా లలపై విద్యాశాఖ అధికారుల పెత్తనానికి అవకాశం కల్పించడం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది.
జీవో 184 ప్రకారం విద్యాశాఖ నుంచి పురపాలక పాఠశాలల ఉపాధ్యాయుల జీతభత్యాలు చెల్లింపు చేయకూడదనే అంశంపైనా పిటిషనర్‌తో ఏకీభవించిన హైకోర్టు మున్సిపల్ పాఠశాలలను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తూ ఇచ్చిన జీవోపై స్టే విధించింది.

# ఇక జగన్ సర్కార్‌కు శుభం కార్డు

## ప్రజలను ప్రభావితం చేసే పార్టీలతోనే పొత్తు: పవన్



**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే తమ పార్టీ లక్ష్యమని జెఎస్పీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ఇందుకోసం పలు పార్టీలతో పొత్తులు పెట్టుకుంటామన్నారు. ఇందులో భాగంగానే బలమున్న ప్రధాన రాజకీయ పార్టీలతో కలిసి ముందుకు నడవాలని భావిస్తున్నామన్నారు. కమ్యూనిస్టు పార్టీలను గౌరవిస్తామన్నారు. అయితే ఎన్నికల్లో ప్రభావితం చేసే పార్టీలను దృష్టిలో ఉంచుకునే పొత్తులపై మాట్లాడానన్నారు. పొత్తులతో ముందుకు వెళ్తేనే ప్రస్తుతమున్న పరిస్థితుల్లో రాజకీయ పార్టీలు బలపడతాయన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం నుంచి ఆయన మీడియాతో మాట్లాడుతూ కచ్చితంగా ఎన్నికల్లో ప్రజలను ప్రభావితం చేస్తాయని భావించిన పార్టీలతోనే తమ పొత్తు కొనసాగుతుందన్నారు. పొత్తుల వలనే రాజకీయ పార్టీలు బలీయమవుతాయన్న తన వాదనలకు బీఆర్ఎస్ ఒకప్పుడు టీఆర్ఎస్‌గా ఉన్నప్పుడు పొత్తులు పెట్టుకోవడం ఇందుకు ఉదాహరణ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్నారు. అందుకు తాము అన్ని విధాలుగా సిద్ధమవుతున్నామన్నారు. 2014లోకుడా తమ పార్టీ పొత్తుల విషయంలో లోతైన అధ్యయనం చేసిందన్నారు. అప్పుడే తాము వైకాంగ్రెస్ పార్టీని దృష్టిలో ఉంచుకున్నామన్నారు. ఆ పార్టీ అధికారంలోకి రాకూడదనే సంకల్పంతో వ్యవహరించామన్నారు. అందుకే అప్పట్లో టిడిపి, బిజెపితో పొత్తు పెట్టుకున్నామన్నారు. గతంతో పోలిస్తే జనసేన బలం బాగా పెరిగిందన్నారు. తమ పార్టీ ఇప్పుడు నిర్ణయాత్మక శక్తిగా ఉందన్నారు.
సిఎం అవకాశాలపై మాట్లాడాలంటే కర్ణాటకలో కుమారస్వామి 30 సీట్లతోనే సిఎం అయ్యారన్నారు. తాను సిఎం అభ్యర్థిని అయితేనే పొత్తు పెట్టుకోవాలని కొందరంటున్నారన్నారు. వాస్తవమే గాని 2019లో ప్రజలు 40 స్థానాలు ఇచ్చి ఉంటే, నేను కుడా ఇప్పుడు సిఎం అభ్యర్థిత్వాన్ని డిమాండ్ చేసేవాడినన్నారు. ముందస్తు ఎన్నికలు వస్తే, జూన్ నుంచి క్షేత్ర స్థాయిలో కార్యచరణ ప్రారంభిస్తామన్నారు. బలీయంగా ఉన్న పార్టీలన్ని కలిసి వస్తే సంతోషమన్నారు. వైకాంగ్రెస్ దాష్టీకాన్ని బలీయంగా ఎదుర్కొంటామన్నారు. రాష్ట్రంలో ఇటీవల అకాల వర్షాలకు దెబ్బతిన్న రైతులకు న్యాయం జరిగే వరకు తాను ప్రభుత్వాన్ని నిలదీస్తానన్నారు. వారి దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. న్యాయం కోసం రైతులు ఆందోళన చేస్తారు. వారిపై అక్రమ కేసులు పెడితే సహించనన్నారు.

## జార్ఖండ్ సిఎంతో నితీశ్ కుమార్ భేటీ 3లో

# సర్కార్‌కు ఎన్‌జిటి భారీ జరిమానా

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వానికి ఎన్జీటీ చెన్నయి బెంచ్ భారీ జరిమానా విధించింది. చిత్తూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఎపి ప్రభుత్వానికి రూ.100 కోట్లు జరిమానా విధించింది. గుత్తా గుణశేఖర్ దాఖలు చేసిన పిటిషన్‌పై న్యాయమూర్తులు జస్టిస్ పుష్ప సత్యనారాయణ, నిపుణుడు డాక్టర్ కె.సత్యగోపాల్‌లతో కూడిన ఎన్జీటి చెన్నయి బెంచ్ తీర్పును వెలువరించింది. ఆవులపల్లి, ముదివీడు, నేతిగుంటపల్లి రిజర్వాయర్ల నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.
పర్యావరణం అనుమతులను సైతం ఎన్జీటీ రద్దు చేసింది. మూడు రిజర్వా యర్లను ఒకే జీవో కింద చేపట్టి మంచినీటి కోసమని ఎపి ప్రభుత్వం మొదట వాదించింది. పర్యావరణ అనుమతులు తీసుకున్న తరువాతే ఎన్జీటి ఆదేశించిన తరువాత మూడు ప్రాజెక్టులను విడగొట్టి ఆవులపల్లి రిజర్వాయర్‌కి మాత్రమే ఎపి ప్రభుత్వం పర్యావరణ అనుమతి తీసుకుంది. పర్యావరణ అనుమతుల డాక్యుమెంట్లు ఫ్యాబ్రికేట్ చేసారని ఎన్జీటీ వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఎన్జీటీ బెంచ్ ఎదుట పిటిషనరు తరుపున న్యాయవాది కె.శ్రావణ్ కుమార్ వాధించారు.



గురువారం విశాఖలో ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో కేన్సర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న సిఎం జగన్

# ఆసియాలోనే అత్యుత్తమ సమీకృత ఆరోగ్య సంరక్షణ

## విశాఖలో అపోలో కేన్సర్ సెంటర్‌ను ప్రారంభించిన సిఎం జగన్

**ఆరిలోవ (విశాఖపట్నం), మే 11, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం ఆరిలోవ అపోలో ఆసుపత్రిలో క్యాన్సర్ సెంటర్ (ఏసిసి)ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజని, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ విశాఖలో ఆసియాలోనే అత్యుత్తమమైన సమీకృత ఆరోగ్య సంరక్షణను తీసుకురావడంలో అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చేస్తున్న కృషిను ప్రశంసించారు. మన దేశాన్ని క్యాన్సర్ క్రమేణా కబళిస్తూ, ప్రతి రోజూ వ్యాధిగ్రస్తుల మరణాల రేటు పెరుగుతుండడంతో, సమస్యను అరికట్టడం మరియు అత్యుత్తమమైన పరిష్కారాలతో చికిత్స అందించాల్సిన సమయం అసన్నమైందన్నారు.
అపోలో క్యాన్సర్ సెంటర్ విశాఖపట్నంలో ప్రారంభించడం మరియు అంతర్జాతీయ స్థాయి సాంకేతికతను, మౌలిక సదుపాయాలను ఆంధ్ర ప్రదేశ్ కు తీసుకురావడానికి అపోలో చేసిన కృషిని, ఒక నాణ్యమైన క్యాన్సర్ చికిత్సా కేంద్రంగా మార్చడంలో వారి మద్దతు, వారి విధానాన్ని అభినందిస్తున్నట్లు సిఎం తెలిపారు. ≫2



గురువారం నేషనల్ టెక్నాలజీ డే సందర్భంగా ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ప్రధాని మోడీ, రాజ్‌నాథ్ తదితరులు

# సమీకృత ఆరోగ్య సంరక్షణ

అపోలో చైర్మన్ డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ ప్రజలకు అంతర్జాతీయ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించడమే అపోలో హాస్పిటల్స్ లక్ష్యమని తెలిపారు. దీనిని సాధించేందుకు తాజా సాంకేతికత మరియు మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టేందుకు మేము కట్టుబడి ఉన్నామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్ట మొదటి మరియు ఏకైక ట్రూ బీమ్ ఎస్‌టీఎక్స్ సాంకేతికతతో ఆరిలోవ అపోలో క్యాన్సర్ సెంటర్‌ను ప్రారంభిచండం మా నిబద్ధతకు ఒక నిదర్శనమన్నారు. ఈ క్యాన్సర్ సెంటర్ ప్రారంభం అనేది క్యాన్సర్ ఇకపై ప్రాణాంతకమైన వ్యాధికాదని, అది కూడా ఒక నిర్వహించదగిన పరిస్థితే అనే మా భవిష్యత్తు దార్శనీకతకు అనుగుణంగా ఉంటుందన్నారు. ఇది ట్రూ బీమ్ ఎస్‌టీఎక్స్ టెక్నాలజీ కలిగిన ఆంధ్ర రాష్ట్రంలోనే మెట్టమొదటి ఎకైక క్యాన్సర్ కేంద్రమని తెలిపారు.
అపోలో ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్‌పర్సన్ ప్రీతారెడ్డి మాట్లాడుతూ ... అత్యుత్తమ తరగతికి చెందిన అధునాతనమైన క్యాన్సర్ సంరక్షణను అందించడంపై మా దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటిస్తూ ఆరిలోవ అపోలో క్యాన్సర్ సెంటర్‌లో అంకాలజిస్ట్‌ల టీమ్ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని మొట్టమొదటి ట్రూ బీమ్ ఎస్‌టీఎక్స్ రెడియాథెరపీ సిస్టమ్‌తో సహా అత్యాధునిక వైద్య సాంకేతికతలను ఈ సెంటర్ కలిగి ఉందని, ఈ ప్రాంతంలో రోగుల సంరక్షణలో ఒక కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్‌చేయాలనేపట్టుదలతో దీనిని ప్రారంభించినట్లు తెలిపారు.



గురువారం మందసౌర్ గ్రామంలో సిఎం శివరాజ్‌సింగ్ సమావేశానికి కార్యకర్తలు వెళ్తున్న బస్ ప్రమాదానికి గురైన చిత్రం

# రాజధానిలో ఇళ్ల స్థలాలు

భవనం నిర్మాణం కుడా పూర్తవుతుందన్నారు. 76,300 చదరపు అడుగులు విస్తీర్ణంలో ఈ భవనం అందుబాటు లోకి వస్తోందన్నారు. 14 కోర్టు హాళ్లకు అవసరమైన సదుపాయాల కల్పన కుడా జరుగుతోందని వెల్లడించారు. సీఐటీఐఐఎస్ కార్యక్రమం కింద చేపడుతున్న పనులును అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. దాదాపు 12 అర్బన్ ప్రాంతాల్లో ఈ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. టిడ్కో ఇళ్ల ఫేజ్-1కు సంబంధించి 1,50,00 ఇళ్లలో ఇప్పటికీ 1.39లక్షలు పూర్తయ్యాయి. 30 ప్రాంతాల్లో 5.564 ఇళ్ళు అప్పగించామని అధికారులు వెల్లడించారు. జూన్ నాటికి మొత్తం ఇళ్లను లబ్దిదారులకు అప్పగిస్తామని అధికారులు తెలిపారు. రెండో విడుతకు సంబంధించిన 1,12,092 ఇళ్లు సెప్టెంబరు నుంచి డిసెంబరు మధ్యకాలంలో లబ్ధిదారులకు అందిస్తామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు. గుడివాడలో 8,912 టిడ్కో ఇళ్ల పంపిణికి సర్వం సిద్దం సిద్దం చేస్తున్నామని అధికారులు తెలిపారు, విశాఖపట్టణంలో బీచ్‌ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. దినికి అవసరమైన ప్రత్యేక యంత్రాలను బీచ్‌లో అందుబాటులో ఉంచాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. వీటి ద్వారా బీచ్‌లో వ్యర్థాలను తొలిగించాలన్నారు. పరిశుభ్రమైన బీచ్‌లతోనే పర్యాటకరంగం మరింత మెరుగుపడుతుందన్నారు. విజయవాడలో కృష్ణానది వరద ముప్పు నుంచి తప్పించేందుకు నిర్మించిన రిటైనింగ్‌వాల్ ద్వారా ఏర్పడ్డ రివర్‌బెడ్‌ను అందంగా తీర్చిదిద్దాలని సిఎం జగన్ ఆదేశించారు. విశాఖ, విజయవాడ నగరాలను పర్యాట కరంగ పరంగా అభివృద్ధి చేయాలన్నారు, ఎక్కడ ఈ నగరాల్లో పర్యాటకులను ఆకర్షించే ప్రదేశాలు ఉన్నాయో వాటిని అభివృద్ధి చేయాలన్నారు. ఈ నగరాలతో పాటు ఇతర నగరాల్లోను పరిపూర్ణ స్థితిలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నగరపాలక సంస్థలు. పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిని కీలకంశంగా తీసుకోవాలన్నారు. 16762 రోడ్లుకు సంబంధించి 4396.65 రిలో మీటర్లు మేరకు రోడ్లు నిర్మాణం కోసం రూ. 1826.22 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు.. ఎయిర్‌పోర్టుల నుంచి నగరాలకు వెళ్ళే రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ (గన్నవరం) నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును, భోగాపురం విమానాశ్రయం నుంచి విశాఖపట్టణం నగరంలోకి వెళ్ళే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. నగరం అందాలను మెరుగుపర్చేలా ఉంచాలని, రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎంపిక చేసిన రోడ్లను ఇదే రకంగా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలని సిఎం జగన్ ఆదేశించారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. శుద్ధి చేసిన తరువాతనే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక పెట్టాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ధి సదుపాయాలు ఉన్నాయి, లేనిది గమనించాలన్నారు. అక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలను పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణతో తనకు నివేదికను సమర్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. విజయవాడ నగరం లోని కాల్వ గట్టలపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు. వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందివ్వాలన్నారు. నగరాలు, పట్టణాల్లో నిర్మాణంలో వున్న ఫ్లైవోవర్లును, ఆర్వోబిలను సత్వరమే పూర్తి చేయాలన్నారు. అనుమతులు మంజూరైన చోట వెంటనే నిర్మాణాలను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. పట్టణాల్లో తక్కువ ధరలకు సామాన్య మధ్యతరగతి వర్గాలకు ఇళ్ళ కేటాయిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గంలో స్మార్ట్ టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామన్నారు. నగరపంచాయతీ, పురపాలక, నగరపాలక పరిపాలనా వ్యవస్థల్లో ప్రజలకు సదుపాయం కల్పించేందు కోసమే ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకునివస్తోందన్నారు. మంచినీటి, అంతర్గత రహదారులు, మురుగునీటి పారుదల తదితర వ్యవస్థల్లో అత్యంత ప్రయోజనకరమైన మార్పులను తెస్తామని స్పష్టం చేసారు. సామాన్య, మధ్య తరగతి కుటుంబాలన్నింటికి కచ్చితంగా ఇంటి సౌకర్యం కల్పిస్తామన్నారు. విశాఖ మెట్రోరైల్ ప్రాజెక్ట్‌కు సంబంధించి సమగ్ర నివేదికను తీసుకుంటున్నామన్నారు. సుమారు 75 కిలోమీటర్లు మేరకు మెట్రో రైల్ ప్రతిపాదనలను జరిగినట్లు వివరించారు. రాష్ట్రంలో మహిళా మార్ట్‌లు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. వీటికి ప్రభుత్వం నుంచి మరింత సహకారం అవసరమన్నారు. జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్(ఎంఐజిలే అవుట్లు) కోసం ఇప్పటి వరకు 82 అర్బన్ నియోజకవర్గాల్లో 6791 ఎకరాలను గుర్తించినట్లు తెలిపారు. అమరావతి కరకట్టరోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే విద్యుత్తు స్తంభాలు తొలిగించినట్లు అధికారుల నివేదిక స్పష్టంచేసిందన్నారు. సీడ్‌యాక్సెస్ రోడ్డు(ఇ-3)పైన దృష్టిపెట్టి అధికారులు పనిచేయాలన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు, వైఎస్సార్ కడపజిల్లా, కర్నూలు, శ్రీసత్యసాయి, తిరుపతుల్లో రెండు చోట్ల మొత్తం 854.9 లేఅవుట్స్‌లో పనులు వేగవంతంగా సిద్ధం చేస్తున్నామన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషనుల్లో రహదారి వ్యవస్థపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. గుంతలు పడితే వెంటనే పూడ్చి వేయాలన్నారు. నాడు, నేడు పదకం కింద మున్సిపాలిటీలు, కార్పోరేషనుల్లో రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు, నిర్వాహణ పనులు జూన్ నాటికి అధికారులు దృష్టి పెట్టి పూర్తి చేయాలన్నారు. విశాఖ మేట్రోపాలిటిన్ పనులను ప్రతిష్టాత్మంగా తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికలను రూపొందించా లన్నారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన అన్ని ప్రతిపాదనలను వెంటనే అందజేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రాజెక్ట్‌లో భాగంగా కోచ్‌ల డీజైన్, దీంతో పాటుగా స్టేషన్లలో ఉండే సౌకర్యాలు తదితర వివరాలు సమగ్రంగా ఉండాలన్నారు. విశాఖ, విజయవాడ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని పెట్టాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. నగరాల సుందరీకరణ విషయంలో శ్రద్ధ పెట్టాలన్నారు. పర్యాటకులను ఆకట్టుకునే దిశలో రాష్ట్రంలోని అన్ని కార్పోరేషన్‌లు తీర్చిదిద్దబడాలన్నారు. మహిళా స్వయం శక్తి సంఘాలతో నడుస్తున్న మహిళా మార్ట్‌లు విజయవంతమైన ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. ఇప్పటికే ఆరు మార్ట్‌లు పనిచేస్తున్నట్లు తెలిపారు. జూలై నెల్లో వీలైనన్ని మహిళా మార్ట్‌లను నెలకొల్పాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సమగ్రమైన పారిశుద్ధ్య నిర్వహణ ద్వారా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి పట్టణం, నగరం పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి చేయాలన్నారుఈ సమీక్షా సమావేశానికి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి ఎస్ఎస్ రావత్, ఏపీ టిడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్, ఏపీసీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్, స్వచ్చాంధ్ర కార్పొరేషన్ ఎండీ బసంత్‌కుమార్, విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, రీ సర్వే ప్రాజెక్టు ప్రత్యేక అధికారి సుబ్బారావు, మెప్మా ఎండీ విజయలక్ష్మి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పార్టీలో 'కన్నడ' టెన్షన్

## కింగ్‌లు, కింగ్ మేకర్లపై భారీగా బెట్టింగ్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే11:** యావత్ దేశం ఆసక్తిగా ఎదురుచూస్తున్న దక్షిణాదిలోని కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పలితాలు శనివారం వెలువడనున్నాయి. దాదాపు ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపాయి. ఒకటి, రెండు పోల్స్ మాత్రమే బిజెపికి ఎక్కువ సీట్లు వస్తాయని అంచనా వేశాయి. జెడీఎస్ కూడా గణనీయ సంఖ్యలో సీట్లు గెలుచుకుంటుందని లెక్కలు వేశారు. ఎగ్జిట్ పోల్స్‌ను పరిశీలిస్తే కర్ణాటకలో హంగ్ ప్రభుత్వం ఏర్పడినా ఆశ్చర్యం లేదనిపిస్తోంది. ఈ కారణంగానే కన్నడిగుల తీర్పు ఎలా ఉండబోతుంది? అక్కడ అధికారంలోకి వచ్చే పార్టీ ఏదీ? తదుపరి ముఖ్యమంత్రి ఎవరు? అనే ఉత్కంఠ రేకెత్తిస్తోంది. కొన్ని గంటల్లోనే దీనికి తెరపడనుంది. నిజానికి కర్ణాటక ఫలితంపై దేశ వ్యాప్తంగా అసక్తి కనిపిస్తున్నప్పటికీ... ప్రత్యేకించి తెలంగాణలో ఇంకాస్త ఎక్కువ ఆసక్తి నెలకొంది. కన్నడ తీర్పు రాబోయే తెలంగాణ ఎన్నికలపై ప్రభావం చూపుతుందని, అక్కడి ఫలితమే ఇక్కడ ప్రతిబింబిస్తుందంటూ మొదటి నుంచి తెలంగాణ రాష్ట్రంలో చర్చలు జరుగుతున్నాయి. ఫలితాల ముందు ఈ చర్చ మరింత జోరందుకుంది. పైగా బెట్టింగ్‌లు కూడా కాస్తున్నారు. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రంలో కర్ణాటక ప్రాంతం కొంత ఉండేది. ఇప్పుడు లేకపోయినా తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు పొరుగు రాష్ట్రం కర్ణాటక. ఈ కర్ణాటకలో తెలుగు ఓటర్ల సంఖ్య గెలుపు ఓటములను నిర్దేశించే స్థాయిలో ఉంటూ వస్తోంది. అందుకనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి బిజెపి, కాంగ్రెస్ పార్టీల తరఫున కర్ణాటకలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు సీనియర్ నేతలు వెళ్లారు. అక్కడే మకాం వేసి తెలుగు వారిని తమ పార్టీల వైపు తిప్పుకునే యత్నాలు చేశారు. ఈ కారణంతో పాటు కన్నడిగులకు, తెలుగువారికిఉన్న అనుబంధాల కారణంగా కర్ణాటకలో జరిగే ప్రతి రాజకీయ పరిణామం ఆసక్తిని కనబరుస్తాయి. పైగా ఆరు నెలల తర్వాత తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితం ప్రధానంగా తెలంగాణలోని రాజకీయ పార్టీలను ప్రభావితం చేస్తుందా? కర్ణాటక ఎన్నికలతో తెలంగాణ ఎన్నికలను ముడివేయడం దేనికి? అనేవి ఆసక్తికర అంశాలే.
కర్ణాటక ఎన్నికలు జరిగిన ఆరు నెలల తర్వాత... ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగబోతున్నాయి. దక్షిణాదిలో కర్ణాటకతర్వాత ఎన్నిలకు సిద్దమవుతున్న రాష్ట్రం తెలంగాణయే. అక్కడి పరిస్థితులు, ఇక్కడి పరిస్థితులు ఒకే మాదిరిగా ఉంటాయని, అక్కడక్కడా ప్రధానంగా మూడు పార్టీల మధ్యే పోటీ నెలకొనడం, అందునా బిజెపి, కాంగ్రెస్ బరిలో ఉండటం ఈ చర్చకు ఆజ్యం పోస్తున్నాయి. దీంతో అక్కడ ఫలితమే ఇక్కడ ప్రతిబింబిస్తుందనే చర్చ ఇందులో భాగమేనని అంటున్నారు. కన్నడనాట కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు సానుకూలమవుతుందని... ఒకవేళ అక్కడ బిజెపి గెలిస్తే ఇక్కడ బిజెపికి మైలేజ్ లభిస్తుందని, ఒకవేళ అక్కడ కాంగ్రెస్ గెలిస్తే ఇక్కడ కాంగ్రెస్‌కు ఊపు వస్తుందని అంచనా. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే దాని ప్రభావం తెలంగాణలో ఉంటుందని, ఎన్నికల ఖర్చుల సమస్య కూడా తీర్చుకోవచ్చని టిపిసిసి భావిస్తోంది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:11/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 571121
2nd Prize Rs.7000/- 07999
3rd Prize Rs.3500/-
00104 04451 10308 46351 46535
48615 69827 94878 98118 98702
4th Prize Rs.200/-
1694 1704 1798 2966 3895 4025 4574
5649 5905 9018
5th Prize Rs.100/-
0103 0379 0406 1019 1304 1357 2148
2714 3969 5548
6th Prize Rs.50/-
0084 1872 3483 4964 6111 7472 9057
0347 1919 3789 5263 6180 7548 9151
0475 2232 3825 5325 6201 7673 9236
0693 2309 3832 5364 6228 7959 9248
0732 2427 3835 5460 6269 8026 9305
0847 2662 3886 5492 6380 8059 9370
0919 2852 4365 5504 6396 8159 9503
1098 2856 4375 5533 6399 8177 9721
1268 2934 4388 5596 6402 8208 9810
1303 3034 4393 5784 6499 8409 9878
1331 3159 4431 5843 6567 8434
1504 3194 4542 5984 7084 8473
1732 3267 4711 6011 7337 8520
1747 3270 4737 6031 7363 8568
1816 3376 4783 6097 7380 8959

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 354276
2nd Prize Rs.7000/- 53120
3rd Prize Rs.3500/-
04103 15302 17844 34081 51365
51945 55567 58084 70486 80180
4th Prize Rs.200/-
2952 3635 4062 5494 5666 6328 7649
9140 9611 9824
5th Prize Rs.100/-
0003 0273 0638 0784 3429 4404 4694
6324 8970 9645
6th Prize Rs.50/-
0046 1657 3638 4847 6211 7645 8889
0076 2015 3740 5095 6224 7702 9036
0081 2017 3821 5130 6264 7714 9169
0231 2079 3882 5187 6544 7774 9197
0307 2201 4006 5223 6702 7780 9335
0643 2708 4086 5267 6725 7910 9474
0678 2787 4225 5274 6906 7931 9573
0906 3078 4320 5300 7147 7934 9729
1062 3087 4423 5747 7170 7940 9748
1152 3117 4669 5855 7176 7997 9867
1288 3149 4700 5876 7303 8061
1505 3185 4732 5884 7407 8103
1530 3310 4746 5892 7408 8295
1602 3387 4842 5893 7424 8416
1630 3443 4845 5932 7588 8577

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:11/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 231853
2nd Prize Rs.7000/- 77570
3rd Prize Rs.3500/-
10533 18281 37729 44637 56329
65126 66606 78224 78509 91296
4th Prize Rs.200/-
2317 2346 2823 3213 3350 4075 4183
6395 8811 9381
5th Prize Rs.100/-
0069 0081 0262 1310 3024 3039 3412
3550 6440 8785
6th Prize Rs.50/-
0011 1458 3076 4687 5760 7361 8940
0091 1551 3137 4695 5857 7409 9155
0250 1678 3179 4696 5887 7526 9245
0423 1768 3303 4741 5941 7715 9383
0427 1880 3461 4817 6018 7782 9384
0542 1906 3542 5021 6042 7861 9397
0636 2016 3595 5123 6117 7863 9612
0681 2019 3615 5137 6152 8063 9824
0822 2201 3645 5255 6316 8342 9835
0836 2282 3745 5269 6459 8359 9930
0851 2513 4124 5347 6552 8397
0852 2765 4146 5431 6910 8647
0947 2846 4317 5485 6955 8787
1148 2956 4472 5515 7241 8881
1455 2982 4606 5708 7276 8905

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 679184
2nd Prize Rs.7000/- 71316
3rd Prize Rs.3500/-
06361 21477 21632 27266 47720
58625 65629 82054 82254 90101
4th Prize Rs.200/-
0635 0655 2479 2514 3207 3695 7124
7322 8109 9126
5th Prize Rs.100/-
0893 1682 2028 2043 3228 4171 5883
8275 8485 8965
6th Prize Rs.50/-
0077 1527 3092 4844 5672 7278 8767
0128 1605 3204 4956 5804 7360 8986
0262 1609 3386 5049 5887 7618 9200
0293 1635 3415 5077 5925 7646 9240
0438 1725 3553 5135 5938 7961 9319
0521 2034 3570 5145 6413 8000 9430
0524 2063 3578 5200 6493 8071 9720
0570 2266 3696 5228 6607 8085 9726
0588 2318 4015 5273 6893 8093 9748
0619 2367 4255 5315 6991 8095 9820
0624 2436 4370 5540 7081 8142
0772 2620 4580 5552 7159 8257
0875 2649 4659 5562 7180 8258
1022 2766 4761 5599 7198 8371
1083 2858 4798 5658 7242 8464

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:11/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 965492
2nd Prize Rs.7000/- 28988
3rd Prize Rs.3500/-
02410 05124 13571 46472 49319
65348 67992 77261 91373 96460
4th Prize Rs.200/-
0788 1548 1905 2518 4476 4985 6251
8330 8626 9942
5th Prize Rs.100/-
1907 2023 4319 5501 5986 7390 7936
8327 8884 9215
6th Prize Rs.50/-
0037 2101 3800 4991 5721 7561 9113
0129 2340 3847 5021 5873 7610 9443
0222 2617 3942 5054 6288 7627 9506
0224 2656 3966 5071 6308 7781 9777
0308 2886 3968 5218 6700 7932 9805
1171 3136 4062 5259 6834 7937 9870
1172 3157 4120 5327 6866 8218 9888
1396 3219 4156 5414 6899 8267 9957
1470 3250 4536 5416 6918 8418 9963
1550 3272 4622 5512 6956 8511 9972
1551 3278 4650 5675 7067 8625
1604 3389 4696 5681 7256 8696
1690 3464 4798 5687 7451 8811
2055 3504 4833 5696 7473 9003
2072 3645 4951 5707 7509 9098

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 417349
2nd Prize Rs.7000/- 47914
3rd Prize Rs.3500/-
06519 11456 44625 49052 74710
81943 87057 93761 94523 94679
4th Prize Rs.200/-
0552 0700 1229 4408 4908 6173 6673
7759 7764 9836
5th Prize Rs.100/-
1785 1870 3720 3744 3885 4217 4803
5011 5407 6291
6th Prize Rs.50/-
0125 2058 3386 5216 6240 7938 8818
0379 2104 3668 5229 6249 7984 9132
0494 2153 3789 5248 6320 7990 9227
1021 2166 3891 5348 6570 8044 9246
1058 2401 3953 5570 6615 8190 9354
1211 2420 4054 5572 6622 8211 9495
1213 2638 4065 5580 6706 8287 9584
1245 2748 4126 5719 6718 8328 9643
1334 2838 4300 5825 6747 8347 9793
1477 2878 4330 5970 6808 8390 9876
1520 3085 4504 6101 7157 8407
1712 3105 4766 6122 7346 8435
1890 3227 4839 6166 7679 8490
1955 3275 4924 6212 7681 8647
2047 3283 5214 6221 7690 8792

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:11/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 538204
2nd Prize Rs.7000/- 39111
3rd Prize Rs.3500/-
04523 15304 16540 24525 28739
40971 67281 72381 89414 99905
4th Prize Rs.200/-
0341 1787 2983 3565 4225 4763 7889
8080 9085 9696
5th Prize Rs.100/-
0458 1290 1806 4960 5222 6088 6595
8150 8450 8884
6th Prize Rs.50/-
0056 1774 2842 4503 5761 6977 9164
0157 1828 2973 4631 5768 7107 9212
0170 1938 3053 4723 5888 7135 9264
0425 1941 3335 4892 6020 7174 9370
0492 1965 3364 5067 6276 7613 9444
0654 2151 3382 5162 6305 7762 9461
0729 2174 3535 5181 6395 7844 9632
0763 2202 3797 5218 6425 7945 9738
0908 2300 3965 5243 6436 7956 9742
1033 2304 3979 5266 6612 7999 9934
1145 2422 3993 5317 6623 8267
1236 2449 4006 5367 6681 8510
1388 2662 4397 5399 6786 8606
1529 2683 4423 5407 6878 9008
1587 2778 4430 5654 6943 9095

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 255641
2nd Prize Rs.7000/- 90270
3rd Prize Rs.3500/-
03651 07879 16377 16583 33493
34972 47183 64748 85688 87630
4th Prize Rs.200/-
0343 2386 2441 3433 3694 5906 8125
8273 9243 9537
5th Prize Rs.100/-
0698 0808 1374 4546 4865 6540 6975
8690 9904 9995
6th Prize Rs.50/-
0285 1364 2573 3888 5512 7165 8484
0348 1437 2660 3889 5667 7326 8579
0420 1526 2895 3971 5743 7503 9219
0443 1680 2989 4246 5837 7518 9237
0478 1769 2993 4291 5904 7649 9492
0661 1888 3059 4322 5930 7697 9584
0681 1942 3156 4367 5973 7752 9637
0714 1964 3271 4420 6121 7770 9659
0735 2169 3304 4424 6394 7861 9684
0820 2354 3442 5030 6614 8052 9723
1014 2380 3453 5074 6703 8099
1023 2399 3698 5129 6723 8178
1066 2485 3734 5136 6910 8292
1111 2548 3737 5312 7004 8312
1291 2570 3766 5440 7011 8393

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:11/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 454789
2nd Prize Rs.7000/- 33104
3rd Prize Rs.3500/-
01167 06904 10430 15328 37416
42599 63390 92358 95897 98911
4th Prize Rs.200/-
0045 1377 2113 2287 3225 4376 5779
6122 7434 8179
5th Prize Rs.100/-
0536 2285 4214 4486 6833 6948 8128
9132 9212 9864
6th Prize Rs.50/-
0016 1498 3593 5174 6574 7889 8625
0153 1505 3692 5287 6621 7930 8728
0310 1722 3746 5413 6643 7935 8901
0319 1822 3898 5519 6748 7964 9075
0373 1967 3909 5754 6855 7990 9142
0512 1996 3911 5957 6874 7999 9202
0662 2171 3963 5973 7026 8018 9444
0766 2245 4230 6074 7474 8049 9733
0798 2280 4373 6119 7548 8228 9990
0899 2570 4411 6155 7713 8238 9995
0966 2691 4519 6260 7727 8250
0987 2734 4632 6322 7745 8399
1117 2879 4657 6436 7782 8462
1137 3247 4675 6505 7818 8485
1433 3250 4897 6517 7827 8517

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 745429
2nd Prize Rs.7000/- 82882
3rd Prize Rs.3500/-
06092 21504 30871 40029 42958
54098 56949 84381 86916 98375
4th Prize Rs.200/-
1033 2068 4630 5935 5949 6657 6711
8461 8606 9960
5th Prize Rs.100/-
3103 3740 5560 5907 5984 6432 6822
8396 8712 9307
6th Prize Rs.50/-
0050 1777 2949 4311 6335 8104 9253
0478 1783 3036 4449 6555 8115 9360
0535 1789 3072 4483 6971 8184 9362
0560 1865 3120 5008 7019 8209 9424
0593 1876 3213 5102 7211 8333 9447
0652 2175 3342 5103 7427 8475 9647
0658 2192 3370 5233 7445 8571 9658
0881 2307 3445 5314 7569 8695 9670
0903 2319 3527 5342 7619 8725 9680
1057 2328 3666 5370 7735 8747 9864
1104 2475 3675 5486 7790 8939
1139 2567 3728 5602 7860 9055
1153 2755 3973 5979 7947 9075
1218 2813 4192 6027 8002 9087
1371 2945 4219 6329 8003 9249

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:11/05/23


SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 948808
2nd Prize Rs.7000/- 61510
3rd Prize Rs.3500/-
15837 26213 37217 48146 48646
59522 61853 72334 83837 94249
4th Prize Rs.200/-
1854 1953 2054 2280 3403 4159 4624
5028 6672 7676
5th Prize Rs.100/-
0139 2886 2944 4295 4542 5191 6661
7313 7880 8100
6th Prize Rs.50/-
0051 2254 3303 4443 5879 7574 9014
0184 2324 3333 4456 6038 7626 9107
0236 2373 3345 4478 6236 7793 9190
0302 2428 3438 4822 6351 7893 9236
0417 2576 3469 4930 6358 8070 9362
0495 2607 3620 5164 6469 8177 9449
0550 2618 3695 5235 6583 8271 9605
0783 2678 3772 5344 6808 8297 9664
1424 2774 3864 5372 6970 8354 9798
1533 2825 3885 5373 7062 8375 9946
1652 2830 4004 5512 7071 8569
1691 2919 4282 5569 7219 8608
1946 2928 4333 5577 7269 8787
2164 3181 4354 5616 7394 8969
2200 3250 4386 5833 7395 8999

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 725157
2nd Prize Rs.7000/- 36772
3rd Prize Rs.3500/-
14524 25907 36131 47258 58481
69849 71737 71905 82575 93613
4th Prize Rs.200/-
0216 0447 1916 2085 3095 3515 5846
6000 9330 9788
5th Prize Rs.100/-
0400 1193 1858 1866 2933 4710 5196
6270 7323 9937
6th Prize Rs.50/-
0094 1305 3058 4454 6715 7945 9309
0121 1331 3117 4983 6760 8010 9331
0247 1442 3154 5158 6864 8383 9529
0283 1513 3571 5276 6987 8457 9676
0314 1861 3605 5291 7073 8482 9745
0506 1930 3744 5611 7104 8584 9757
0552 2326 3746 5616 7193 8609 9894
0663 2329 3832 5819 7278 8674 9914
0677 2335 3857 5943 7294 8743 9979
0914 2432 3902 6029 7314 8766 9997
1084 2479 3990 6133 7527 9014
1179 2506 3999 6312 7698 9070
1182 2539 4186 6342 7750 9076
1201 2639 4245 6462 7822 9271
1247 2797 4372 6683 7855 9292

# సమయపాలనలో బెస్ట్.. శంషాబాద్ ఎయిర్‌పోర్టు

## 90శాతం ఓటిపి మార్కును దాటిన ఏకైక విమానాశ్రయం

## గ్లోబల్ ఎయిర్‌పోర్టు, లార్జ్ ఎయిర్‌పోర్టు రెండు విభాగంలో మొదటిస్థానం



**శంషాబాద్ మే11, ప్రభాతవార్త :** జిఎంఆర్ హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రపంచంలోనే అత్యంత సమయపాలన కలిగిన విమానాశ్రయంగా గుర్తింపు పొందింది. ఏవియేషన్ ఎనలిటికల్ సంస్థ సిరియమ్ ఇటీవల విడుదల చేసిన నివేదికలో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మార్చి 23నెలలో 90.43శాతం ఆన్ టైమ్ పెర్ఫామెన్స్‌ను నమోదు చేసింది. ఈ నివేదికలో ప్రపంచంలోనే 90శాతం మార్కును దాటిన ఏకైక హైదరాబాద్ విమానాశ్రయం.. సిరియమ్ ఈ ఏడాది మార్చి నెలలో ప్రపంచ వ్యాప్తంగా 5మిలియన్లకు పైగా విమానాలను సమీక్షించింది. హైదరాబాద్ విమానాశ్రయం గ్లోబల్ ఎయిర్‌పోర్టు, లార్జ్ ఎయిర్‌పోర్టు విభాగాలు రెండింటిలో అగ్రస్థానంలో నిలిచింది. ఈ విమానాశ్రయం నవంబర్ 22లో 88.44శాతం ఓటిపితో లార్జ్ ఎయిర్‌పోర్టు విభాగంలో 4వ స్థానంలో నిలిచింది. వాస్తవ నిష్క్రమణ సమయం 80శాతం లేదా మెరుగైన కవరేజీని కలిగి ఉన్న వాస్తవ గేట్ డిపార్చర్ సర్వీస్, మరియు మూడు ప్రాంతాలకు సేవలు అందించే విమానాశ్రయాల ప్రాతిపదికగా దీనిని నిర్ణయించారు. హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సీఈఓ ప్రదీప్ పనికర్ మాట్లాడుతూ.... మా విమానాశ్రయాన్ని ప్రపంచం లోనే అత్యంత సమయపాలన కలిగిన ఎయిర్‌పోర్టుగా గుర్తించినందుకు సంతోషిస్తున్నాము నిరాటంకమైన ప్రయాణ అనుభవాన్ని అందించడం ప్రయాణికులు తమ గమ్యస్థానాన్ని సమయానికి చేరుకునేలా చేయడంలో మా అచంచలమైన నిబద్ధతను ఇది నిదర్శనం చాలా ఏళ్లుగా మేము నూతన సాంకేతిక ఆవిష్కరణలను అమలు చేస్తూ మా కార్యచరణ పద్ధతులను మెరుగుపరచాము విమానాశ్రయ పని తీరును మరింత పెంచడం కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించామని తెలిపారు. ప్రయాణికులు సాఫీగా ప్రయాణించేలా చేయడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తున్న మా ఎయిర్‌లైన్ భాగస్వాములు, ఇతర వాటాదారులు మా సిబ్బందికి దన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు ప్రారంభం నుంచి దేశంలోని విమానాశ్రయ రంగానికి అనేక నూతన సాంకేతిక ఆవిష్కరణలను అందించిందని ప్రదీప్ పనికర్ తెలిపారు.

## వారం - వర్జ్యం

12-5-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి కృత్తిక
సప్తమి ఉ.10-32; శ్రవణం మ.02-36
వర్జ్యం సా.06-19 ల 07-48
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రశాంతంగా గడుస్తుంది. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ధన లాభం. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**మిథునం:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**సింహం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారమవుతాయి. ప్రయాణ సూచన.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఎదురవుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**ధనుస్సు:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మకరం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడి ఉంటుంది.

**కుంభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. చిరు వ్యాపారులకు శుభ యోగం.

**మీనం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ఓర్పు అవసరం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# జగన్ ప్రభుత్వంలో ఉద్యోగాంధ్రగా రాష్ట్రం

## ఉద్యోగాల కల్పనలో దేశంలో 4వ స్థానం

## అత్యధిక వార్షికవేతనం కల్పిస్తున్న రాష్ట్రాల్లో ఎపి టాప్ : ఎంపీ విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త :** రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సంస్కరణల ఫలితంగా యువతకు రికార్డు స్థాయిలో ఉద్యోగాలు కల్పించి ఆంధ్రప్రదేశ్‌ను ఉద్యోగాంధ్రగా మార్చారని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. ఉద్యోగాల కల్పనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో నాల్గవ స్థానంలో నిలిచిందని అయితే ఇంటర్న్ షిప్ కల్పిస్తున్న రాష్ట్రాల్లో దేశంలోనే ప్రధమ స్థానంలో నిలిచిందని తెలిపారు. అలాగే వార్షిక వేతనం రూ. 2.6 లక్షలకు మించి ఇస్తున్న రాష్ట్రాల్లోనూ ఆంధ్రప్రదేశ్ దేశంలో ప్రధమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఈ మేరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇండియా 2023 స్కిల్ రిపోర్టులో ఈ విషయం వెల్లడైనట్లు తెలిపారు.

**సికింద్రాబాద్- తిరుపతి వందేభారత్ ట్రైన్‌కు అదనపు కోచ్‌లు**

ప్రజలనుంచి పెద్దఎత్తున వస్తున్న డిమాండ్ దృష్ట్యా సికింద్రాబాద్ తిరుపతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌కు అదనపు కోచ్‌లో కేటాయించారని ప్రస్తుతం ఉన్న 8 కోచ్ నుంచి 16కి పెంచారని అన్నారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అన్ని ప్రాంతాల నుంచి ప్రసిద్ధ పర్యటక కేంద్రం తిరుపతికి కనెక్టివిటీ పెంచాలన్న డిమాండ్ ఎక్కువగా ఉంటుందని, ఇటువంటి నిర్ణయాలతో ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు.

**టెరిటోరియల్ ఆర్మీలో పెరగనున్న మహిళా అధికారుల సంఖ్య**

టెరిటోరియల్ ఆర్మీలో లైన్‌ఆఫ్ కంట్రోల్ వద్ద మహిళా అధికారులను మోహరింపజేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని విజయసాయిరెడ్డి అన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ తీసుకుంటున్న ఈ నిర్ణయంతో రక్షణ రంగంలో మహిళా అధికారుల నియామకం పెరుగుతుందని, ఇది హర్షణీయమని చారిత్రాత్మకమని ఆయన అన్నారు.

# క్షేత్ర పాలకునికి షోడశాభిషేకాలు


శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

## ఆనంద పారవశ్యంలో భక్తులు
## కిట కిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,మే 11 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు.కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతోనిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలు మోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు.ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్ప దోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:**
ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు.

అంతేకాక గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.

ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ లోకేస్‌రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం,నాగభూషణం స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



## తాతయ్యగుంటగంగమ్మ చల్లంగా చూడవమ్మా
### అమ్మవారికి తిరుపతి కమిషనర్ సారె

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జిల్లాల్లోనే అత్యంత ప్రాధాన్యత ఉన్న, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెల్లెలుగా భక్తులను కరుణిస్తున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర వేడుకల్లో గురువారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ డి.హరిత సారెను సమర్పించారు. తిరుపతి ప్రజలనేగాక తెలుగురాష్ట్రాల్లో ఉన్న ప్రజలు,భక్తులను గంగమ్మతల్లి చల్లంగా చూడాలని వేడుకున్నారు. గురువారం ఉదయం జాతరలో భాగంగా కమిషనర్ హరిత తన కుటుంబసభ్యులతో కలసి పసుపు,కుంకుమ, పూలు, పళ్ళు, రవికె, పట్టు చీరల సారెను భక్తిశ్రద్ధలతో తీసుకువచ్చి ఆలయంలో అందజేశారు. నగరవాసులు, తిరుపతి నగరపాలక సంస్థ అధికార,అనధికారులు గంధం బొట్టుపెట్టుకుని వేపాకు చేతబూని వివిధ వేషధారణలతో శోభాయాత్రగా సారెను సమర్పించారు. ఆలయంలోనికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్లు ముద్రనారాయణ, భూమన అభినయ్‌రెడ్డి, కార్పొరేటర్లు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు భక్తితో అమ్మవారికి వేపాకులతో మొక్కులు తీర్చుకున్నారు.

## సిఎం జగన్‌ను కలుసుకున్న క్రికెటర్ అంబటి రాయుడు

**విజయవాడ,మే11, ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాల పట్ల తనకు ఆసక్తి ఉన్నట్లు ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఆయన సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డిని గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. రాష్ట్రంలో క్రీడలఅభివృద్ధి, క్రీడారంగంలో యువతకు అవకాశాలు, శిక్షణ తదితరంశాలపై రాయుడు సిఎం జగన్‌తో చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో క్రికెట్ ఆటగాళ్లను ప్రోత్సహించే దిశలో అంబటి ముందుకు వస్తే అందుకు అన్ని విధాలుగా సహకరం అందిస్తామని సిఎం జగన్ రాయుడికి తెలిపారు.ఆయన సాధించిన క్రికెట్‌రంగ విజయాలను సీఎం జగన్ ప్రస్తావించి,ఆయనను అభినందించారు.అంబటి తిరుపతి రాయుడు 2019లో అంతర్జాతీయ క్రికెట్ వీడ్కోలు పలికిన అంబటి రాయుడు ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్-2023లో చెన్నయి సూపర్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఇక అంబటి ఇటీవల తనకు రాజకీయాల పట్ల అత్యంత ఆసక్తి ఉన్నట్లు ప్రకటించారు.కొన్ని రోజుల కిందట సీఎం జగన్ శ్రీకాకుళం జిల్లా మూలపేట పోర్టుకు శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో సిఎం జగన్ ప్రసంగంపై రీట్వీట్ చేసారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిక మీపై విశ్వాసం ఉంది సార్ అంటూ వ్యాఖ్యానించారు. ఆ సందర్భంలోనే ఆయన వైకాంగ్రెస్ పార్టీలో చేరనున్నారనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి.అయితే ఏపీలో రాజ్యాధికారం కోరుకుంటున్న కీలక సామాజిక వర్గానికి చెందిన అంబటి రాయుడు అందుకు మద్దతుగా పవన్ కల్యాణ్ జనసేనలో చేర తారనే కథనాలువచ్చాయి.బీఆర్ఎస్ రాష్ట్ర అధ్య క్షుడు తోట చంద్రశేఖర్ ఆయన తమపార్టీలోకి వస్తా రనే దిశలోవ్యాఖ్యానించారు.అయితే అంబటి రాయుడు ఈరోజు సిఎం జగన్‌ను కలుసుకోవ డంతో ఆయన అధికార పార్టీలోచేరతారనే కథనాలకు బలం చేకూరినట్లయింది.రాజకీయ ప్రవేశంపై అంబటి ఈ వారంలోనే కీలక నిర్ణయాన్ని వెల్లడించే అవకాశం ఉంది.



## నేడు డయల్ యువర్ ఇఒ

**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:**తిరుమలకు వచ్చిన భక్తులు స్వామివారి దర్శనం, వసతి, లడ్డూ ప్రసాదాలు తదితర వాటిపై కలిగిన అనుభవాలు, మెరుగుపరచాల్సిన అంశంపై సూచనలు చేసేందుకు నిర్వహించే "డయల్ యువర్ ఇఒ" కార్యక్రమం (నేడు)శుక్రవారం ఉదయం జరగనుంది. ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు తిరుమల అన్నమయ్యభవనంలో జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు 0877-2263261 నంబర్‌కు కాల్‌చేసి ఇఒ ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్‌బిఐకి విదేశీకరెన్సీ తరలింపు



### పరకామణి మేనేజ్‌మెంట్ సిస్టమ్‌యాప్ సిద్ధం చేయాలి
### లడ్డూ కౌంటర్ల నిర్వహణ బ్యాంకులకు

**తిరుమల,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న విదేశీ భక్తులు కానుకల రూపంలో హుండీకి సమర్పించే విదేశీ కరెన్సీని మార్చుకునేందుకు వీలుగా ఆర్‌బిఐ, కేంద్ర హోంశాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా భారతీయ స్టేట్ బ్యాంకుకు చేరవేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా సేవలందించేలా చూడాల న్నారు. పరకామణి మేనేజ్‌మెంట్ సిస్టంయాప్‌ను త్వరగా రూపొందించాలని ఐటి విభాగాధిపతి సందీప్‌రెడ్డిని ఆదేశించారు. తిరుమలలో లడ్డూవితరణశాలలోని 70కౌంటర్లకు 30కౌంటర్లు వివిధ బ్యాంకులు స్పాన్సర్ చేస్తున్నాయని, మిగిలిన కౌంటర్లను బ్యాంకులు స్పాన్సర్ చేయాలని ఇఒ బ్యాంకర్లను కోరారు. గురువారం పద్మావతి విశ్రాంతి భవనంలో వివిధ బ్యాంకులకు చెందిన బ్యాంకు అధికారులతో టిటిడి జెఇఒ సదాభార్గవి, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎఫ్‌ఎసిఎఒ బాలాజీ, అదనపు ఎఫ్‌ఎసిఎఒ రవిప్రసాద్, సిఎయుఒ శేషశైలేంద్ర, డిప్యూటీఇఒలు రాజేంద్ర కుమార్, లోకనాథం, ఎఇఒ పోటు శ్రీనివాసులుతో కలసి సమీక్షించారు. టిటిడి వద్ద ఉన్నవిదేశీ కరెన్సీకోసం పరకామణి మేనేజ్‌మెంట్ యాప్‌ను రూపొందించాలని ఇఒ సూచించారు. ఫెండింగ్‌లో ఉన్న కరెన్సీనోట్లు, నాణేలను త్వరితగతిన తరలించాలన్నారు. చిరిగిన, పాడైన,కట్‌నోట్లను ఎలాంటి జాప్యం లేకుండా తరలించాలని సంబంధిత బ్యాంకర్లను కోరారు.



## 2024లో మళ్లీ వైఎస్సార్సీ అధికారంలోకి వస్తుంది
### రాష్ట్రమంత్రి ఉషాశ్రీచరణ్

**తిరుమల, మే 11 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపట్ల అత్యధికశాతంమంది ప్రజలు ఆనందంగా ఉన్నారని, సంక్షేమపథకాలు,నవరత్నాలు వంటి అమలు విజయవంతంగా ఉందన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు మళ్లీ వైసిపిని గెలిపించి ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆశీర్వదిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తానుకూడా ఖచ్చితంగా పోటీ చేస్తానని అన్నారు. గురువారం ఉదయం అనుచరులతో కలసి మంత్రి ఉషాశ్రీచరణ్ విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు.

## విజయవాడలో నేటి నుంచి శ్రీలక్ష్మీ మహాయజ్ఞం


మహాయజ్ఞం ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

### మహాసంకల్పానికి హాజరు కానున్న సిఎం జగన్

**విజయవాడ,,మే11, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల12 నుంచి 17వ తేది వరకు ప్రజా సంక్షేమం,అభ్యున్నతి, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యసాధన కోసం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో చండీ,రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీలక్ష్మీ మహాయజ్ఞం జరుగుతుంది.విజయవాడ ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో మహాయజ్ఞం నిర్వహణ కోసం దేవాదాయ,ధర్మాదయ శాఖలు ఈ ఏర్పాట్లు పూర్తి చేసింది.దేవాదాయశాఖ మంత్రిత్వశాఖను నిర్వహిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,దేవాదాయశాఖ కమీషనర్లు స్వయం పర్యవేక్షణలో ఇందుకోసం స్వయంగా పర్యవేక్షణ సాగిస్తున్నారు. డిసిపి విశాల్ గున్ని స్వయంగా భద్రత ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.అన్ని ప్రధాన దేవాలయాల కార్యనిర్వాహణాధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ మహాయజ్ఞానికి హాజరుకావాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ సీఎం జగన్‌కు ఆయన కార్యాలయానికి వెళ్ళి ఆహ్వానం అందించారు.మహా యజ్ఞానికి మహా సంకల్పం చేసేందుకు ఉదయం 9గంటల ప్రాంతంలో సతీసమేతంగా సీఎం జగన్ రానున్నారు.108 కుండాలతో,నాలుగు ఆగమనాలతో,500ల మంది రుత్వికులతో మహాయజ్ఞం నిర్వహిస్తున్నారు.ఈ విధంగా నాలుగు ఆగమాలతో దేవాదాయశాఖ యజ్ఞం నిర్వహించడం ఇదే ప్రథమం. ఆరు రోజుల పాటు జరిగే ఈ మహాయజ్ఞంలో ప్రతి రోజు గంటల నుండి మధ్యహ్నం 12 గంటల వరకు యాగ క్రతువులు నిర్వహిస్తారు.ఈ మహా క్రతువుకోసం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,తన సతీమణి సాధని కుమారితో కలిసి యజ్ఞకంకణధారణను సీ ్వకరిస్తారు.వైఖానసం,పాంచరాత్రం,శైవం వైదిక స్మార్తం అనే నాలుగు ఆగమాలతో యజ్ఞాలు,హోమాల,వీరశైవం, తంత్రసారం, గ్రామదేవతారాధన, చాత్తాద శ్రీవైష్ణవం, అనే నాలుగు ఆగమాలను అనుసరించి జపపారాయణాలు చేస్తారు.యాగం జరిగే ఆరు రోజుల పాటు ప్రతి రోజు సాయంత్రం ఆరు గంటల నుండి స్తోత్రపారాయణాలు,వచనాలు ,సాంస్కృతిక ప్రదర్శనలు జరుగనున్నాయి.వీటితో పాటు ప్రధాన ఆలయాలకు చెందిన దేవతా మూర్తుల కల్యాణ మహోత్సవాలు నిర్వహిస్తారు,ఆఖరి రోజైన ఈ నెల17న పూర్ణాహుతితో మహాయజ్ఞం సమాప్తం అవుతుంది. మొదటి,చివరి రోజున జరిగే రాజశ్యామల యాగంలో సీఎం జగన్ పాల్గొంటారు.మొదటి రోజు యాగం మహాసంకల్పం కార్యక్రమంలో పాల్గొన్న తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నెల్లూరు జిల్లా కావలిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తారు.

## ఎన్నారై టిడిపి ద్వారా గల్ఫ్‌లో ఉద్యోగాలు
### 10మందికి మంగళగిరిలో జె వన్-సి లో ఉపాధి

**మంగళగిరి, మే11, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన ఎన్నారై టిడిపి ఆధ్వర్యంలో ఎంపవర్‌మెంట్ సెంటర్ ద్వారా పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శిక్షణ పొందిన విద్యార్థులకు గల్ఫ్‌లో ఉద్యోగాలు లభించాయి. సాధారణ డిప్లోమా మరియు ఐటిఐ అర్హతతోనే ఎలక్ట్రీషియన్ కోర్సులో 45రోజుల శిక్షణ అనంతరం ఈ ఉద్యోగాలు పొందారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ఉద్యోగాలు మరియు శిక్షణ పొందిన 8మంది విద్యార్థులకు నియామక, శిక్షణాంతర పత్రాలు అందజేశారు. అదే విధంగా మరో 10మంది కూడా మంగళగిరిలోని జె వన్-సి అనేసర్వీసు సెంటర్‌లో ఉద్యోగాలు పొందారు.

## ఘాట్‌రోడ్లు, కాలినడక మార్గాల్లో
# రేపే 'సాముహిక శ్రమదానం'
### ఉదయం 7గంటల నుంచి సంపూర్ణ ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు లక్ష్యం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల తిరుపతి దేవస్థానం చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో తొలిసారిగా రెండు ఘాట్‌రోడ్లు, నడకమార్గాల్లో నిరుపయోగంగా ఉన్న, ఏళ్ళతరబడి పేరుకుపోయిన ప్లాస్టిక్‌వ్యర్థాలు తొలగించడమే లక్ష్యంగా శనివారం(రేపు)ఉదయం "సాముహిక శ్రమదానం" చేపడుతున్నారు. తిరుమల మీడియా,టిటిడి సంయుక్త సహకారంతో కార్యాచరణ సిద్దం చేశారు.
ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో పర్యావరణ పరిరక్షణకు పూర్తిగా ప్లాస్టిక్ నీళ్ళసీసాలను కూడా నిషేధించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఏళ్లతరబడి ఘాట్‌రోడ్లలో, కాలినడక మార్గాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బలమైన ఆలోచన రూపొందించారు. ఇదీ కార్యరూపం దాల్చేందుకు శనివారం ఉదయం అన్ని విధాలా సిద్ధమయ్యారు. గత మూడేళ్ల క్రిందట వరకు ప్లాస్టిక్ నీళ్లసీసాలు ఎక్కడబడితే అక్కడ పడేయడం, యాత్రికులు ఘాట్‌రోడ్లపై, నడకమార్గాల్లో కూడా ఎక్కడబడితే అక్కడ పడేశారు. ఇంకా మూడేళ్ల క్రిందట నుంచి ఇలా వినియోగించి నిరుపయోగంగా మారిన సీసాలుకూడా పేరుకుపోయాయి. చెత్తాచెదారంతో కలసి కుళ్లిపోతున్నాయి. బలమైన వర్షాలు కురిసినపుడు ఈ ప్లాస్టిక్ సీసాలు కొట్టుకుని బండరాళ్ల మధ్య పేరుకుపోయాయి. ఈ విషయం ప్రత్యక్షంగా గమనించిన ఇఒ ధర్మారెడ్డి నిరుపయోగంగా మారిన వాటిని తొలగించాలని బలమైన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే పారిశుధ్యం నిర్వహణలో తిరుమలలో టిటిడి అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, మీడియా, పోలీసులు, తిరుపతి జిల్లా యంత్రాంగం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందిస్తున్నారు.
తిరుమలకొండకు ప్రధాన ఘాట్‌రోడ్లు తిరుపతి నుంచి వచ్చే రెండవఘాట్, తిరుమల నుంచి వెళ్లే మొదటిఘాట్‌రోడ్డు (సుమారు 18 -20కిలోమీటర్లు)లతో బాటు అలిపిరి కాలినడక మార్గం (ఘాట్‌సెక్షన్ 8 కిలోమీటర్లు), శ్రీవారిమెట్టు మార్గం (4కిలోమీటర్లు) వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త పేరుకుపోయాయి. ఈ పరిసరాల్లో యాత్రికులు వినియోగించి పడేసిన నిరుపయోగమైనవి కుళ్ళిపోయాయి.రేపు ఉదయం 7గంటల నుంచి ఘాట్‌రోడ్లు,నడకమార్గాల్లో సుమారు 1,500మందితో "స్వచ్ఛంద శ్రమదానం సేవ"(సాముహికంగా) చేపడుతున్నారు.

## భవిష్యత్ ప్రయోజనాల కోసం
# సెమిక్రయోజనిక్ ఇంజిన్ పరీక్షలు
### మహేంద్రగిరిలో విజయవంతంగా ప్రారంభించిన ఇస్రో శాస్త్రవేత్తలు


మహేంద్రగిరిలోని సెమిక్రియో టెస్ట్‌స్టాండ్ నిర్వహించిన విశాల దృశ్యం

**శ్రీహరికోట (తడ), మే 11 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ భవిష్యత్ రాకెట్ల ప్రయోజనం కోసం మరో కీలక పరీక్షలకు సిద్ధమైంది. మహేంద్రగిరిలోని ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపిఆర్‌సి)లో నూతనంగా ప్రారంభించబడిన సెమిక్రోజనిక్ ఇంటిగ్రేటెడ్ ఇంజన్ మరియు స్టేజ్ టెస్ట్ ఫెసిలిటిలో మొదటి ఇంటిగ్రేటెడ్ టెస్ట్‌ను నిర్వహించింది. 2వేల కెఎన్ సెమిక్రోజనిక్ ఇంజన్ యొక్క ఇంటర్మీడియట్ కాన్ఫిగరేషన్‌పై పవర్ హెడ్ టెస్ట్ ఆర్టికల్‌గా పేర్కొనబడిన ఈ టెస్ట్ విజయవంతమైంది. తక్కువ పీడనం, అధిక పీడనం టర్బోపంపులు, గ్యాస్ జనరేటర్ మరియు నియంత్రణ భాగాలతో సహా ప్రొపెల్లెంట్ స్పీడ్ సిస్టం రూపకల్పన ధృవీకరించడానికి చేపట్టిన పరీక్షలలో ఇది మొదటిది. ఈ ప్రయోగం వల్ల భవిష్యత్‌లో జరిగే రాకెట్ ప్రయోగ సమయంలో బూస్టర్ దశలకు శక్తినిస్తుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. పూర్తి ఇంజన్ మరియు దాని అర్హతను ఏకీకృతం చేయడానికి ఈ పరీక్షలు ఒక మైలురాయిగా పేర్కొంటున్నారు.
మహేంద్రగిరిలో 15 గంటల వ్యవధిలో సంక్లిష్టమైన ఛిల్‌డౌన్ ఆపరేషన్లను దీన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇటువంటి పరీక్షలు ప్రారంభ దశలోనే విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలు హుషారుగా ఉన్నారు. ఎక్కువ రాకెట్లను తయారు చేసి పదేపదే వాటిని ప్రయోగించడానికి సిద్ధమవుతున్న సమయాన ప్రపంచ అగ్ర దేశాలకు పోటీనివ్వడానికి ఇటువంటి టెస్టులు అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలకు సరికొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి.

## నర్సాపూర్-యశ్వంతపూర్ మధ్య వేసవి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 11 ప్రభాతవార్త:** ప్రస్తుత వేసవి సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపురం-యవ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**నర్సాపూర్-యశ్వంతపూర్‌ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ :**
నర్సాపూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07687 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14, 21, 28 తేదీల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:10 గంటలకు బయల్దేరి యశ్వంతపూర్‌కు సోమవారం ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07688 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 15, 22, 29 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి మంగళవారం ఉదయం 8:30 గంటలకు నర్సాపూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో పాలకొల్లు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, దొనకొండ, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డౌన్, అనంతపురం, ధర్మవరం, పెనుకొండ, హిందూపురం, యలహంక రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్-దాణాపూర్ ప్రత్యేక రైళ్లు :**
సికింద్రాబాద్ నుంచి దాణాపూర్ వెళ్లే నెంబర్ 07419 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13, 20, 27 తేదీల్లో ప్రతి శనివారం మధా ్యహ్నం 3:15 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, ఆదివారం రాత్రి 11:15 గంటలకు దాణాపూర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దాణాపూర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07420 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22, 29 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 2:00 గంటలకు దాణాపూర్ నుంచి బయల్దేరి మంగళవారం రాత్రి 11:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు ఖాజీపేట, పెద్దపల్లి, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్హార్షా, నాగ్‌పూర్, ఇటార్సీ, పిపారియ, జబ్బల్పూర్, కత్ని, సత్నా, మణిక్‌పూర్, అలహాబాద్, కాన్పూర్, బాక్సర్, ఆరా రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రబాద్-డిబ్రుఘర్ ప్రత్యేక రైళ్లు :**
సికింద్రాబాద్ నుంచి డిబ్రూఘర్ వెళ్లే నెంబర్ 07046 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22, 29 తేదీల్లోప్రతి సోమవారం ఉదయం 11:00 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి బుధవారం రాత్రి 8:50 గంటలకు డిబ్రుఘర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో డిబ్రుఘర్ నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 07047 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18, 25, జూన్ 2వ తేదీల్లో ప్రతి గురువారం ఉదయం 9:20 గంటలకు డిబ్రుఘర్ నుంచి బయల్దేరి శనివారం సాయంత్రం 4:30 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పలాస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, బళాసోర్, ఖరగ్‌పూర్, డంకుని, బర్ధమాన్, రాంపూర్ హట్, మల్దాటౌన్, కిషన్‌గంజ్, న్యూ జల్పాయిగురి, జల్పాయిగురి రోడ్డు, న్యూ కూచ్‌బీహార్, న్యూ అలీపూర్ ద్వార్, కొక్రాజర్, న్యూ బొంగాయిగాన్, గోల్పారా, గౌహతి, జగిరోడ్, హోజాయ్, లండింగ్, డిపూ, దిమాపూర్, ఫర్కటిన్లింగ్, మరైనీ, సిమాలుగురి, నాహర్‌కటియ, న్యూటిన్సుకియా రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

వార్త

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు గనుక, అతనే అధికంగా నేర్చుకుంటాడు.

-లాబ్ సాంగ్‌రపా

# జల జగడాలు తీరేనా?


జలవివాదం విషయంలో ఎటూ తేల్చకుండా నాన్చినాన్చి 'తాంబూలాలిచ్చాం తన్నుకు... అన్నట్టు కేంద్రపెద్దలు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను తోసిపుచ్చలేం. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా జలవివాదాల పరిష్కారంలో అంతులేని జాప్యం చేస్తున్నారు. ఏళ్లతరబడి కాదు దశాబ్దాలకాలం పెండింగ్‌లో పెడుతున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారాల విషయంలో కూడా ఇదే తరహాగా వ్యవహరించడంతో సమస్య రానురాను జటిలమవుతున్నదేమోననిపిస్తున్నది. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణానది నీటి వినియోగం విషయంపై బుధవారం హైదరాబాద్‌లో కృష్ణానది యాజమాన్యం బోర్డు సమావేశం వాడివేడిగా జరిగినట్టు వార్తలు వెలువడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసిల కృష్ణానీటిని చిన్ననీటి వనరులకు మినహాయించి మిగిలిన నీటిని 66.34 నిష్పత్తిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విని యోగించుకోవాలని విభజన తర్వాత తాత్కాలిక ఆమోదం పొందాయి. వాస్తవంగా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 800టిఎంసిలలో ఎపి 512, తెలంగాణ 299 టిఎంసిలు వాడుకునేలా 2015లో రెండు రాష్ట్రాల మధ్య ఒక తాత్కాలిక అవగాహన కుదిరింది. అప్పటి నుంచి అదే పద్ధతిలో నీటి వినియోగం రెండు రాష్ట్రాలు చేసుకుంటున్నాయి. అయితే ఇప్పుడు యాభై శాతం కావాలని తెలంగాణ డిమాండ్ చేయడంతో ఏకాభిప్రాయం కుదరక నిర్ణయం కోసం కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖకు లేఖ రాస్తామని ఛైర్మన్ సమావేశంలో ప్రకటించారు. ఇక ఈ సమస్యపై జలశక్తి శాఖనుంచి అఫెక్స్‌కౌన్సిల్‌కు చేరుకొని ఎప్పటికి నిర్ణయం తీసుకుంటారేమో. అంతవరకు నీటి విడుదలపై రెండు రాష్ట్రాల ఇంజినీరింగ్ చీఫ్‌లతో పాటు కృష్ణాబోర్డు సభ్యుడితో కూడిన త్రిసభ్య కమిటీ నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. ఇదేకాదు దేశంలో ఎన్నో నదీజలాల వినియోగంపై రాష్ట్రాల మధ్య ఏర్పడుతున్న వివాదాల విషయంలో నిర్ణయం తీసుకోవడంలో కేంద్రం తీవ్రమైన జాప్యం చేస్తున్నది. వాస్తవంగా నదీజలాల నియంత్రణ అధికారం మొదట్లో కేంద్ర ప్రభుత్వానికే ఉండేది. 1935నాటి భారత ప్రభుత్వ చట్టం ప్రకారం నదీజలాలు రాష్ట్ర ప్రభుత్వ జాబితాలోని అంశంగా మారింది. అప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ అవసరాలను అందుబాటులో ఉన్న నిధులకు అనుగుణంగా నీటిపారుదల పథకాలను రూపొందించుకుంటున్నాయి. వాటి నిర్వహణ బాధ్యతను కూడా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే చేపడుతున్నాయి. నిధుల కొరత ఎదుర్కొనే రాష్ట్రాలు రుణాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాల పరిష్కారానికి చట్టంలో వీలు కల్పించారు. అంతర్ రాష్ట్రాల నదీజలాలకు సంబంధించి దేశంలో వివిధ రాష్ట్రాలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. జనాభాతోపాటు నీటి అవసరాలు పెరగడంతో జలాల పంపిణీ విషయంలో రాష్ట్రాల మధ్య వివాదాలు మరింతగా ముదిరాయి. పరిస్థితిని పరిశీలించిన ఆనాటి కేంద్ర పెద్దలు అంతర్ రాష్ట్ర నదీజలాల వివాదంపై 1956లో పార్లమెంటు ఒకచట్టాన్ని ఆమోదించింది. నదీ జలాలపై రాష్ట్రాల మధ్య ఉత్పన్నమయ్యే వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడానికి వీలు కల్పిస్తున్నది. పరస్పర చర్చల ద్వారా రాష్ట్రాలు జలవివాదాలపై ఒక అంగీకరానికి రాలేని పక్షంలో వివాద పరిష్కారానికి ఏ ఒక్క రాష్ట్రం అభ్యర్థించినా ట్రిబ్యునల్‌ను కేంద్రం నియమించవచ్చు. ఈ నిబంధన మేరకే కృష్ణా, గోదావరి, కావేరి, నర్మద, తదితర నదుల జలాల ట్రిబ్యునళ్లు ఏర్పాటు అయ్యాయి. అయితే ఈ ట్రిబ్యునళ్ల తీర్పును వెలువరించడంలో తీవ్రజాప్యం చేయడంతో కొన్ని రాష్ట్రాల మధ్యఉద్రిక్తత పరిస్థితులు తలెత్తాయి. ఈ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన సర్కారియా కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. ఏ రాష్ట్రమైనా అభ్యర్థిస్తే యేడాది వ్యవధిలో ట్రిబ్యునల్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించాలి. సమగ్ర విచారణ తర్వాత మూడేళ్లలో అది తీర్పు ప్రకటించాలి. ఆ తీర్పును రెండేళ్లలో కేంద్రం అమలు చేయాలి. నదిలో యేటా లభించే నీటి పరిమాణం, దాని వినియోగం వంటి అంశాలపై సమాచారాన్ని సేకరించి ఇచ్చే ట్రిబ్యునల్ తీర్పును సుప్రీంకోర్టు తీర్పుతో సమానంగా పరిగణించడం లాంటిఎన్నో నిబంధనలను సర్కారియా కమిషన్ సూచించింది. ఈ మేరకే సంబంధిత రాష్ట్రాల అభ్యర్థనల మేరకు కేంద్రప్రభుత్వం గోదావరి, కృష్ణాజలాల వివాదంపై 1969ఏప్రిల్‌లో జస్టిస్ బచావత్ నేతృత్వంలో రెండు ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేసింది. అలాగే నర్మదా నది జలాల వివాదంపై అక్టోబరులో, రావి- బియాస్ నదీజలాల వివాదంపై 1986 ఏప్రిల్‌లో, కావేరి జలాల వివాదంపై 1990జులైలో కేంద్రప్రభుత్వంవేర్వేరు ట్రిబ్యునళ్లుఏర్పాటు చేసింది. నదీజలాలపై ట్రిబ్యునళ్లు ఇచ్చే తీర్పులు సుప్రీంకోర్టు పరిధిలో విచారణలోకి రావని నిబంధనలు పేర్కొంటున్నా వివాదాల పరిష్కారానికి కొన్ని రాష్ట్రాలు ఏదో ఒక మిషతో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే అటు ట్రిబ్యునల్ తీర్పును కానీ, సుప్రీంకోర్టు ఉత్తర్వులు కానీ పట్టించుకోకుండా కొన్నిరాష్ట్రాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఫలితంగా నదీజలాల వివాదాలుదేశంలో రావణకాష్ఠంలా రగులుతూనేఉన్నాయి. కావేరి నదీజలాల విషయంలో జరుగుతున్న వివాదం కర్ణాటక, తమిళనాడు ప్రజలమధ్య ఎంతటి విద్వేషాలు, చిచ్చు రేపుతున్నదో ప్రత్యక్షంగానే చూస్తున్నాం. ఇప్పటికైనా కేంద్ర పెద్దలు ఈ నదీజలాల వివాదాల విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని ఆలస్యానికి అవకాశం లేకుండా సకాలంలో ఆమోదయోగ్యమైన తీర్పులుఇచ్చి అమలుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా నీటి వివాదాలు చెలరేగితే ఆచిచ్చును ఆపడంఎవరితరం కాదు.

చేతిలో పెద్దకర్ర ఉంచుకో కానీ మృదువుగా మాట్లాడు. అలా చేసినప్పుడు ఎంతదూరమైనా వెళ్లగలవు.



జాన్ రస్కిన్

మనలోని ప్రతిభను గుర్తించి, దానిని వెలికితీసి రాణింపునకు తీసుకురావడానికి ప్రయత్నించేవారే మంచి మిత్రులు.



హెన్రీఫోర్డ్

## ప్రజావాక్కు



### సొంత టీమ్ చేతిలో ఇమ్రాన్ క్లీన్‌బౌల్డ్

నిన్న మాజీ క్రికెటర్, పాక్ మాజీప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ని అక్కడి మిలిటరీ బలవంతంగా అరెస్ట్‌చేసి లాక్కెళ్లడం తాజా ఉదంతం. కోర్టు ఆవరణలోనే వేరే కేసు సందర్భంగా హాజరైన ఆయన్ని పారామిలిటరీ ట్రూపుల్ని వినియోగించి అవమానకరంగా ఎత్తుకుపోవడం అక్కడిపాలనా విధానానికి నిదర్శనమే. కానీ ఆశ్చర్యకరంకాదు. అందుకే ఆయన అన్యాయం అన్యాయమని గొంతు చించుకున్నా లాభం లేకపోయింది. క్రికెట్ భాషలో చెప్పాలంటే ఆయన సొంత టీమ్ ఆయన ఔట్ కాకపోతే బలవంతంగా వికెట్ లాగేసినట్టు. బయటకు తోసేసినట్టు. అక్కడ అంపైర్ అయినా, థర్డ్ అంపైర్ అయినా సైన్యమూ, ఐఎస్ఐ మాత్రమే న్యాయస్థానమూ, పౌరసమాజమూ బలంలో కేవలం నామ మాత్రం. సైన్యమూ, ఐఎస్ఐ సహకారంతోనే గతంలో ప్రధాని కాగలిగిన ఇమ్రాన్ తరువాత వారి అభిమానానికి దూరం అయ్యాడు. 2018లో తిరిగి ప్రధాని కాగలిగిన ఆయన గడువు ముగియకుండానే పదవీచ్యుతుడయ్యాడు.

-డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

### స్టెమీ విధానాన్ని అమలు చేయాలి

రాష్ట్రంలో ఏ కుగ్రామంలోనైనా రోగులకు గుండెపోటు వచ్చినతొలిగంటలోనే అత్యాధునిక చికిత్స అందించి ప్రాణాలు నిలిపే విధంగా స్టెమీ విధానాన్ని అమలు చేయాలని, ఇందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టును శ్రీకాకుళం జిల్లాలో ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రారంభించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. గత అయిదేళ్లలో జాతీయ వైద్య విధాన పరిషత్ తాజాగణాంకాల ప్రకారం గోల్డెన్ అవర్‌లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్న వారిసంఖ్య అంతకు ముందు కంటే 22 శాతం పెరిగింది. ఈ దిశగా ఆధునిక దేశాలలో అమలవుతున్న స్టెమీ వైద్య ప్రణాళికలను మన రాష్ట్రంలో కూడా ప్రారంభించి అమలు చేయగలిగితే హృద్రోగుల విలువైన ప్రాణాలను నిలబెట్టినవారవుతారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసే విధానాన్ని అమలు చేయాలి. నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలా ఉంది. మంచైనా, చెడైనా నాయకున్ని ప్రశ్నించే హక్కు కూడా మనకు ఉండదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీ వ్యవస్థ తగ్గుతుంది.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

### మీ శాఖలో సమస్యలు చూడండి!

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మీడియా ముందుకు వచ్చారు. నిజానికి ఆయన నిర్వహిస్తున్న విద్యాశాఖలో అనేక సమస్యలున్నాయి. ఉదాహరణకు పాఠ్యపుస్తకాలముద్రణ, పంపిణీ, స్కూల్ బ్యాగ్స్, ఖాళీల రద్దీ ఇంకా అనేక సమస్యలు. మంత్రి ఆ శాఖ సమస్యలు గాలికి వదిలి అమరావతి రైతులపై నిత్యం అవాకులు, చవాకులు పేలుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని సొల్లు కబుర్లు చెబుతున్నారు. వారి సొంత జిల్లాలోనే రైతులు అనేక విధాల నష్టపోయారు. ఇంతవరకు రూపాయి సహాయం చేసింది లేదు. ఒక్క అమరావతి రైతులే కాదు రాష్ట్రంలోని రైతులందరినీ మోసగించారు. ఇంకా మీ కల్లబొల్లి కబుర్లు విశ్వసించే పరిస్థితి లేదు.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### రైతన్నలను ఆదుకోవాలి!

ఈదురు గాలులతో కూడిన వర్షాలు పిలవని పేరంటంగా వచ్చి వరి, మిర్చి, పసుపు, మొక్కజొన్న, అరటి, మామిడి, జీడిమామిడి, ఇతరఅపరా పంటలన్నీ సర్వనాశనమైపోయాయి. పెట్టుబడులు భారీగా పెరిగి కనీస మద్దతు ధర లేకపోయినా ప్రకృతి వైపరీత్యాలలో కూడా భూమిని నమ్ముకుని జాతికి తిండి పెట్టే రైతన్నలకు ఈ అకాలవర్షాలు కోలుకోలేని దెబ్బతీసాయి. అప్పు చేసి సాగు చేసే రైతన్నలు మనోధైర్యం కోల్పోయి ప్రాణత్యాగం చేసుకునేటువంటి దుర్భర పరిస్థితులు తెరమీదకు వస్తున్నాయి. అటువంటి వారిని మానసికంగా ఓదార్చి వ్యవసాయదారులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసిరైతన్నలు పెడదారి పట్టకముందే సాధ్యమైనంత త్వరగా నష్టపరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలి. వారి బాధలను తీర్చాలి.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### ఆర్థిక క్రమశిక్షణ అవసరం

రాష్ట్రంలో జరిగిన ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలలో అధికార వైసిపి ఘోర పరాజయం ఆ పార్టీకి ప్రమాద ఘంటికలను మోగిస్తోంది. ఈ ప్రత్యక్ష ఎన్నికలలో ఎలాగైనా సమైక్యంగా పోటీ చేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలకుండా చేయాలని విపక్షాలు మొదటి నుండి దృఢ సంకల్పంతో ప్రణాళికలు రచిస్తూపోగా, అధికార పార్టీ నేతలు మాత్రం నిర్లక్ష్య భావనతో ప్రవర్తించారు. అన్ని రోగాలకూ ఒకటే మందులా ఎన్నికలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలే తమను గట్టెక్కిస్తాయనుకోవడం ఉత్త భ్రమఅని అధికారపక్ష నేతలు తెలుసుకోవాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇన్నేళ్లుగా ఒబిసిలకు ఒరిగిందేమిటి?

**పేదల ఇళ్ల స్థలాల కోసంఎస్సీ అసైన్డ్ భూముల సేకరణఆపాలి. కులాంతర వివాహాల ప్రోత్సాహమివ్వాలి. దళితబంధు పథకం ఇచ్చి రాష్ట్ర పారిశ్రామిక విధానంలో బిసి,ఎస్సీ,ఎస్టీలకు స్థలాల కేటాయింపు, విద్యుత్, నీరు చార్జీలలో రాయితీ ఉండాలి. శిథిలమైన హాస్టళ్లకు నాడు నేడు ద్వారా బాగుచేసి మౌలిక, ఆధునిక సౌకర్యాలు కల్పించాలి. మూతపడిన ఎపి స్టడీసర్కిల్ స్థలాన్ని కాపాడి బిసి స్టడీసర్కిల్ తెరిచి బ్యాక్‌లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఉన్నత విద్య అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయాలను యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టి విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలి.**

డా. ముచ్చుకోట సురేష్‌బాబు

భారతదేశంలోని ఇతర వెనుకబడిన తరగతులు అనేది దేశంలో చారిత్రాత్మకంగా అట్టడుగున ఉన్న సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన వర్గాల సమూహం. భారత ప్రభుత్వం ఓబిసిలను ప్రత్యేక వర్గంగా గుర్తిస్తుంది. వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటుతనాన్ని అధిగమించడానికి వారికి విద్య, ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్ వంటి ప్రత్యేక నిబంధనలను అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాలుగా ఓబిసిలు విద్య, రాజకీయాలు, వ్యాపారంతోసహా వివిధ రంగాలలో అణగత్రొక్కబడుతున్నారు. విద్యవైద్యం, ఉపాధి రంగాలలో ప్రభుత్వాల చేయూత లేకపోవడంతో అప్పులపాలై జీవితాలు దుర్భరంగా తయారయ్యాయి. ఓబిసిలు అనేక సవాళ్లను ఎదుర్కొంటూనే ఉన్నారు. వారిలో డెబ్భైశాతం ఇప్పటికీ పేదరికంలో జీవిస్తున్నారు. స్వచ్ఛమైన నీరు పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో లేవు. వివక్ష, హింసకు గురవుతున్నారు. కొన్ని ఓబిసి కమ్యూనిటీలు మెరుగైన ఓబిసి సమూహాలు అలాగే షెడ్యూల్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వంటి ఇతర వర్గాల నుంచి గట్టిపోటీని ఎదుర్కొంటున్నందున, నిశ్చయాత్మక చర్య విధానాల ప్రయోజనాలు కూడా సంవత్సరాలుగా పలుచనబడ్డాయి. ఓబిసిల ఆందోళనలను పరిష్కరించడంలో రిజర్వేషన్ విధానం సమర్థతపై కూడా చర్చలు జరుగుతున్నాయి. మరికొందరు ఓబిసి కమ్యూనిటీలను చేర్చడానికి రిజర్వేషన్ విధానాన్ని విస్తరించాలని వాదిస్తున్నారు. అయితే మరికొందరు రిజర్వేషన్లు కులం లేదా కమ్యూనిటీ కంటే ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఉండాలని వాదిస్తున్నారు. దేశంలో ఓబిసిల విధి సంక్లిష్టమైన బహుముఖ సమస్య. వారు వివిధ రంగాలలో గణనీయమైన పురోగతిని సాధించినప్పటికీ, అనేక సవాళ్లు మిగిలి ఉన్నాయి. ఈ సవాళ్లను పరిష్కరించడానికి కేవలం నిశ్చయాత్మక కార్యాచరణ విధానాలు మాత్రమే కాకుండా, ఓబిసిలను చారిత్రాత్మకంగా అట్టడుగున ఉంచిన నిర్మాణాత్మక అసమానతలు, వివక్షలను పరిష్కరించే చర్యలను కూడా కలిగి ఉన్న సమగ్ర విధానం అవసరం. ఎంతో ఆర్భాటంగా బీసీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన 56 కార్పొరేషన్ల పాలక మండళ్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించి మూడు సంవత్సరాలవుతుంది. మొత్తం 139బిసి కులాలకు గానూ ప్రస్తుతం 56 కార్పొరేషన్లు సృష్టించి 728 ఛైర్మన్, డైరెక్టర్ల పదవులను ఎవరి కులపరిధిలో వారికి ఇవ్వడం జరిగింది. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించగా, ఛైర్మన్, డైరెక్టర్ పదవుల్లో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం కల్పించామని చెబుతున్నా వాస్తవానికి చాలా జిల్లాలకు ప్రాతినిధ్యం లేదు. బడుగుల కార్పొరేషన్ ఛైర్మన్ డైరెక్టర్ల ఎంపికలో రెడ్డి కులస్తులు ప్రధాన భూమిక పోషించారు. కులాల పుట్టుక, జీవనశైలి, సామాజిక స్థితిగతుల గురించి ఏ మాత్రం తెలియనివారు కార్పొరేషన్ల క్రియాశీలక సభ్యులను ఏర్పాటు చేస్తే ఇలా అఘోరిస్తాయి. అగ్రకులానికి మాత్రం రాష్ట్రంలో ఉన్న కీలకమైన పదవులను రాష్ట్ర సంపద లభించే పదవులను ఇచ్చుకోవడంతోపాటు విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, హైకోర్టు, జిల్లా కోర్టుల జిపిలను, స్కిల్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, సమాచార కమిషనర్ల, సలహాదారులు అంతా రెడ్డే. ఆర్థికంగా పటిష్టంగా ఉన్న శాఖలు, ఆదాయ వనరులున్న శాఖల నామినేటెడ్ పదవులు రెడ్డిసామాజిక వర్గానికి 720పైగా ఇచ్చి వారిని సమాజానికి తక్కువ చేసి చూపించే ప్రయత్నంలో భాగమే. విద్య, ఆరోగ్యం, ప్రాజెక్టులు, స్కిల్ డెవలప్‌మెంట్, మీడియా, టెంపుల్ కమిటీలు, మార్కెట్ కమిటీలు, విశ్వవిద్యాలయాల పాలక మండలి సభ్యులు, రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ఇంచార్జులు, స్థానికంగా ఉన్న రేషన్ షాపులు, ఆహార పంపిణీ, వంట ఏజెన్సీ, డిష్ కేబుల్‌నెట్, రవాణా ఏజెన్సీ, కస్టమర్ హైరింగ్ సెంటర్లు, డిసిసిబి, డిసిఎంఎస్ ఛైర్మన్లు, అది ఇది అనికాదు లాభం వచ్చే అన్నిరంగాల్లో ఈ కులస్తులు తిష్టవేశారు. బిసి కులాల అభివృద్ధికి పాటుపడుతున్నామని ప్రకటనలు గుప్పిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో ఈ కులాల అభివృద్ధికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. అత్యంత వెనుకబడిన కులాలు, సంచార జాతులను ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, సామాజిక రంగాల్లో అభివృద్ధి చేయవలసిన రాజ్యాంగ బాధ్యతను ఈ ప్రభుత్వం విస్మరిస్తోంది. ప్రజల్లో కూడా




దానికి అనుగుణంగా మార్పులు వస్తున్నాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాల్లో మెకనైజేషన్ పెరుగుతోంది. ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక, వ్యవసాయ, సాంస్కృతిక రంగాల్లో వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ఆధునిక టెక్నాలజీ అన్ని రంగాలకూ విస్తరిస్తోంది. ఈ పరిణామక్రమంలో కులవృత్తులు, చేతివృత్తులు తమ అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంతవరకు ఈ వృత్తులపైనే ఆధారపడిన కులాలు, వర్గాలకు యాంత్రీకరణ, కార్పొరేటీకరణ దక్కాలి. కానీ ప్రస్తుతం వ్యవస్థలో అలా జరగడం లేదు. స్టీల్, ఐరన్ పరిశ్రమలతో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి కులాలు తమ వృత్తులను కోల్పోయాయి. ప్లాస్టిక్ పరిశ్రమ కారణంగా మేదరి, కుమ్మరి వృత్తులు మరుగునపడ్డాయి. జేసిబిలు, హిటాచీ మెషిన్లతో వడ్డెర్ల బతుకులు ఆగమై కూలీలుగా మారారు. ట్రాక్టర్లు, సామిల్లులు రావడంతో వడ్రంగి, కమ్మరి పని దెబ్బతింది. డ్రై క్లీనింగ్ షాపులు వల్ల చాకలి, నేత మిల్లులు రావడంతో నేత వృత్తి బ్యూటీపార్లర్లు, హేర్ కటింగ్ సెలూన్ల రాకతో మంగలి, రెడీమేడ్ దుస్తులతో దర్జీలు, జ్యూయెలరీ షాపులతో విశ్వ బ్రాహ్మణుల వృత్తులు దెబ్బతిన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రతి దరఖాస్తుదారునికి సబ్సిడీ రుణాలు ఇస్తామని ప్రకటించారు. మరోవైపు నాలుగేళ్లుగా కొత్త రుణాలకోసం నోటిఫికేషన్లు ఇవ్వడంలేదు. దీంతో దరఖాస్తు చేసుకోవడానికి లక్షలమంది ఎదురుచూస్తున్నారు. బిసి కార్పొరేషన్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. కులాల సమస్యలపై అవగాహన ఉన్నవారు తమకు కావలసిన పథకాలను డిజైన్ చేయగలరు. కానీ కార్పొరేషన్ల ఛైర్మన్, డైరెక్టర్ల నియామకం అస్తవ్యస్తంగా తమ చెప్పుచేతల్లో ఉన్న వారికి ఇచ్చారు. సబ్సిడీ రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్నికోరినా స్పందించడంలేదు. కులాల కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను కిందిస్థాయిలో అర్థం చేసుకుని పరిష్కరించే అవకాశం కలుగుతుంది. మిగతా కులాలకు ఎంబిసి కార్పొరేషన్ ద్వారా సంచార జాతుల కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటే ఈ కులాల్లో సమగ్ర అభివృద్ధికి పునాదులు పడతాయి. యాంత్రీకరణతో కార్పొరేట్ ప్రాబల్యం పెరిగిపోతోంది. మరోవైపు కరోనా మహమ్మారి దెబ్బతో కులవృత్తులు, చేతివృత్తులు దెబ్బతిన్నాయి. కరోనా కల్లోలంతో దెబ్బతిన్న కులవృత్తుల కుటుంబాలకు కులవృత్తులు, చేతివృత్తుల వారికి చేయూత అందిస్తామనే ప్రకటన కూడా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలనుంచి రావడంలేదు. కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వకపోగా, బిసిలకు రూ.లక్ష నుంచి రూ. రెండు లక్షల రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. కానీ బడాకంపెనీలకు, పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రుణాలు ఇస్తున్నారు. వారు వాటిని కట్టకపోతే మాఫీ చేస్తున్నారు. పేదలకు రుణాలు ఇవ్వడానికి మాత్రం ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా బ్యాంకులు తమ వైఖరి మార్చుకుని బిసిలకు సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలి. అందుకు బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి ప్రతి దరఖాస్తుదారుకు బ్యాంకు రుణాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆకలి, అజ్ఞానం, అమాయకత్వం, అనారోగ్యం, పేదరికం లేనటువంటి సమాజ నిర్మాణం జరగాలంటే జాతి, వనరులు, సంపద, అధికారం అన్ని వర్గాలకూ సమానంగా దక్కాలి. శ్రమ సంస్కృతి పెరగాలి. మానవ వనరులు పూర్తిస్థాయిలో వాడుకోవాలి. శ్రమకు తగ్గ ప్రతిఫలందక్కాలి. నాలుగు సంవత్సరాలుగా సూక్ష్మబిందు సేద్యానికి ఒక్కరూపాయి కేటాయించలేదు. రైతుభరోసా కేంద్రం ద్వారా వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు ఇస్తామని బూటకపుహామీ ఇచ్చిన ప్రభుత్వం మూడేళ్లయినా ఒక్క పనిముట్టు ఇవ్వలేదు. ఇక ఇంటిపన్ను, చెత్తపన్ను, ఛార్జీల మోత, కరెంట్ చార్జీల పెంపుతో పేద మధ్యతరగతి ప్రజలు అల్లాడుతున్నారు. నవరత్నాలలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు ఒక రత్నం కూడా లేదు. సబ్‌ప్లాన్ నిధులతో ఎస్సీలకోసం ఒక ప్రత్యేకపథకం అమల్లో లేదు. రద్దు చేసిన ఎస్సీ కార్పొరేషన్, ఎన్ఎస్ఎఫ్డిసి రుణాలను తక్షణమే పునరుద్ధరించాలి. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం పునరుద్ధరణ చేసి బిసిఎస్సీ, ఎస్టీ మైనారిటీ పిజి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరించాలి. బెస్ట్ ఎవైలబుల్ స్కూళ్లు పునరుద్ధరించి బహుజన పిల్లలకు సికేటగిరి మెడికల్ సీట్లకేటాయింపులో రిజర్వేషన్లు అమలు పరిచి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా పథకాలు పునరుద్ధరించాలి. పేదల ఇళ్ల స్థలాల కోసంఎస్సీ అసైన్డ్ భూముల సేకరణఆపాలి. కులాంతర వివాహాల ప్రోత్సాహమివ్వాలి. దళిత బంధు పథకం ఇచ్చి రాష్ట్ర పారిశ్రామిక విధానంలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు స్థలాల కేటాయింపు, విద్యుత్, నీరు చార్జీలలో రాయితీ ఉండాలి. శిథిలమైన హాస్టళ్లకు నాడు నేడు ద్వారా బాగు చేసి మౌలిక, ఆధునిక సౌకర్యాలు కల్పించాలి. మూతపడిన ఎపి స్టడీ సర్కిల్ స్థలాన్ని కాపాడి బిసి స్టడీ సర్కిల్ తెరిచి బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి. ఉన్నత విద్య అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయాలను యుద్ధప్రాతిపదికన నియామకాలు చేపట్టి విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయడానికి కృషి చేయాలి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే తమ హక్కుల కోసం ఈ కులాలు ఉద్యమం చేయడం తప్పదు. ●

# రాజకీయం సామాజిక సేవ కాదు!

డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూర్గే

సమాజంలోని అట్టడుగు, బలహీనవర్గాలను సమీకరించడం, వారికి జ్ఞానోదయం చేయడం, అంటే వారి శక్తిని పెంచడం, వారి హక్కుల గురించి వారికి అవగాహన కల్పించడం ద్వారా వారి హక్కులకోసం కృషి చేయడం సామాజిక కారణం. ఒక సామాజిక కార్యకర్త ఒంటరివాడు. అతను నిపుణుల సహాయం తీసుకోలేనందున తన రంగాన్ని విస్తరించుకోలేడు. అందువల్ల పాలనలో అతని అనుభవం అపరిమితం కావచ్చు. నేడు ఆర్థిక వ్యవస్థ, విదేశాంగ విధానం ముఖ్యమైనవి. ధైర్యవంతమైన రాజకీయ నాయకుడు అనుభవం కలిగి ఉండాలి. లేదా నిపుణుల సహాయంతో నిర్ణయాలు తీసుకోవాలి. ఒక సామాజిక కార్యకర్త అటువంటి అనుభవాన్ని ఎక్కడ పొందగలడు? అతను తన పనిలో నిమగ్నమై ఉన్నాడు. రాజకీయాలు, రాజకీయ నాయకులు సర్వసాధారణమైపోయాయని కాదు, రాజకీయ నాయకులు లేకుండా మన సామాజిక సేవా పేజీని కదలించలేని స్థాయిలో మన అవసరాలు పెరిగాయి. సామాజిక సేవ, ప్రధాన అవసరం ఏమిటంటే శరీరాన్ని, మనస్సును, చివరకు డబ్బును ఇచ్చే, అంకితభావంతో పనిచేసే కార్మికులు! నేడు పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా డబ్బు వదులుగా ఉంది. కాబట్టి డబ్బుకు లొంగిపోయేవారు చాలా మంది ఉన్నారు. కానీ శరారాన్ని, మనస్సును అప్పగించేవారు ఎంతమంది ఉన్నారు. చివరకు అటువంటి మానవశక్తిని డబ్బు చెల్లించడం ద్వారా మాత్రమే పెంచాలి. లేకపోతే అటువంటి సిద్ధంగా ఉన్న సిబ్బందిని పనిలో నిమగ్నం చేయాలి. అలాంటి వారు రాజకీయ నాయకులు తప్ప మరెవరోకాదు. ఈ రాజకీయ నాయకుల భాగస్వామ్యం లేకుండాకూడా సామాజిక సేవ సాధ్యమవుతుంది. ఆర్థిక పరిస్థితి బాగుంటే తప్ప ఎవరూ రాజకీయాలు, సామాజిక కార్యక్రమాలు చేయలేరు. లేదా రాజకీయాల ద్వారా ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత సామాజిక కారణాలు చేయవచ్చు. అందువలన ఆర్థిక గణితాన్ని పరిష్కరించడం రెండింటికీ ప్రాథమిక అవసరం. ఒక మంచి పనికోసం సామాజిక సేవ చేసేవాళ్లు ఉన్నారు. కానీ వారిని వెంటనే రాజకీయాల్లోకి తీసుకుంటారు. వారి పని కొన్నిసార్లు కొనసాగుతుంది. కొన్నిసార్లు ముగుస్తుంది. కానీ అన్నీ ఆలోచిస్తే సామాజిక వాదం రాజకీయాలలో భాగమే. రాజకీయాల్లో ప్రజల నాయకులు అని పిలవబడే నాయకులు సామాజిక కారణాల ద్వారా క్రియాశీల రాజకీయాల్లోకి వస్తారు. వారు గొప్ప ప్రజాసంబంధాలు, వారి సొంత స్థిరమైన ఓటు బ్యాంకును కలిగి ఉంటారు. రాజకీయాలలో భావోద్వేగ ఆటుపోట్లు అటువంటి నాయకుల అభిప్రాయాలకు పెద్దగా తేడా లేదు. వ్యక్తిగత స్థాయిలో, వారి దాతృత్వం కారణంగా రాజకీయ బరిలోకి దిగిన చాలా మంది నాయకులు, వారు దాతృత్వం ఉన్న వ్యక్తుల సహాయంతో రాజకీయాల్లోకి ప్రవేశించి, విజయం సాధించారు. అన్నింటిలో మొదటిది ఒకరు నమ్మినా, నమ్మకపోయినా విషయం చెప్పు కోవాలి. సమాజం ఎల్లప్పుడూ శైశవదశలో ఉంటుంది. మొత్తం సమాజం ఎప్పుడూ ఒకే పాత్ర పోషించదు. మీరు రాజకీయాలు చేసినా చేయకపోయినా సమాజంలోని ప్రజలసమస్యలను పరిష్కరించండి, నిరుద్యోగ యువకుల ముఖం చూడండి, అతను ప్రతిరోజూ ఎలాంటి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాడు, మీరు పనిచేసే ప్రాంతంలోని ఒక గ్రామానికి వెళ్లండి. నేటికీ అక్కడరోడ్లు, కరెంటు, నీరు వంటి కనీస అవసరాల పరిస్థితి ఎలా ఉందో చూడండి. నిజానికి సమాజాన్ని సన్మార్గంలోకి తీసుకురావడానికి రాజకీయం అంతమంచి ఎంపిక మరొకటి లేదు. ఎందుకంటే రాజకీయ అధికారం చాలా శక్తివంతమైనది. ఈఅధికారాన్ని ఏప్రయోజనంకోసం ఉపయోగించుకోవాలో రాజకీయనేతలు నిర్ణయిస్తారు. అందుకే రాజకీయమనేపదం అపఖ్యాతిపాలైంది. రాజకీయ వ్యవస్థ, విధానాలు, నిర్ణయాల అంతిమలక్ష్యం సమాజాన్ని నిర్మించడమే. ●

# పెరుగుతున్న ఫీజులను నియంత్రించలేమా?

రామటెంకి శ్రీను

ఉస్మానియా యూనివర్సిటీలో కొన్నాళ్లుగా ఎన్నడూ లేనివిధంగా ఫీజులు మోత మోగిపోతుంది. ఉస్మానియా యూనివర్సిటీ అంటే ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసి, ఎందరినో ఉన్నతమైన శిఖరాలకు అందించిన గడ్డ. ఇక్కడి నుంచే తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరిపోసుకున్నది. భవిష్యత్తులో ఉస్మానియా యూనివర్సిటీ ప్రభుత్వ యూనివర్సిటీగా ఉంటుందా? ఒకవేళ ఉంటే పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువుతారా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజ్, సైన్స్‌కాలేజ్, టెక్నాలజీ కాలేజ్, కామర్స్ కాలేజ్, బిఇడి కాలేజ్, లా కాలేజ్, ఇంజినీరింగ్ కాలేజ్ తదితర కోర్సులున్నాయి. ఈ దశలో ఎన్నడూలేని విధంగా ఒకేసారి ఫీజులు అమాంతంగా పెరిగిపోయాయి. ఒక పేద, మధ్యతరగతి విద్యార్థి ఈఫీజులు ఎలా కట్టగలుగుతాడు అనేది సమస్య. రెగ్యులర్ ఫీజులు ఆర్ట్స్ కాలేజ్ ఫీజు 2800 నుంచి 14వేల పెరిగింది. సైన్స్ కాలేజ్ ఫీజు 3800 నుంచి 20,490 పెరిగింది. లా కాలేజీలో ఐదువేలున్న ఫీజు 16వేలకు పెరిగింది. రెగ్యులర్ కోర్స్ ఫీజు ఈ విధంగా ఉంది. అంటే సెల్ఫ్‌ఫైనాన్స్ కోసం 35 వేల నుంచి 60వేల మధ్యలో ఉన్నాయి. ఇంజినీరింగ్ కాలేజీ, టెక్నాలజీ కాలేజీ, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు ప్రైవేట్, కార్పొరేట్ స్థాయిలో ఫీజులున్నాయి. ఈ విధంగా ఉంటే చదువు ఎలా కొనసాగుతుంది. ఇప్పుడిప్పుడే యూనివర్సిటీకి పేద, మధ్యతరగతి విద్యార్థులు వస్తున్న క్రమంలో ఒకేసారి ఫీజుల మోతమోగిపోవడంతో ఉన్నత విద్యకు విద్యార్థులు దూరమయ్యే పరిస్థితి ఉంది. ఉస్మానియా యూనివర్సిటీలోకి రాష్ట్రంలో నలుమూలల నుంచి పక్క రాష్ట్రాల నుంచి దేశాలనుంచి వచ్చి చదువుకుంటారు. చదివే వాళ్లలో పేద, మధ్యతరగతి నుంచి వచ్చిన వారే ఎక్కువ మంది ఉంటారు. ఈ క్రమంలో ఫీజులు పెంచడంపై కొద్దిమంది విద్యార్థి నాయకుల నిరసనలు చేసినా, పరిపాలన అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకుండాపోయింది. యూనివర్సిటీ సమస్యలపైన ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కి ఇచ్చిన ఒకటే మూసీనదికి సమర్పించిన ఒకటే అని భావన కూడా ఉంది. ఒకేసారి ఫీజులు పెంచడంపై యూనివర్సిటీలో విద్యార్థులకు ఫీజులు పెంచడం పెద్ద సమస్య అయితే యూనివర్సిటీ హాస్టల్ అనేది మరో పెద్ద సమస్యగా మారింది. కనీసం విద్యార్థులకు సరిపడ గదులు లేక, టాయిలెట్స్ లేక, ఒకే గదిలో ఎక్కువ మంది పిల్లలు ఉంటూ చదువు సాగిస్తున్న పరిస్థితి ఉంది. పోనీ యూనివర్సిటీలో పాఠాలు చెప్పడానికి సరిపడా ప్రొఫెసర్లు ఉన్నారా అంటే అదీ లేదు. అనునిత్యం హాస్టల్ ఓపెన్ చేయడం కోసం



ధర్నాలు, బువ్వ కోసం ధర్నాలు, కరెంటు కోసం ధర్నాలు, నీళ్ల కోసం ధర్నాలు, చదువు చెప్పే ప్రొఫెసర్ల కోసం ధర్నాలు ఇలా అనేక రకాల సమస్యలున్నాయి. వీటన్నింటి మీద విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకోలు చేసి అధికారులకు చెప్పిన మాటలు, చెప్పే మాటలు వింటే ఆశ్చర్యం వేస్తుంది. యూనివర్సిటీకి సరిపడా నిధులు లేవు. ప్రభుత్వం ఇచ్చే నిధులు జీతాలకే సరిపోవడం లేదు అని విద్యార్థులపై ఫీజుల భారం మోపుతున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్‌షిప్ సరిపడా ఇవ్వడం లేదని యూనివర్సిటీ సమస్యల మీద, స్కాలర్‌షిప్ సమస్యల మీద, వినతిపత్రాలు, సమస్య చెప్పుకోవడం కోసం అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌కి వెళ్దామంటే బిల్డింగ్ చుట్టూ ఫెన్సింగ్ తీగ వేసుకొని, కనీసం గోడు వినిపిద్దామని వెళ్తే తెలంగాణ ఉద్యమంలో కూడా లేనటువంటి భద్రతను అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో ఉంటున్నారు. కనీసం సమస్య చెప్పుకోవడానికి కూడా ఇబ్బందికరంగా ఉంది. ఇక్కడ బయటికి వచ్చి యూనివర్సిటీలో ఉన్నటువంటి కోర్స్ ఫీజు తగ్గించాలని, హాస్టల్ ఫీజులు తగ్గించాలని, మెస్ ఫీజు తగ్గించాలని పాతబకాయిలు విడుదల చేయాలని, విద్యార్థి సరిపడా ప్రొఫెసర్ల నియమించాలని, హక్కుల కోసం పోరాడుతుంటే పోలీసులతో అరెస్టు చేయించి స్టేషన్ పంపిస్తున్నారు. అరెస్టు చేయడమే కాకుండా కేసులు పెట్టి వాళ్ల గురించి కుటుంబ సభ్యులకు నోటీసులు వెళ్లడం బాధాకరమైన విషయం. హక్కుల కోసం పోరాటం చేద్దామన్నా చేయలేని పరిస్థితి. అటు ప్రభుత్వంతో కొట్లాడాలన్నా యూనివర్సిటీలో పోలీసులతో అరెస్టులు. ఇక్కడ అధికారులు మాత్రం వారికి పట్టనట్టుగా అమాంతంగా ఫీజులు పెంచుకుంటూ విద్యార్థులపై భారం మోపుతున్నారు. దేశంలో, రాష్ట్రంలో నిత్యవసర సరుకుల ధరలు, బస్ ఛార్జీలు, పేదవాడికి అందని విధంగా ఒకేసారి ఆకాశమంత పెరిగిపోతూ బతకడానికి కష్టంగా ఉన్న ఈరోజులలో ప్రభుత్వ యూనివర్సిటీలలో ఫీజులు ఎన్నడూ లేని విధంగా పెంచుకుంటూపోతూ విద్యార్థులపై ఫీజులు మోపడం సరైనది కాదు. ఈ మధ్యకాలంలో ఆర్ట్స్‌కాలేజీ పిహెచ్‌డి ఫీజులను విపరీతంగా పెంచారు. వెయ్యి రూపాయలున్న ఫీజును ఒక లక్ష రూపాయలు చేశారు. దీనికి నిరసనగా పరిశోధక విద్యార్థులు గత నెలరోజుల నుండి ఉద్యమం చేస్తున్నారు. కానీ ఉస్మానియా యూనివర్సిటీ వాళ్ల ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. అల్రెడీ ప్రైవేట్ ఉన్నత విద్య అందుకోలేనంత దూరం ఉంది. ఇప్పుడు ప్రభుత్వ విద్యకూడా పేద, మధ్యతరగతి వర్గాలకు కూడా దూరం అయ్యే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వ యూనివర్సిటీలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపైన, ప్రొఫెసర్లపైన, మేధావులపైన, కవులపైన, కళాకారులపైన ఉంది. ఇన్ని ఇబ్బందులు అడ్డంకుల మధ్యలో యూనివర్సిటీలు ఉన్నాయి అంటే భవిష్యత్తులో కనుమరుగయ్యేపరిస్థితి ఉందని అర్థమవుతుంది. ఉస్మానియా యూనివర్సిటీలో ముఖ్యమంత్రులు, ఎమ్మెల్యేలు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, కలెక్టర్లు, కళాకారులు, మేధావులు ఎంతో గొప్ప విద్యావేత్తలను తయారుచేసిన ఈ నేల ఎన్నో ఉద్యమాలకు ఊపిరిపోసిన ఈగడ్డ రానున్న కాలంలో భవిష్యత్తు తరాలకు నన్ను అందించండి అని మౌనంగా నిలబడింది. ●

# నేటి నుండి సింగరకొండలో హనుమత్ జయంతి మహోత్సవాలు

- మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహణ.. ఏర్పాట్లు పూర్తి

**అద్దంకి, మే 11, ప్రభాతవార్త**





సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈనెల 12 నుండి 14వ తేది వరకు హనుమత్ జయంతి మహోత్సవాలు జరగనున్నట్లు కార్యనిర్వహణాధికారి సహాయ కమీషనరు తల్లాప్రగడ సుభద్ర తెలిపారు. 12వ తేది స్వామివారికి కదళీఫలపూజ, 13వ తేది లక్ష మల్లెలతోపూజ, 14వ తేది ప్రధానంగా హనుమత్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 12,13,14 తేదిలలో ప్రతి రోజు యాగశాల యందు మన్యుసూక్త హోమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 13వ తేది శనివారం జరుగు విశేష అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న దలిచినవారు ముందుగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలని కూడ తెలిపారు.

## ఎస్సి,ఎస్టి సబ్‌ప్లాన్‌ను చిత్తశుద్ధితో అమలుచేయాలి: అల్లడి దేవకుమార్

**ఒంగోలు టౌన్, మే 11, ప్రభాతవార్త**




ఎస్సి,ఎస్టి సబ్‌ప్లాన్‌ను ప్రభుత్వాలు చిత్తశుద్ధితో అమలు చేయాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ-దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా ఎస్సి,ఎస్టిలు వెనుకబాటుతనం అనుభవిస్తున్నారని,రాజ్యాంగ ఫలాలు క్షేత్రస్థాయిలో అందరికీ అందించడంలో పాలకుల వైఫల్యమే ఇందుకు కారణమన్నారు. సబ్‌ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయకపోవడం ఎస్సి,ఎస్టిలను ఆర్థికంగా దెబ్బతీస్తున్నదని, సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్ళించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. ఆర్థిక చేయూత లేకపోవడం,దాడులు పెరిగి పోవడం వల్ల ఎస్సి,ఎస్టిలు ఆత్మస్థైర్యం కోల్పోతున్నారని,సంపద సృష్టించే ఎస్సి,ఎస్టిల సంక్షేమం దేశానికి ముఖ్యమని ప్రభుత్వాలు గుర్తెరగాలన్నారు. సమావేశంలో కెవిపిఎస్ రఘురామ్,డిహెచ్‌పిఎస్ కరవది సుబ్బారావు, జైభీమ్ పాంథర్స్ పాలడుగు రమేష్,ఆర్‌పిఐ బాలసుందరం,సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యమాల్లో పాల్గొన వద్దని నోటీసులు ఇవ్వడమా

**ఒంగోలు టౌన్, మే 11, ప్రభాతవార్త**

ప్రజా ఉద్యమాల్లో పాల్గొన వద్దని ముందస్తుగా నోటీసులు ఇవ్వడం దారుణమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు అన్నారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సమస్యలపై నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరునికి ఉందని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని శుక్రవారం ముఖ్యమంత్రి కార్యాలయం ఎదుట వామపక్షాలు,రైతుసంఘాలు ప్రదర్శన చేపట్టబోతే ముందస్తుగా నోటీసులు వచ్చి నిర్భందాలకు గురిచేయడం అప్రజాస్వామికమని,ప్రభుత్వ నియంతృత్వ పోకడలకు మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

**ఒంగోలు టౌన్, మే 11, ప్రభాతవార్త**

డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్‌లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. బిఎ,బిఎస్‌సి,బికామ్ కోర్సులలో 30 సీట్లు చొప్పున ఉన్నాయని, అత్యుత్తమ బోధన అందిస్తామని, అర్హులకు హాస్టల్ సౌకర్యం,జగనన్న విద్యాదీవెన,జగనన్న వసతిదీవెన వర్తిస్తాయని తెలిపారు. డిగ్రీ కోర్సులలో అడ్మిషన్‌లకై కళాశాల కార్యాలయ పనివేళల్లో సంబంధిత సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు.

## వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం సత్వరమే పూర్తిచేయాలి

- చుండూరి రంగారావు డిమాండ్

**ఒంగోలు టౌన్, మే 11, ప్రభాతవార్త**

పశ్చిమ ప్రాంతంలో త్రాగునీరు,సాగునీరు అవసరాలు తీర్చే వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం సత్వరమే పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు డిమాండ్ చేశారు. స్థానికంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగార్జున సాగర్ కుడికాలువ పొడిగింపు రాజకీయ కారణాలతో జరగకపోవడం వల్ల పశ్చిమ ప్రాంతానికి నష్టం జరిగిందని,దశాబ్దాలుగా కనిగిరి ప్రాంత ఫ్లోరైడ్ బాధితుల గోడు వినేనాధుడు కరువయ్యాడని,వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడం అందరినీ నిరాశకు గురిచేస్తున్నదన్నారు. అశాస్త్రీయంగా రాష్ట్ర విభజన జరగడం వల్ల ఆంధ్రప్రదేశ్ ప్రజలు అవస్థలు పడుతున్నారని,రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడం, పునర్విభజన హామీలు నెరవేర్చడంలో కేంద్రం వైఫల్యం చెందిందని,రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయని, కేంద్రాన్ని నిలదీసే ధైర్యం చేయడం లేదని, ఎపి పరిస్థితి తెలిసి కూడాతెలంగాణ ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించకుండా అభివృద్ధికి ఆటంకాలు సృష్టించడం శోచనీయమని,తాజాగా వెలుగొండ ప్రాజెక్టును నిలిపివేయాలని చెప్పడాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉందేనని,ఇంకనూ బిఆర్‌ఎస్‌తో లాలూచీ పడితే వైసిపి ప్రభుత్వానికి గడ్డు స్థితి తప్పదన్నారు. సంక్లిష్టమైన కాళేశ్వరం ప్రాజెక్టును వేల కోట్లతో నిర్మించిన కెసిఆర్ సహజ సిద్ధంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు విషయంలో కుంటి సాకులు చెబుతున్నాడని,ఎపి ప్రయోజనాలు దెబ్బతీస్తూ బిఆర్‌ఎస్ విస్తరణకు యత్నిస్తుండడం మూర్ఖత్వమేనన్నారు. నిర్ణీత కాలవ్యవధిలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాకుంటే వైసిపి ప్రభుత్వాన్ని,ఆటంకాలు కల్పిస్తే బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని జనం క్షమించనన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**ముండ్లమూరు, మే 11, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని వేములబండ గ్రామంలో పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నల్లబోతుల చిన్న కోటేశ్వరరావు(60) తండ్రి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు. భార్య చనిపోవడంతో ఆరోగ్య పరిస్థితుల వల్ల ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్సై ఎల్.సంపత్‌కుమార్ సంఘటన స్థలానికి చేరుకున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఏసీబీ దాడులతో హడల్..

- బోసిపోయిన సబ్‌రిజిష్ట్రార్ కార్యాలయం
- పలు శాఖల్లో అప్రమత్తం

**కనిగిరి రూరల్, మే 11, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లాలో ఇటీవల కాలంలో ఏసీబీ దాడులు ముమ్మరం కావడంతో సంబంధిత అదికారులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా ఏసీబీ శాఖ వారు సబ్‌రిజిష్ట్రార్ కార్యాలయాలపై ప్రత్యేక నిఘా ఉంచి దృష్టి సారిస్తూ ఆ శాఖ అధికారులపై తనిఖీ ముమ్మరం చేయడం జరిగింది. తాజాగా బుధవారం కంభం రిజిష్ట్రార్ కార్యాలయానికి సంబంధించిన డాక్యుమెంట్ రైటర్‌ను కూడా తనిఖీ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం కనిగిరిలో ఏసీబీ దాడులు జరుగుతాయన్న వార్త చక్కర్లు కొట్టింది. దీంతో పలు శాఖల అధికారులు అప్రమత్తం కాగా కొన్ని శాఖల అధికారులు సెలవు పెట్టడం జరిగింది. ముఖ్యంగా కనిగిరి సబ్ రిజిష్ట్రార్ కార్యాలయంలో రిజిష్టర్‌తో పాటు మరికొంత మంది ముఖ్య అధికారులు సెలవు పెట్టి మిగతా సిబ్బందికి ఇన్‌ఛార్జిలు ఇవ్వడం జరిగింది. సబ్ రిజిష్ట్రార్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు ఆ పరిసర ఆవరణలో కనపడకపోవడం గమనార్హం. ఏసీబీ దాడులు జరుగుతాయన్న పుకారు వార్త విని అధికారులు వారి విధులకు దుమ్మా కొట్టడంపై ప్రజల్లో అనుమానాలకు తావివ్వవడం కొసమెరుపు.

ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఉచిత కంటి వెలుగు వృద్దులకు వరం :ఛైర్మన్ గఫూర్

**కనిగిరి, మే 11, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం అవ్వా తాతలకు, కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్దులకు డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమం చూపు ప్రస్తావిస్తుందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్ అన్నారు. గురువారం పట్టణంలోని 11వ వార్డు కావిరెడ్డి కాలనీ ఏడో సచివాలయం పరిధిలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజలు ఏఒక్కరు కంటి సమస్యలతో బాధపడకూడదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కటి వైద్యులు డాక్టర్ సుజన, సచివాలయం హెల్త్ సెక్రటరీ లక్ష్మీ, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.


# అవినీతికి కేరాఫ్ అడ్రస్..!

- సర్వేనెంబర్ల మార్పులతో వందల ఎకరాల ప్రభుత్వ భూమిమాయం
- అన్ని ప్రాంతాల రిజిస్ట్రేషన్ సింగరాయకొండలోనే
- పక్క జిల్లాల్లో ఏసీబీ దాడులు జరుగుతున్నా ఇక్కడ డోంట్‌కేర్

**సింగరాయకొండ, మే 11,ప్రభాతవార్త**




మధ్య తరగతి కుటుంబాలు తమ డబ్బును భూమిపై పెడితే తమ భవిష్యత్తు తమ పిల్లల భవిష్యత్తు మారుతాయని భూములు కొనుగోలు చేస్తున్నారు. అయితే కొంతమంది దళారుల కారనంగా పక్కా రిజిస్ట్రేషన్ లేనటువంటి భూములను సైతం ప్రభుత్వ భూములను దేవాదాయశాఖ భూములను కొనుగోలు చేస్తూ ఇబ్బందులకు గురి అవుతున్నారు. రోజురోజుకి మోసాలు పెరిగిపోతూ తమ డబ్బులు దళారుల చేతిలో పెట్టి మోసపోతున్నారు. ఆ భూములు తిరిగి అమ్మాల్సి వచ్చే సరికి ప్రభుత్వ భూములని తెలియడంతో లబోదిబోమంటున్నారు. దళారులు మోసం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద నకిలీ దస్తావేజు దారుల పనితనం కార్యాలయ సిబ్బంది చేతివాటం కలిసి పూర్తి స్థాయిలో ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ రిజిష్టర్ కార్యాలయంలో జరుగుతు అవినీతికి ఆకాశమే హద్దుగా మారింది. దీనిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.. సింగరాయకొండ గ్రామంలో సోమరాజుపల్లి సర్వే నెంబరుపై దేవాదాయ భూమి అటూ ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు ఆపివేసింది జారీ చేసింది. అయినా సింగరాయకొండ సబ్ రిజిష్టర్ కార్యాలయం మాత్రం నిత్య కళ్యాణం పచ్చ తోరణం సామెతగా ఎప్పుడు రద్దీగానే ఉంటుంది. దీనికి ప్రధాన కారణం దేవాదాయ భూములు అసైన్డ్ భూములు చుక్కల భూములు సైతం సర్వే నెంబరు మార్పుతో భారీగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న పొలాలు పాత సింగరాయకొండ, శానంపూడి, సింగరాయకొండ, మూలగుంటుపాడు ప్రాంతాల్లో రెవెన్యూ రికార్డులు మాత్రం అభ్యంతర భూములు ఉన్న సర్వే నెంబర్లు మార్చి భారీగా అమ్మకాలు చేపట్టారు. అధికార పార్టీ అండదండలతో ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తూ మధ్య తరగతి కుటుంబాలకు స్థలాలు కొనుగోలు చేసే వారికి కుచ్చుటోపి పెడుతున్నారు. చివరకు పొలాలకు ఉన్న సర్వే నెంబర్లను ఇండ్ల స్థలాలకు మార్చి అమ్మకాలు సాగిస్తున్నారు.



ఎటువంటి పంచాయతీ మున్సిపాలిటీ అనుమతులు లేకున్నా ఇండ్లు కట్టుకోవచ్చంటూ మాయ మాటలు చెప్తూ అమ్మకాలు చేస్తున్నారు. సామాన్య ప్రజలు రిజిష్టర్ కార్యాలయంలో జరిగే మోసాలు తెలియక అవి నిజమైన ఆస్తులు అనుకుంటూ కొనుగోలు చేస్తున్నారు. మండలంలోభూములు రిజిస్ట్రేషన్ చేయాలంటే రెవెన్యూ రికార్డులను పరిశీలించి మరి రిజిస్ట్రేషన్ జరగాలి అయితే రెవెన్యూ నియమాలను గాలికి వదిలి యధేచ్చగా రిజిస్ట్రేషన్ సాగిస్తున్నారు. ప్రభుత్వ భూములపై నిత్యం పరిశీలించాల్సిన రెవెన్యూ అధికారులు సర్వేయర్లు తమకు సంబంధం లేని విధంగా వ్యవహరిస్తున్నందున దళారుల మోసం పెరిగిపోతుందని బాధితులు తెలుపుతున్నారు. ఈ స్థలాలకు ఎటువంటి ఇబ్బంది ఉందో తెలుసుకోవడానికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసిన సమాధానమే కరువైందని వారి నిర్లక్ష్యం వల్లే అక్రమ రిజిస్ట్రేషన్‌లకు అడ్డాగా సింగరాయకొండ సబ్ రిజిష్టర్ కార్యాలయం మారిందని విశ్లేషకులు తెలుపుతున్నారు. ఇదిలా ఉంటే వేరే గ్రామాల భూములు రిజిస్ట్రేషన్లు కూడా ఇక్కడ జరగటంపై సర్వత్ర అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం సబ్ రిజిష్టర్ కార్యాలయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రాష్ట్రంలో పలు చోట్ల ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నారు. కొద్ది రోజులు క్రితమే నెల్లూరు జిల్లా కందుకూరు సబ్ రిజిష్టర్ కార్యాలయంలో ఏసీబీ సిబ్బంది భారీ స్థాయిలో నకిలీ రిజిస్ట్రేషన్ల పర్వంకు తెర తీశారు. ఇంత జరుగుతున్నా సింగరాయకొండలో మాత్రం నామమాత్రపు భయం కూడా లేకుండా యధేచ్చగా రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. కనీసం ఇప్పటికైనా సర్వే నెంబర్ల మార్పుతో రిజిస్ట్రేషన్లు పరిశీలించి అమాయక ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని సామాన్య ప్రజలు కోరుతున్నారు. అదే స్థాయిలో ప్రభుత్వ భూములకు రెక్కలు వచ్చిన రెవెన్యూ అధికారులు కూడా మిన్నకుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# పోలీసులను అభినందించిన ఎస్పీ మలికాగర్గ్

## ధైర్యసాహసాలతో పారిపతున్న ముద్దాయిలను పట్టుకున్న పోలీసులు

**ఒంగోలు క్రైమ్, మే 11, ప్రభాతవార్త**



పారిపోతున్నముద్దాయిని ధైర్య సాహసాలతో వెంటాడి పట్టుకున్న సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ మలికాగర్గ్ అభినందించారు. పామూరు చోరీ కేసులో ముద్దాయిలుగా ఉన్న పీసీపల్లి మండలం నేరేడుపల్లి గ్రామానికిచెందిన రావూరి దుర్గారావు, పీసీపల్లి మండలం మురుగుమ్మ గ్రామానికి చెందిన మేకల మహేంద్ర అదే విధంగా హెచ్‌ఎంపాడు, పీఎస్‌పరిధిలో మర్డర్ కేసులో ముద్దాయిగా ఉన్న కత్తి కొండయ్య, హెచ్‌ఎంపాడు మండలం ,వలిచెర్ల గ్రామాలను ఒంగోలులోని జిల్లా జైలు నుండి ఎస్కార్ట్ సిబ్బంది 9న కనిగిరి కోర్టులో హాజరు పరిచేందుకు తీసుకువచ్చారు. మొదట ఎస్కార్ట్ పోలీసు సిబ్బంది మర్డర్ కేసులో ముద్దాయిని కోర్టులో హాజరు పరిచి బయటకు తీసుకొచ్చి మిగతా ఇద్దరు ముద్దాయిలను కోర్టులో హాజరు పర్చేందుకు తీసుకెళ్తున్న సమయంలో ఆ ఇద్దరు ముద్దాయిలు ఒక్కసారిగా ఎస్కార్ట్ సిబ్బందిని గట్టిగా నెట్టి వేసి కోర్టు వెనుక గోడలు దూకి పరారైన ఘనటలో వెంటనే అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది అప్రమత్తమయై ముద్దాయిలను 3 కిలో మీటర్లు దూరం వెంటాడి ధైర్య సాహసాలతో ప్రాణాలకు తెగించి మహేంద్ర అనే ముద్దాయిని పట్టుకున్న సీఎస్‌పురం కోర్టు కానిస్టేబుల్ రామాంజ నేయులు, పీసీపల్లి కోర్టు కానిస్టేబుల్ కే.తిరుపతినాయుడులను జిల్లా పోలీసు కాఆర్యలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ కానిస్టేబుళ్లను జరిగిన ఘటన, చేజ్ జరిగిన తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణ పట్ల వారికున్న అంకితభావం, ముద్దాయిలు రాళ్లత దాడి చేయటానికి ప్రయత్నించిన వెన్నుచూపని ధీరత్వం, తెగువ, ధైర్య సాహసాలు, చాకచక్యంగా ముద్దాయిని పట్టుకున్న నేర్పరితనాన్ని ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అంకిత సురాన,స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ బి.మరియదాసులు పాల్గొన్నారు.

# ఇస్లాంపేటలో, బొల్లినేనివారిపాలెం సచివాయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమీషనర్

**ఒంగోలు కార్పొరేషన్, మే 11, ప్రభాతవార్త**



ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ ఎం.వెంకటేశ్వరరావు గురువారం నగరంలోని ఇస్లాంపేట, బొల్లినేని వారిపాలెం సచివాల యాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా కమీషనర్ సచివాలయ సిబ్బంది ఏక రూప దుస్తులు ధరించకపోవడం పట్ల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక రూప దుస్తులు సిబ్బంది అందరూ కూడా సచివాలయ పని వేళల్లో తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. తరువాత సిబ్బంది యొక్క హాజరు రిజిష్టర్‌ని పరిశీలించి సచివాలయంకి సరైన సమయంకి హాజరు కాని సిబ్బందికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఆదేశించారు. ఇస్లాంపేట సచివాలయంలో పెండింగ్ లో ఉన్న పెన్షన్ అప్లికేషన్స్ మొత్తంని గురువారం సాయంత్రంలోగా వెరిఫై చేసి వారి లాగిన్‌కి పంపాల్సిందిగా సచివాలయ సచివాలయ ఎడ్యుకేషన్ సెక్రటరీ, అడ్మిన్‌కు ఆదేశించారు. దీని గురించి ఇంతక ముందర ఇన్‌ఛార్జి ప్రొసిడింగ్స్ ఇవ్వడం జరిగిందని, వాటిని అమలులోకి తీసుకొనిరానందుకు అడ్మిన్, ఎడ్యుకేషన్ సెక్రటరీలకు ఛార్జ్ మెమో ఇవ్వాలని ఆదేశించారు. తరువాత కమీషనర్, ఆయా సచివాలయ పరిధిలో వసూళ్లు చేస్తున్న క్లాప్ యూసర్ పేజ్ కలెక్షన్స్ గురించి సచివాలయ సిబ్బందితో చర్చించారు. బొల్లినేనివారిపాలెం సచివాలయం పరిధిలో యూసర్ ఫీజ్ కలెక్షన్స్ అతి తక్కువ వసూళ్లు అవుతున్నాని వీటిలో పురోగతి సాధించాలని ఆదేశించారు. అలానే బొల్లినేనివారిపాలెం సచివాలయ మరమ్మత్తులకు ఎస్టిమేషన్ వేయాలని సెక్రటరీని, నగరపాలక సంస్థ ఏఈకి ఆదేశాలు ఇచ్చారు. ఈ ఆకస్మిక తనిఖీలలో కమీషనర్‌తో పాటు 4వ డివిజన్ కార్పొరేటర్, సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధుల అవినీతి అక్రమాలపై బిజెపి ఛార్జ్‌షీట్

- ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఒంగోలు కన్వీనర్ యోగయ్య, బిజెపి నేతలు



**ఒంగోలు, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్‌లో పాలక వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, ప్రజాప్రతినిధుల అవినీతి అక్రమాలపై ఒంగోలు నగరం మూడవ మండల అధ్యక్షులు గుర్రం రంగనాధ్ ఆధ్వర్యంలో సివియన్ రీడింగ్ రూమ్ వద్ద ఏర్పాటుచేసిన ప్రజాచార్జిషీట్ వేదికలో ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్యయాదవ్ పాల్గొని ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. తమదృష్టికి వచ్చిన ప్రజాప్రతినిధుల అవినీతి అక్రమాలను తెలియజేస్తూ 50 మంది అర్జీలను తమకు అందజేసినట్లు యోగయ్య తెలిపారు. అదే విధంగా నగరంలో మరో నాలుగుచోట్ల ప్రజాచార్జిషీట్ వేదికలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. తమకు వచ్చిన అర్జీలను జిల్లా అధికారులకు చేరవేయడం జరుగుతుం దన్నారు. ఆ మేరకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వేముల మోజీ, మీడియా కన్వీనర్ ధనిశెట్టి రామునాయుడు, కార్యదర్శి తీగల సత్యవతి, రాష్ట్ర నాయకులు ఉమారాణి, సీతారామయ్య, తిరుమల రావు, రాధాకృష్ణమూర్తి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# నాన్న ఆశయాల కోసం పేదలకు అండగా నిలుస్తాం

- సేవా కార్యక్రమాల మధ్య బూచేపల్లి సుబ్బారెడ్డి వర్ధంతి వేడుకలు

**చీమకుర్తి, మే 11, ప్రభాతవార్త**

తమ తండ్రి స్వర్గీయ బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయ సాధన కోసం పేద ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సేవలో మమేకమవుతామని దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. దివంగత మాజీ ఎమ్మెల్యే సుబ్బారెడ్డి నాల్గో వర్ధంతి వేడుకలు చీమకుర్తిలో వారి సతీమణి, జడ్పీచైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి విద్యారంగంలో, వైద్య రంగంలో, ఆధ్యాత్మిక రంగంలో ఎన్నో రకాలుగా విరాళాలు ఇస్తూసేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో కలిసిపోయారని అన్నారు. అటువంటి మహానుభావుడి కడుపున తాను జన్మించడం గర్వంగా ఉందన్నారు. అదే ఒరవడికతో ప్రజలకు అండగా నిలుస్తానని అన్నారు. బూచేపల్లి కమలాకరరెడ్డి పార్కులలోని సుబ్బారెడ్డి ఘాట్ వద్దకు వచ్చి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి వారి కుటుంబ సభ్యులు ఘనంగా అంజలిఘటించారు. బూచేపల్లి కమలాకరరెడ్డి ఘాట్ వద్దకూడా పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. అక్కడ నుంచి ర్యాలీగా బస్టాండ్ సెంటర్‌కు వచ్చి బూచేపల్లి బస్ షెల్టర్‌లోని బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. బూచేపల్లి కళ్యాణ మండపంలో వారి చిత్రపటం వద్ద జ్యోతిప్రజ్వలన చేసి నివాళ్లులర్పించారు. ప్రాంగణంలోని బీఎస్, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు కార్యక్రమాలకు ముఖ్య అతిధిగా విచ్చేసి నివాళ్లులర్పించారు. జిల్లాలోని అందరి గుడెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానీయుడు సుబ్బారెడ్డి అని టీజేఆర్ కొనియాడారు. ఈసందర్భంగా వేలాది మందికి దుస్తులను పంపిణీ చేశారు. అన్నసంతర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో బూచేపల్లి కుటుంబ సభ్యులు నందిని, ధనలక్ష్మీ, రూపేష్‌రెడ్డి, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యులు వేమా శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు దర్శి ప్రాంతం నుంచి పెద్దసంఖ్యలో వైసీపీ శ్రేణులు కార్యక్రమంలో పాల్గొన్నారు.










## వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు





**మార్కాపురం టౌన్, మే 11, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణం కంభం రోడ్డులో వెలసిన శ్రీ నాగుల పుట్ట వీరాంజనేయ స్వామి, పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు హనుజ్జయంతి ఉత్సవాల సందర్భంగా రెండో రోజు ఆలయ అర్చకులు నారాయణం త్రివిక్రమ్ ప్రసాద్, ఆసూరి రాఘవచార్యులు స్వామివారికి ప్రాత:కాలాన సుప్రభాత సేవ అనంతరం పంచామృత అభిషేకం, పూజకార్యక్రమాలు నిర్వహించారు .ఉత్సవాలలో భాగంగా స్వామివారికి భక్తులచే సామూహికంగా లక్ష నాగవల్లి దళార్చనలు నిర్వహించి అనంతరం శ్రీ సువర్చలా సమేతా వీరాంజనేయస్వామి ఉత్సవ మూర్తులను గజరాజుపై వివరిస్తున్నట్లుగా అలంకరించారు శ్రీ వీరాంజనేయస్వామి వారికి అరటిపండ్లతో విశేష అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు యక్కలి కాశీ విశ్వనాదం, అధ్యక్షులు నూకల శ్రీనివాసరావు, కార్యదర్శి గోపిశెట్టి కొండయ్య, కోశాధికారి తాళ్లపల్లి ఆదినారాయణ, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులకు అందజేశారు.

## ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద తాటాకు పందిళ్ళు ఏర్పాటు



**అద్దంకి , మే 11 , ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయం ముందు వేసవి దృష్ట్యా భక్తుల సౌకర్యార్ధం తాటాకు పందిళ్ళును ఏర్పాటు చేసారు. భానుడు ప్రతాపానికి భక్తులు ఎటువంటి ఆసౌకర్యానికి గురి కాకుండా వాహన పూజ, ఆలయం ముందు నిర్వహించే పూజల సందర్భంగా భక్తులకు ఈ తాటాకు పందిళ్ళు ఎంతో ఉపశమనాన్ని కలిగించనున్నాయి. మే,జూన్ మసాలలో వేసవి తాపం దృష్ట్యా ఆలయ అధికారులు ఈ ప్రత్యేక చర్యలను తీసుకున్నారు. తాటాకు పందిళ్ళు ఏర్పాటు పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా రథోత్సవ వేడుకలు



**య ర్రగొండపాలెం,మే11,ప్రభాతవార్త**
య ర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లిలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సా ్వమివారిని గురువారం గ్రామస్థుల ఆధ్వర్యంలో రథోత్సవము అలంకారణలో ఊరేగించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రజలు మంగళ హారతులు పట్టారు.ముందుగా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వాహించారు.ఆలయ కమిటి ఛైర్మన్ యక్కలి భాగ్యరావు,అర్చకులు చక్కిలం కేశవరావు,భక్తులకు తీర్థప్రసాధములు పంపిణీ చేశారు.

### స్వామివారి జన్మనక్షత్రాన్ని పురష్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు

## - శ్రీగిరిలో భక్తిశ్రద్దలతో శ్రీవారి ఆస్థానం



**ఒంగోలు కల్చరల్, మే 11, ప్రభాతవార్త**
ఒంగోలు కొండమీద శ్రీగిరి వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం శ్రీ వారి జన్మనక్షత్రం శ్రవణా నక్షత్రాన్ని పురష్కరించుకుని ఆలయ అర్కఉలు వేద పండితులు స్వామికి విశేష పూజలు అభిషేకాలు శాస్త్రోక్తంగా సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. వేద స్వరూపుడైన కలియుగ వెంకటేశ్వరస్వామికి నాద నీరాజనం చతుర్వేద పారాయణతో ప్రస్తుతించారు. ఆలయ వ్యవస్తాక ధర్మకర్త టీటీడీ ధార్మిక సలహా మండలి ప్రకాశం జిల్లా శాఖ పూర్వ అధ్యక్షులు ఆలూరు వెంకట రమణారావు, ఆర్జిత సేవల ధర్మకర ఆలూరు జ్వాలా రామారావు, కార్యనిర్వహణ ధర్మకర్త సీవీ రామకృష్ణారావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈనెల 21వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు శ్రీగిరిలో వెంకటేశ్వరస్వామికి సువర్ణ అష్టదళ పద్మ పాదార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు



**అద్దంకి , మే 11 , ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 9గంటలకు మిన్నకల్లు, 9.30గంటలకు పత్తేపురం, 10.00గంటలకు అడవిపాలెం, 11గంటలకు అద్దంకి కామేపల్లి కళ్యాణమండపం, 11.30గంటలకు మేదరమెట్ల, 12గంటలకు చందలూరు గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే రవికుమార్ పాల్గొంటారని ఆయన కార్యాలయ ప్రతినిధి కుక్కపల్లి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే





**అద్దంకి , మే 11 , ప్రభాతవార్త**
అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ గురువారం పలు శుభ కార్యాలలో పాల్గొన్నారు. గోవాడ గ్రామంలో నాగభూషణం(లేటు) సరస్వతి దంపతులు కుమారుడు నాగేంద్రప్రసాద్ వివాహ సందర్బంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కామేపల్లి కళ్యాణమండపంలో వేణుబాబు, సౌజన్య కుమార్తె అక్షర ఓణీల వేడుకలలో పాల్గొన్ని చిన్నారికి ఆశీస్సులు అందజేసారు. విద్యా నగర్‌లో చప్పిడి సుబ్బారావు అంజమ్మల నూతన గృహ ప్రవేశ పూజలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాగులపాడు గ్రామంలో మంగమూరి హనుమంతరావు సోదరుడు కుమారుడు శ్రీకాంత్ వివాహ సందర్బంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.





## మేదరమెట్లలో ఆక్రమణలు తొలగింపు ప్రారంభం

**కొరిశపాడు , మే 11 , ప్రభాతవార్త**
మండలంలోని మేదరమెట్ల గ్రామంలో ప్రధాన రహదారుల ఇరువైపులా ఆక్రమణలపై ఇప్పటికే అటు రెవిన్యూ, ఇటు పంచాయతీ పోలీస్ అధికారులు దృష్టి సారించారు. సర్వే అనంతరం తమ్మవరం రోడ్డులోని ఆక్రమణల తొలగింపుకు గురువారం అధికారులు శ్రీకారం చుట్టారు. కొంతమంది స్వచ్ఛందగా ఆక్రమణలను తొలగించుకుంటున్నారు. అయితే తమ్మవరం రోడ్డులో కొంతమేర ఆక్రమణలు విషయమై సర్వే పెండింగ్ వుండగా దానిని అధికారులు గురువారం పూర్తి చేసారు.



## గ్రంధాలయ తరగతులలో యోగా శిక్షణ - స్టోరీ టెలింగ్







**అద్దంకి , మే 11 , ప్రభాతవార్త**
అద్దంకి శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో నాల్గవ రోజున స్టోరీ టెలింగ్, యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి 32 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. బుద్ధిస్ సొసైటీ అఫ్ ఇండియా అద్దంకి అధ్యక్షులు రిటైర్డు బా ్యంకు ఉద్యోగి తాళ్ళూరి బాబురావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నోట్ పుస్తకాలను, చాక్‌లెట్స్ విద్యార్థులకు పంచిపెట్టారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమం గ్రంధపాలకుడు సుగుణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. బ్యాంకు విశ్రాంతి ఉద్యోగి బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## కంటి శుక్లాల ఆపరేషన్‌లకు రోగుల తరలింపు



**అద్దంకి , మే 11 , ప్రభాతవార్త**
రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యలో జరిగిన కంటి వైద్య పరీక్ష శిబిరంలో 123మందికి కంటి శుక్లాల ఆపరేషన్‌లు చేయాలని నిర్ధారించారు. ఆమేరకు గురువారం ఆపరేషన్‌ల కొరకు రెండు బస్సులలో వీరిని తరలించారు. ఈ కార్య క్రమంలో రోటరీ అధ్యక్ష, ట్రెజరర్, సభ్యులు సందిరెడ్డి శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, లేవి ప్రసాద్, శివకుమారి, శ్రీలక్ష్మి, చందలూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి జగనన్న - చైతన్య







**జె.పంగులూరు , మే 11 , ప్రభాతవార్త**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని మండలంలోని జాగర్లమూడి వారిపాలెంలో గురువారం జరిగిన గడప గడప కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. నవ రత్న పథకాలతో ప్రతి పేదవానికి సంక్షేమం అందించిన ఘనత జగనన్నకే దకి ్కందని, రానున్న ఎన్నికలలో మరో మారు జగనన్నను ఆశ్వీరదించాలని గడప గడపలో చైతన్య విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా ఆయా గృహాల వారికి చేకూరి లబ్దిని వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఆయన వెంట గ్రామ నాయకులు జాగర్లమూడి నాగేశ్వరరావు, మహేష్ శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు కాశిరెడ్డి, ఎంపిపి తేళ్ల నాగమ్మ, జడ్‌పిటిసి రాయని ప్రమీల, మండల పరిషత్ ఉపాధ్యక్షులు యర్రం శ్రీనివాసరావు, రాయని వెంకట సుబ్బారావు, ఖాసీం, జాగర్లమూడి నాగేశ్వరరావు, అజిత్ తేజ తదితరులు వున్నారు.

## నేడు అద్దంకి సీమ బ్రహ్మణ సంఘ కార్యవర్గ సమావేశం

**అద్దంకి , మే 11 , ప్రభాతవార్త**
స్థానిక గీతా మందిరంలో శుక్రవారం సాయంత్రం 5గంటలకు అద్దంకి సీమ బ్రహ్మణ సేవా సంఘ కార్యవర్గ సమావేశం జరుగుతుందని సంఘ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి జమ్ములమడక హనుమంతరావు, ఈదర శివ ప్రసాద్, ఇసుకపల్లి నాగరాజులు తెలిపారు. ఈ సమావేశంలో పూర్వపు అధ్యక్షులు అందరి ఆధ్వర్యంలో ఆరామ క్షేత్ర అభివృద్ధిపై చర్చించనున్నట్లు ఈ నేపద్యంలో సమావేశానికి కార్య వర్గ సభ్యులందరు తప్పని సరిగా హాజరు కావాలని వారు కోరారు.

## బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**యద్దనపూడి , మే 11 , ప్రభాతవార్త**
మండలంలోని యద్దనపూడి, వివిధ గ్రామాలలో వేంచేసియున్న షిర్డి సాయి నాధుని ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. పూజలు సందర్భంగా హరతి, సాయంత్రవేళ బాబా నామ సంకీర్తన, ఏకహం, తదితర కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఆయా ఆలయాలలో భక్తుల సౌకర్యార్ధం కమిటీ వారు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసారు.

## రాములకు చైతన్య నివాళి



**కొరిశపాడు , మే 11 , ప్రభాతవార్త**
మండలంలోని పి. గుడిపాడు గ్రామానికి చెందిన యర్రాకుల రాములు దశదిన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి అద్దంకి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య హాజరై రాముల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జంపు హరిబాబు తదితరులు వున్నారు.

## వివాహ శుభ కార్యాలలో పాల్గొన్న గొట్టిపాటి





**జె.పంగులూరు , మే 11 , ప్రభాతవార్త**
ఆరికట్ల వారిపాలెంలో గుమ్మడి బాజీ వివాహ సందర్బంగా ఎమ్మెల్యే రవికుమార్ ఆయనను ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలియజేసారు. అదే విధంగా పంగులూరులో ఆశోక్ వివాహ సందర్బంగా శుభాకాంక్షలు తెలియజేసారు. ముప్పవరం గ్రామంలో శ్రీకాంత్‌కు వివాహ సందర్బంగా ఆశీస్సులను అందజేసారు. బోప్పూడి ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో సాయి కిరణ్, లక్ష్మీల వివాహ సందర్బంగా నూతన వధువరులను ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలియజేశారు.





## 13లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోండి

**యద్దనపూడి , మే 11 , ప్రభాతవార్త**
మండల పరిధిలో మొక్కజొన్న సాగుచేసిన రైతులు వాటి అమ్మకం కొరకు 13వ తేది లోపు రైతు బరోసా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటాల్ 1962 రూపాయాలకు కొనుగోలు చేస్తున్నారని ఈపంట నమోదు తప్పని సరిగా చేయించుకోవాలని ఎ.ఒ. కుమారి తెలిపారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొట్టిపాటి





**బల్లికురవ , మే 11 , ప్రభాతవార్త**
మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పోలినేని ప్రసాదరావు కుమారి దంపతుల కుమార్తె శ్రావణి వివాహ సందర్బంగా ఆమెను ఎమ్మెల్యే గొటిపాటి రవికుమార్ ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలిపారు. కొమ్మినేనివారిపాలెంలో కొమ్మినేని రమేష్‌బాబు నూతన గృహ ప్రవేశ పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎస్ఎల్ గుడిపాడులో ఏటి ఏడుకొండలు తిరుపతమ్మ దంపతుల కుమారుడు గోపి వివాహ సందర్బంగా ఆయనను ఆశ్వీరదించి శుభాకాంక్షలు తెలిపారు.

**పరామర్శ :**
కొమ్మినేని వారిపాలెంకు చెందిన వంకాయ రామాంజనేయులు కంటి శస్త్రచికిత్స చేయించుకోగ, ఆయనను ఎమ్మెల్యే రవికుమార్ పరామర్శించారు. ఆయన వెంట మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులు వెల్లలచెరువు హనుమంతరావు, చాగంటి రాజేంద్ర, పార్టీ అధ్యక్షులు కొండేటి ఇజ్రాయిల్, తదితరులు వున్నారు.





## ఆటో, కారు ఢీ.. ఒకరు మృతి

### - శ్రీనివాసరావు మృతితో గ్రామంలో విషాదఛాయలు



**చిన్నగంజాం, మే 11, ప్రభాతవార్త**
మండలంలోని కడవకుదురు గ్రామ శివారులో కారు, ఆటో ఢీ కొని ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతిచెందగా మరో ఆరుగురికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం మండలంలోని జరిగింది. ఎస్సై కె.సురేష్ కథనం ప్రకారం మండలంలోని పూలవారిపాలెంకు చెందిన సోమిశెట్టి శ్రీనివాసరావు(47) మండలంలోని గోనసపూడి గ్రామంలో భవన నిర్మాణ పనుల నిమిత్తం వెళ్ళి పనులు ముగించుకొని ఆటోలో తోలి కూలిలతో స్వగ్రామమైన పూలవారిపాలెం వస్తున్న సమయంలో కొత్తపట్నం మండలం ఆలూరి గ్రామం నుంచి మండలంలోని చింతగుంపల గ్రామానికి వెళ్తున్న కారు కడవకుదురు రొంపేరు వెంతెన వద్ద ఆటోను ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సోమిశెట్టి శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడగా ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతిచెందాడు.



శ్రీనివాసరావుతో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలియగానే సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ పేర్కొన్నారు. మృతుడు శ్రీనివాసరావు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఉరివేసుకుని పదో తరగతి విద్యార్ధి మృతి





**జరుగుమల్లి, మే 11, ప్రభాతవార్త**
మండల పరిదిలోని కామేపల్లి గ్రామంలో బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. స్థానిక జరుగుమల్లి ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. కామేపల్లి గ్రామం ఆంధ్రకాలనీ కి చెందిన బుడంగుంట్ల సుజిత్(17) కామేపల్లిలోని జిల్లా పరిషత్ ప్రాధమిక ఉన్నత పాఠశాల నందు ఈ సంవత్సరం పదో తరగతి ఎగ్జామ్స్‌లో ఫెయిల్ అయినట్లు వారి తల్లిదండ్రులు అతనిని మందలించడంతో మనస్థాపానికి గురైన సుజిత్ ఎవరు లేని సమయంలో గురువారం ఉదయం తమ ఇంటి లోపల ఉన్న ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఉండటంతో గమనించిన చుట్టు పక్కల వారు అక్కడికి చేరుకొని అతనిని మెరుగైన వైద్యం కోసం హాస్పిటల్‌కు తరలిస్తూ ఉన్న క్రమంలో మార్గమధ్యంలో చనిపోయినట్లు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్సై తెలిపారు. విషయంతెలుసుకున్న ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చినట్లు ఎస్సై వి.వెంకటేశ్వరరావు తెలిపారు.

## యానాదులు సాగు చేసుకునే భూమిని యానాదులకే ఇవ్వాలి

### - దళిత సంఘాలు ధర్నా




**దర్శి, మే11, ప్రభాతవార్త**
యానాదులు సాగు చేసుకునే భూమిని యానాదులకే ఇవ్వాలని స్తానిక తహాశీల్దార్ కార్యాలయం ముందు రాజంపల్లి యానాదులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దళత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందనేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యానాదుల భూములు యానాదులకే ఇచ్చి, ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవలకుంట్ల గోవిందప్రసాద్, జి.ప్రేమ్‌కుమార్, కే.మార్కు, గట్టుపల్లి ప్రసాద్, గుంటూరు ఏసుదాసు, గర్నెపూడి ప్రభాకర్, బండి రామాంజనేయులు, ఏకశిరి ఆంజనేయులు బాధిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న ఉగ్ర



**హనుమంతునిపాడు, మే 11, ప్రభాతవార్త**
హనుమంతునిపాడు మండలంలోని వాలిచర్లలో సైకం వెంకటేశ్వరరెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మద్దిశెట్టి రవీంద్ర



**తాళ్లూరు, మే 11, ప్రభాతవార్త**
మండలంలోని లక్కవరం గ్రామానికి చెందిన రాష్ట్ర నాయకులు లోకిరెడ్డి నరసింహారెడ్డి కుమార్తె శ్రావ్యరెడ్డి వివాహ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా మండల వైకాపా ఇన్‌ఛార్జి మద్దిశెట్టి రవీంద్ర పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వైకాపా సీనియర్ నాయకులు తూము వెంకట సుబ్బారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెల్ట్ కేసు నిందితుడికి జైలు శిక్ష

**దర్శి, మే11,ప్రభాతవార్త**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అనధికారికంగా మద్యం విక్రయాలకు పాల్పడుతున్న సెబ్ పోలీసులకు పట్టుబడ్డ నిందితుడికి గురువారం దర్శి జేఎఫ్‌సీఎం న్యాయమూర్తి జైలు శిక్ష విధించారు. దర్శి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన గుర్రపుశాల నరసింహారావుకు ఈ మేరకు ఆరు నెలలు జైలు శిక్ష, రూ.2లక్షలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. నిందితుడు అనధికారిక మద్యం అమ్మకాలు చేస్తూ మద్యం సీసాలతో తమకు పట్టుబడగా అతనిని న్యాయస్థానంలో హాజరుపరిచామని, నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి శిక్షను ఖరారు చేశారని దర్శి సెబ్ ఇన్‌స్పెక్టర్ బి.సుందరరామయ్య తెలిపారు.

# నేటి నుండి రాయితీపై పచ్చిరొట్ట ఎరువులు అందజేత

**ముండ్లమూరు, మే 11, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని అన్ని ఆర్‌బీకేలలో నేటి నుంచి పచ్చిరొట్ట ఎరువులు 50శాతం రాయితీపై అందుబాటులో ఉంటాయని వ్యవసాయాధికారి మేరమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులు జీలుగు, జనుము, పిల్లి పెసరలను రాయితీపై అందజేయనున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్‌తో రైతు భరోసా కేంద్రంలో సంప్రదించుకోవాలని తెలిపారు. జీలుగు రూ.99, జనుము రూ.42లు, పిల్లి పెసర రూ.102లకు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.

# సీపీఎం కార్యాలయం ముట్టడికి వెళ్లవద్దంటూ పోలీసులు ముందస్తు అరెస్టు

## - నిర్భంధాలతో రైతు ఉద్యమాలను ఆపలేరు

**ముండ్లమూరు, మే 11, ప్రభాతవార్త**



రైతుల సమస్యలపై ఈనెల 12న సీఎం కార్యాలయం ముట్టడికి వెళ్ళవద్దంటూ సీపీఎం దర్శి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావుకు గురువారం వారి ఇంటికి వచ్చి ముందస్తు అరెస్టు నోటీసులు పోలీసులు అందజేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ముందస్తు అరెస్టు నోటీసులు ఇవ్వడం అన్యాయం అని తెలిపారు. సీపీఎం పార్టీ ప్రజా సంఘాలు సీఎం కార్యాలయం ముట్టడికి పిలుపు ఇవ్వడంతో దెబ్బతున్న వినిపించుకోకుండా పోలీసులు నోటీసులు ఇచ్చి ఇబ్బందులకు గురి చేయడం తగదని ఆయన తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఉద్యమాలకు బయపడుతుందని, సమస్యలపై ఇంటి నుంచి బయటకు కదలనీయకుండా పోలీసులను వినియోగించడం ముఖ్యమంత్రి దివాళా కోరుతనానికి నిదర్శనం అని విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా బయటపెట్టి ఎంత కాలం పరిపాలన చేస్తారని అన్నారు.

# వైయస్సార్, బీఎస్సార్ క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత

## - అతిధులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి

**దర్శి, మే 11, ప్రభాతవార్త**




దర్శి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో వైఎస్సార్, బీఎస్సార్ మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు గురువారం విజేతలకు బహుమతులను జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ముందుగా దివంగత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డిల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరక్టర్ ఎస్‌ఎం భాషా, నాయకులు సోము దుర్గారెడ్డి, బంకా నాగిరెడ్డి, కేసరి రాంభూపాల్‌రెడ్డి, మేడగం మోహన్‌రెడ్డి, పానెం కృష్ణారెడ్డి, వెన్నపూస బాపిరెడ్డి, కొల్లా ఉదయ్‌భాస్కర్, కుందురు నరసింహారెడ్డి, చింతలపూడి శ్రీనివాస్‌రెడ్డి, మేడగం రమణారెడ్డి, కర్ణ విజయభాస్కర్‌రెడ్డి, బండి గపాల్‌రెడ్డి, బవనం కొండారెడ్డి, సద్ది పుల్లారెడ్డి, చంద్రగిరి గురవారెడ్డి, మేకల వెంకటేశ్వరరెడ్డి, మేకల కృష్ణారెడ్డి, దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, ఎర్రమల మధుసూదన్‌రెడ్డి, ఇరుగుల శ్రీనివాసరెడ్డి, సందిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, భవనం మురళీకృష్ణారెడ్డి, రాచపూడి భాస్కరరావు, పాణ్యం మజ్నువలి తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాఛార్జి షీట్ ద్వారా వినతులు స్వీకరణ

**కొనకనమిట్ల, మే 11, ప్రభాతవార్త**



బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా ఛార్జి షీట్ కార్యక్రమాన్ని కొనకనమిట్ల బస్టాండ్ కూడలిలో గురువారం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పిలుపు మేరకు జిల్లా బీజేపీ అధ్యక్షులు బీవీ శివారెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి అన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై అర్జీలు స్వీకరించడం జరిగిందని, మండలంలో ఎక్కువగా భూ ఆక్రమణలు ఉన్నట్లు తమకు ఫిర్యాదులు ఈ ప్రజాఛార్జి షీట్ కార్యక్రమంలో అందాయని అన్నారు. ఇంటింటికి కుళాయిలు నిరూపయోగంగా ఉన్నాయని, మురుగు కాలువలు, రోడ్లు సరిగ్గా లేవని పలువురు విన్నవించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కిలారి శ్రీనివాసరావు, నాయకులు చెరుకూరి శ్రీనివాసులు, జోగిరెడ్డి అమర్నాథ్‌రెడ్డి, కేవీఆర్, వై.ప్రసన్నాంజనేయులు, ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరించిన వనతులపై తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌కు బీజేపీ ఆధ్వర్యంలో సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

# పుస్తకపఠనంతో విద్యార్థులకు మరింత విజ్ఞానం

**ఒంగోలు కల్చరల్, మే 11, ప్రభాతవార్త**

ప్రకాశం జిల్లా గ్రంధాలయసంస్థ జిల్లా కేంద్ర గ్రంధాలయం ఒంగోలు సంచాలకులు పౌర గ్రంధాలయ శాఖ మంగళగిరి వారి ఉత్తర్వులు మేరకు ప్రకాశం జిల్లాగ్రంధాలయ సంస్థ చైర్మన్ రాచగొర్ల వెంకట సుశీల పిచ్చయ్య యాదవ్, కార్యదర్శి ఆదిలక్ష్మి వారి పర్యవేక్షణ జరుగుచున్న వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా గురువారం నాల్గో రోజు జిల్లా కేంద్ర గ్రంధాలయంలో విద్యార్థినీ, విద్యార్థులచే పుస్తక పఠనం స్టోరీటెల్లింగ్ కథలు చదివించడం కథలు చెప్పించడం జరిగింది. వి.ప్రసాద్ స్పోకెన్ ఇంగ్లీష్ గ్రామర్‌ను విద్యార్థులకు బోధించడం జరిగింది. జనవిజ్ఞాన వేదిక సభ్యులు డి.ప్రసాద్ విద్యార్థులకు సుమతి శతకం వేమన పద్యాలు జానపద గేయాలు పాడించడం కర్పూరంతో మ్యాజిక్ తదితర వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది. టి.రవీంద్రచిత్రలేఖనంనందు పక్షులు,పువ్వులు మొదలగు చిత్రాలు గీయడం నేర్పించడమైంది. ఈ సందర్భంగా ఉపగ్రంధపాలకురాలు మాట్లాడుతూ పుస్తక పఠనంతో విద్యార్థులకు మరింత పరిజ్ఞానం లభిస్తుందని, పుస్తకాలుప్రపంచ జ్ఞానాన్ని అందిస్తాయని ఖాళీ సమయాల్లో గ్రంధాలయంలోని పుస్తకాలు చదివి విజ్ఞానవంతులు కావాలని ఆమె తెలిపారు. వేసవి శిక్షణ శిబిరంలో సుమారు 110మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కాట్రగుంట పరిధిలోని పశువుల మేత భూములను ఆక్రమదారుల నుండి కాపాడండి

## - రెవిన్యూ అధికారుల సహాయంతో 60 ఎకరాల భూమిని కొందరు ఆన్‌లైన్ చేయించుకున్నారు

## - ఈ వ్యవహారాన్ని 2020లో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళినా నేటికీ ఫలితం శూన్యం

## - ప్రజలను తప్పుద్రోవ పట్టించుకొనేందుకే పూర్వికుల ఆస్థని నాయకులు డ్రామాలాడుతున్నారు

## - న్యాయం జరగకుంటే భవిష్యత్తులో పోరాటం ఆగే ప్రసక్తే లేదు

**పొదిలిటౌన్,ప్రభాతవార్త**



కొనకనమిట్ల మండలం కాట్రగుంట పంచాయతీ పరిధిలోని పశువుల మేత భూములను ఆక్రమదారుల బారినుండి కాపాడాలని రాజుల రామిరెడ్డి కోరారు. గురువారం స్థానిక విశ్వనాధపురంలోని మురగన్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పంచాయతీ పరిధిలో సుమారు 60 ఎకరాల పశువుల మేత భూమిని కొంత మంది రెవిన్యూ అధికారుల సహాయంతో 43.15 ఎకరాలభూమిని ఆన్‌లైన్ చేయించుకున్నారన్నారు.ఆ భూమిని 1బి పేర వ్యక్తుల పేర్ల మీద ఉన్న ఖాతా నెంబర్లలో వారి పేర్లనుకొట్టివేసి,వాటి ఫొటోల స్థానంలో వేరొకరి ఫొటోలు అంటించి తహసిల్దార్ సంతకం లేకుండా ఆన్‌లైన్ చేయించుకున్నారని చెప్పారు.ఇది తప్పుడు నివేదికని అప్పటి తహసిల్దార్ ఆర్డీవోకు నివేదికను కూడా సమర్పించారన్నారు.అనంతరం ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్,మార్కాపురం శాసన సభ్యులు కేపి నాగార్జునరెడ్డి దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినా నేటికీ ఫలితం లేదన్నారు.ఈ వ్యవహారంలో అధికారులు,నాయకులు కూడా అలసత్వం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొందరు నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు పూర్వికుల ఆస్తి అని చెబుతుండడం సమంజసం కాదని ఆయన హితవు పలికారు.నాయకులు ప్రజలకు మేలు చేయాలే తప్ప ఇటువంటి వాటిని ప్రోత్సహించకూడదన్నారు.ఈ విషయంలో తాము తప్పు చేస్తే గ్రామస్థులందరూ శనివారం ఉదయం 10.30లకు వెలుగొండ వెంకటేశ్వరస్వామి ఆలయం వద్దకు వచ్చి ఆ భూమి పశువుల మేత భూమి అని దీపం వెలిగిస్తామని,కాదని వారించే దమ్ము ధైర్యం ఉన్న వారు దీపాన్ని ఆర్పి వేయాలని విమర్శించారు.ఇక్కడ జరుగుతున్న విషయాన్ని తాము త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళతామని చెప్పారు.తమ గ్రామ ప్రజలకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.అలాగే మండల కేంద్రమైన కొనకనమిట్లలో దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా నాయకులు,అధికారులు స్పందించి పశువుల మేత బీడు వ్యవహారంలో తమ గ్రామస్థులకు న్యాయం చేయాలని కోరారు.సమావేశంలో మోర వెంకటరెడ్డి,గొల్లా రామయ్య,కొలగాని వెలుగొండయ్య,యరగొర్ల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపతినగర్ ఎస్టీ ప్రజల సమస్యలను

## అడిగి తెలుసుకున్న బిజేపి నాయకులు



**పొదిలిటౌన్,ప్రభాతవార్త**

పట్టణ శివారు ప్రాంతంలోని శ్రీపతినగర్‌లో నివశిస్తున్న ఎస్టీ ప్రజల సమస్యలను బిజేపి నాయకులు అడిగి తెలుసుకున్నారు.గురువారం భారతీయ జనతాపార్టీ ప్రజాభియోగ చార్జిషీట్ కార్యక్రమంలో భాగంగా బిజేపి నాయకులు స్థానిక శ్రీపతినగర్‌లో ఇంటింటికి తిరిగి వారి ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు.తాము సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,తమ కాలనీలో కనీసం వీధిలైట్లు కూడా ఏర్పాటు చేయక పోవడంతోరాత్రి వేళల్లో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.అలాగే త్రాగు నీరు,రోడ్డు,డ్రైనేజి వంటి పలు సమస్యలతో అల్లాడి పోతున్నామని నాయకుల దృష్టికి తీసుకెళ్ళారు.కాలనీలో అంగన్‌వాడీ పాఠశాల లేకపోవడంతో తమ పిల్లలు విద్యకు దూరం కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కూడా తమకు అందడం లేదని వివరించారు.ఆయా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని శ్రీపతినగర్ వాసులకు బిజేపి నాయకులు హామీనిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మాకినేని అమరసింహ,మార్కాపురం నియోజకవర్గ బిజేపి అసెంబ్లీ ఇన్చఆర్జి పివి కృష్ణారావు,పట్టణ అధ్యక్షులుపందిటి మురళి,బిజేవైఎం మండల అధ్యక్షులు పెమ్మని లక్ష్మినారాయణ, వాసు,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తా

## - ఆర్‌డబ్ల్యూఎస్ ఇఇగా నూతన బాధ్యతలు చేపట్టిన మర్ధన్‌ఆలి

**పొదిలి,ప్రభాతవార్త**



వేసవిని దృష్టిలో ఉంచుకొని మండలంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఇన్‌చార్జి ఇఇగా బాధ్యతలు చేపట్టి షేక్ మర్ధన్ ఆలీ పేర్కొన్నారు.ప్రస్థుతం ఇప్పటి వరకు ఇఇగా బాధ్యతలు చేపట్టిన విశ్వనాధ్‌రెడ్డి అనారోగ్యంతో 3 నెలలు సెలవుపై వెళ్ళారు.దీంతో ఒ ంగోలు ఎస్‌ఇగా బాధ్యతలు చేపడుతున్న మర్ధన్‌ఆలి గురువారం సాయంత్రం పొదిలి ఇన్‌చార్జి ఇఇగా బాధ్యతలు చేపట్టారు. ఇన్‌చార్జి ఇఇగా బాధ్యతలు చేపట్టిన మర్ధన్‌ఆలిని ఆర్‌డబ్ల్యూఎస్ సూపరిటెండెంట్ ఎస్‌ఆర్ జిలానీతో పాటు అధికారులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇఇగా నూతన బాధ్యతలు చేపట్టిన మర్ధన్‌ఆలి విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో నెలకొన్న త్రాగునీటి సమస్యపై తాను ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.మండలంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య ఉన్నా నేరుగా తనదృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీనిచ్చారు.

# పొదిలి పోలీసుస్టేషన్‌ను పరిశీలించిన డివైఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి

**పొదిలి.ప్రభాతవార్త**



దర్శి డివైఎస్పీగా నూతన బాధ్యతలు చేపట్టిన అశోక్‌వర్ధన్‌రెడ్డి గురువారం పొదిలి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్ మల్లికార్జునను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని శాంతిభద్రతల విషయాల గురించి ఆయన ఆరా తీశారు. శాంతిభద్రలపై ప్రత్యేక దృష్టి సారించాలని డివైఎస్పీ ఆదేశించారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అమీర్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# లోకోస్ యాప్‌పై సంఘ సహాయకులకు శిక్షణా తరగతులు



**తర్లుపాడు, మే 11, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తర్లుపాడు లోని స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో గురువారం ఏపీఎండీ పిచ్చయ్యఆధ్వర్యంలో లోకోస్ యాప్‌పై గ్రామ సంఘ సహాయకులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఏపీఎండీ పిచ్చయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మహిళా సంఘాల యొక్క సభ్యురాలు సమాచారం, గ్రూపుల సమాచారం, గ్రామ సంఘాల యొక్క సమాచారాలు అనగా దేశమంతా ఈ లోకోస్ యాప్ ద్వారా ఒకే విధంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. లోకోస్ యాప్ ద్వారా సంఘ సభ్యుల యొక్క సమాచారాన్ని ప్రతి నెంబరుకు ఒక ఐడీ క్రియేట్ చేసి జాతీయ స్థాయిలో మహిళా సంఘాల యొక్క వివరాలన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలు తప్పనిసరిగా ఈ సర్వే నిర్వహించ బడుతుందన్నారు. అందువలనే మండలంలోని అందరూ గ్రామ సంఘ వీఓలకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎండీ పిచ్చయ్యతో పాటు సీసీలు సాయి, శ్రీనివాసులు, పరిశీలకులు ఎల్‌సీ నాగభూషణం, శిక్షణ పొందిన వీఓలు షేక్ కరష్మా, నూనె సుధారాణిలు, అకౌంటెంట్, శ్రీదేవి, మండల పరిధిలోని వీఓఏలు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండెల్లో బూచేపల్లి సుబ్బారెడ్డి చెరగని ముద్ర

## - మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి

**తాళ్లూరు, మే 11, ప్రభాతవార్త**



పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన గొప్ప వ్యక్తి దివంగత నేత, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి అని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, మాజీ ఎంపీపీ పోశం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం చీమకుర్తి- దర్శి ప్రధాన రహదారిలోని బూచేపల్లి కమలాకరరెడ్డి పార్కులోని బూచేపల్లి సుబ్బారెడ్డి ఘాట్ వద్ద ఆయన నాల్గో వర్ధంతి సందర్భంగా ఘాట్ వద్ద పూలమాలవేసి నివాళ్లులర్పించారు. పోశం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బూచేపల్లి సుబ్బారెడ్డి పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న చిరస్మరణీయుడని అన్నారు. సుబ్బారెడ్డి రాజకీయాల్లోకి రాక ముందు నుంచే స్థానిక ప్రజలకు అనేక సేవా కార్యక్రమాల ద్వారా ఆదుకున్నారని గుర్తు చేశారు. సుబ్బారెడ్డి లేని లోటు తీర్చలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దర్శి మాజీ ఏఎంసీ డైరక్టర్ గుజ్జుల యోగిరెడ్డి, మన్నేపల్లి మాజీ సొసైటీ డైరక్టర్ వైకాపానాయకులు గువ్వల వెంకట శ్రీనివాసులురెడ్డి, జిల్లా పార్లమెంట్ యూత్ ప్రధాన కార్యదర్శి జక్కల రామకృష్ణ, నాయకులు మేకల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళలు ఆర్ధికశక్తిగా ఎదగాలి - ఏపీఎం దేవరాజు

**తాళ్లూరు, మే 11, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం పొదుపు మహిళల కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రతి మహిళ ఆర్థిక శక్తిగా ఎదగాలని వైఎస్సార్‌కేపీ ఏపీఎం దేవరాజు అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గురువారం ప్రభుత్వం నూతనంగా రూపొందించిన లోకోస్ యాప్‌పై మండలంలోని వీఓఏలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం దేవరాజు, ట్రైనీలు మాట్లాడుతూ పొదుపు మహిళలు తీసుకున్న రుణాలు, చెల్లింపులు ఇకపై యాప్ ద్వారా నేరుగా చూసుకునే అవకాశం ఉంటుందన్నారు. మండలంలోని 1159 గ్రూపులకు చెందిన అన్ని వివరాలను త్వరలో వీఓఏలు లోకోస్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించి లోకోస్ యాప్‌లో ప్రతి సభ్యురాలు, ప్రతి గ్రూపు ప్రతి గ్రామ సంఘం సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపరచాలని పేర్కొన్నారు. గ్రూపులోని 10 మంది సభ్యుల సమగ్ర సమాచారం తప్పులు లేకుండా ఉన్నది ఉన్నట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. యాప్‌లో సభ్యుల సమాచారం నమోదు సమయంలో ఆధార్ కార్డు, వ్యక్తిగత బ్యాంకు ఖాతా, సంఘం లావాదేవీలు, సభ్యుల నుంచి తీసుకుని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు కోటేశ్వరమ్మ, సూచంద్ర, విజయలక్ష్మి, అనురాధ, వీఓఏలు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**వెలిగండ్ల, మే 11,ప్రభాతవార్త**



మండలంలోని ఇమ్మడిచెరువు లో మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శ్రీగణపతి దత్తాత్రేయ సహిత శ్రీ షిర్డీ సాయినాధుని నూతన మందిర యంత్ర విగ్రహ శిఖ ప్రతిష్ఠా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందు ఆలయంలో సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు ముక్కు కాశిరెడ్డి దంపతులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ప్రత్యేక ఆశీర్వచనాలు వేద పండితులతో ఆయనకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రామన్న తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, సుబ్రహ్మణ్యం, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న

## రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు



**వెలిగండ్ల, మే 11, ప్రభాతవార్త**

వెలిగండ్ల మండలం ఇమ్మడిచెరువులో మాజీ మంత్రి వర్యులు ముక్కు కాశిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో శ్రీ గణపతి దత్తాత్రేయ సహిత శ్రీ షిర్డీ సాయి నాధుని నూతన మందిర యంత్ర విగ్రహ శిఖర ప్రతిష్ట మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందు ఆలయంలో సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు ముక్కు కాశిరెడ్డి దంపతులు రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డిని శాలువాతో సత్కరించిప్రత్యేక ఆశీర్వచనాలు వేద పండితులతో ఆయనకు అందించారు. ఈ సందర్భంగా రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ముక్కు కాశిరెడ్డి పుణ్య దంపతులు భగవంతుని సేవలో తరిస్తున్నారని వారిసేవలు నియోజకవర్గ ప్రజలకు ఆశీర్వాదకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, కేటీఆర్ విద్యా సంస్థల అదినేత కేటీఆర్, వెలిగండ్ల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, దుర్గపల్లి సర్పంచ్ రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు మూలే గోపాల్‌రెడ్డి, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల గురించి బిజెపి పార్టీ పోరాడుతుంది

**కొత్తపట్నం, మే 11,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కొత్తపట్నంలో మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు నాడారు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు శివారెడ్డి పిలుపు మేరకు ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ ఆదేశాల ప్రకారం ప్రజా చార్జీషీటు కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో మండలంలోని స్థానిక సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ప్రజల ఇబ్బందులుపడుతున్న అనేక సమస్యల గురించి బిజెపి పార్టీ పోరాడుతుందని మండల అధ్యక్షులు అన్నారు. ఈ సమస్యలపై చార్జీషీటు దాఖలు చేయడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు శివారెడ్డి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లరి రామయ్య,మండల ప్రధాన కార్యదర్శి చిన్ని రాములు,బిజెపి నాయకులు ,ప్రజలు పాల్గొన్నారు.

# రైతుగ్రూపులకు రాయితీపై ట్రాక్టర్లు పంపిణీ

**కొత్తపట్నం, మే 11,ప్రభాతవార్త**



మండల కేంద్ర పరిధిలోని మడనూరు,ఈతముక్కల గ్రామాలలో రైతు గ్రూపులకు రాయితీపై ట్రాక్టర్లు పంపిణీ చేయడం జరిగింది . ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.2 లక్షలు ప్రభుత్వ రాయితీ కాగా మిగిలిన మొత్తం రూ.7 లక్షల 18 వేల 800 లు ,రైతు వాటా రూ.3 లక్షల 57 వేల 400లు పిడిసిసి బ్యాంకు ఒంగోలు వారు బ్యాంకు రుణంగా ఒక్కొక్క గ్రూపుకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ ఛైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి చేతుల మీదుగా గ్రూపులకు ట్రాక్టర్లు అందించారు. అదే విధంగా ట్రాక్టర్లను పిడిసిసి బ్యాంకు మేనేజర్ ఎస్.కె.బాషా ,పీల్డ్ ఆఫీసర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి , గ్రామ వ్యవసాయ సహాయకులు అనీల్,గోపి గ్రూపు సభ్యులు పాల్గొనా న్నరు.

# ముమ్మరంగా విద్యుత్ తనిఖీలు

**సంతనూతలపాడు, మే 11, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలంలో గురువారం విద్యుత్ శాఖ అధికారులు, విజిలెన్స్, సిబ్బంది ఆధ్వర్యంలో ముమ్మరంగా విద్యుత్ తనిఖీలు చేపట్టారు. మండలంలో 33బృందాలు ఈ విద్యుత్ మీటర్లను గ్రామాల వారీగా తనిఖీ చేశారు.ముఖ్యంగా సంతనూతలపాడు మండలం లో దీనికి సంబంధించి రూ.8.76లక్షలు అపరాధ రుసుమును విధించారు. అదనపు లోడ్‌కు సంబంధించి 204కేసులు నమోదు చేసి రూ.8.07లక్షలను అపరాధ రుసుమును విధించారు. మాలప్రాక్టీస్‌కు సంబంధించి తొమ్మిది కేసులు నమోదు చేసి 24వేలు రుసుము విధించారు. విద్యుత్ చౌర్యానికి సంబంధించి ఒక కేసు నమోదు చేసి రూ.40వేలు పెనాల్టీ విధించారు. పీఓఈ కింద ఒక కేసు నమోదు చేసి రూ.5వేలు అపరాధ రుసుము విధించారు. మండలంలో దీనికి సంబంధించి 2434 విద్యుత్ మీటర్లను ఈ బృందం తనిఖీలు చేశారు. ఈ దాడుల్లో ఒంగోలు డివిజన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు పి.శ్రీనివాసులు, డీపీఈ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు తోట శ్రీనవాసరావు, డీపీఈ ఏడీఈ శ్రీనివాసరావు, ట్రాన్స్‌కో ఒంగోలు ఏడీఈ జి.వినయ్‌కుమార్‌రెడ్డి, మండల ఇన్‌ఛార్జి ట్రాన్స్‌కో ఏఈ టి.సంతోష్‌కుమార్, మండల ట్రాన్స్‌కో జేఈ పూర్ణిమ ప్రియదర్శిణి, ఒంగోలు డివిజన్ పరిధిలోని ఏఈలు విద్యుత్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి

కనిగిరి, మే 11, ప్రభాతవార్త



సీఎస్‌పురం మండలంలోని శీలంవారిపాలెం గ్రామానికిచెందిన రాధా కృష్ణ కుమారుడు అజయ్, జ్యోతికల వివాహ వేడుక గురువారం హైదర బాద్‌లోని ఎస్‌వీఎం గ్రాండ్ ఎలైట్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే, కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబురావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాష్‌రావు, కదిరి బాబురావు విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థ సారది వరుకుంటపాడు మాజీ ఎంపీపీ సుంకరి వెంకటాద్రి, కేవీఎన్ఎల్ +2 కళాశాల చైర్మన్ ఇరగని చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## బాబా దేవస్థానంలో ప్రత్యేక పూజలు

కనిగిరి, మే 11, ప్రభాతవార్త



కనిగిరి శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానంలో గురువారం ఉదయం పూజ గురు దేవులు శ్రీరాం రతన్ బాలాజీ దివ్య ఆశీస్సులతో శ్రీ విశుద్దానంత భారతి మాతాజీ శ్రీషిర్డీ సాయి సచ్చరిత్ర సప్తసప్తాహ పారాయణ అఖండ జ్యోతి ప్రజ్వల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 49 రోజులు బాబా ఆలయంలో శ్రీ సాయి సచ్చరిత్రను భక్తులు పారాయణం చేయాలని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తమ సంచిత కర్మల నుంచి విముక్తి పొందుతారని, మీ సమస్యల పరిష్కారం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా శ్రీ పచ్చవ మాధవరావు శాంతి దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, కేటీఆర్ టెక్నోస్కూల్ అధినేత కందుకూరు తిరుపతిరెడ్డి, బాబా ఆలయ అధ్యక్షులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఏసీ చెంచులు, టంగుటూరు గోవిందరావు, ఇస్కాన్ మెంబరుగుత్తి శ్రీధర్, కే.వెంకటస్వామిలు పాల్గొన్నారు. మాతాజీ అనుగ్రహ భాషను అనంతరం అందరికి ఆశీర్వచనములు చేసి ప్రసాదం అందజేశారు.

## కాశీ విశ్వనాధస్వామి ఆలయ వేడుకలు ఎండోమెంట్ అధికారి పర్యవేక్షణలో జరగాలి


కనిగిరి రూరల్, మే11, ప్రభాతవార్త



చీర్లదిన్నె గ్రామంలో వేంచేసి ఉన్న అన్నపూర్ణ సమేతా శ్రీ కాశీ విశ్వనాధ స్వామి ఆలయ వేడుకలు ఎండోమెంట్ అధికారి నాగమయ్య పర్యవేక్షణలో జరగాలని డిపార్టుమెంట్ ఆదేశాలు జారీ చేసి ఉంది. కానీ అందుకు వ్యతిరేకంగా ఉత్సవాలకు సంబంధించి ఆలయ పూజలు జరగడం ఆనవాయితీగా మారింది. 30సంవత్సరాల క్రితం చీర్లదిన్నె కాశీవిశ్వనాధస్వామి ఆలయం ఎండోమెంట్ విభాగంలో కలపడం జరిగింది. పేరుకుమాత్రం ఎండోమెంట్‌లో కలవడమే కాని ఈనాటి వరకు జరిగే ఆలయ కార్యక్రమాల్లో గ్రామస్తులు మాత్రమే నిర్వహిస్తున్నారు గాని ఎండోమెంట్ అధికారి ఆ సమయానికి లేకపోవడం గమనార్హం. 2007లో విశ్వనాధస్వామి ఆలయం ధ్వజస్తంభ ప్రతిష్ట జరిగింది. ఆ ప్రతిష్ఠకు సంబంధించి నూతన పంచలోహ విగ్రహాలు ఆ గ్రామానికి చెందిన కదిరి వెంకట నారాయణ సమర్పించడం జరిగింది. ప్రతి సంవత్సరం జరిగే కాశీ విశ్వనాధ స్వామి కళ్యాణోత్సవానికి నారాయణ దంపతులు చేతుల మీదుగా స్వామివారి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది. బుధవారం జరిగిన నవగ్రహ ప్రతిష్ట కళ్యాణోత్సవానికి సంబంధించి ముందుగా గ్రామస్తులు కేవీ నారాయణ దంపతులను కూర్చోవడానికి వీలు లేదని తీర్మాణం చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న నారాయణ ఎండో మెంట్ అధికారి దృష్టికి తీసుకెళ్ళగా యధావిధిగా నారాయణ దంపతుల ద్వారానే కళ్యాణం జరగాలని, విగ్రహ దాతను కాదనకూడదని గ్రామస్తులకు ఎండోమెంట్ అధికారి ఫోన్ ద్వారా తెలియజేయగా వ్యవహారం సర్దుమనిగింది. ప్రతి సంవత్సరం ఎండోమెంట్ అధికారి ద్వారా ఉత్సవాలు జరపడం మంచిదని గ్రామంలో పలువురు అభిప్రాయం.

## వివాహ వేడుకల్లో రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్

కనిగిరి రూరల్, మే 11, ప్రభాతవార్త



పొతకమూరి వారి వివాహ వేడుకల్లో రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి హాజరయ్యారు. గురువారం పొతకమూరి ప్రముఖ వైద్యులు వెంకట నారాయణ వారి కుమారుడు వెంకట రామకృష్ణ, త్వేసశ్రీల వివాహం కనిగిరిలో అంగరంగ వైభవంగా వేదమంత్రోచ్ఛరణతో వివాహ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ వివాహానికి రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొని వధూవరులను నిండునూరేళ్లు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో నిత్యం కళకళలాడుతూ ఉండాలని ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో జర్నలిస్టు సత్యంరెడ్డి, డాక్టర్ గురుబ్రహ్మం ఉన్నారు.

## తూము వారి వివాహ కార్యక్రమంలో చింతలచెరువు

కనిగిరి, మే 11, ప్రభాతవార్త

మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో తూమువారి వివాహ కార్యక్రమంలో పాల్గొన్న రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మిరెడ్డిపల్లి సర్పంచ్ లోకిరెడ్డి అంకిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బ్రహ్మారెడ్డి, సీతారాంపురం సర్పంచ్ రవీంద్రారెడ్డి, వైసీపీ నాయకులు మూలే గోపాల్‌రెడ్డి, సంగు వెంకటేశ్వరరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.



## చలివేంద్రం ప్రారంభించిన డాక్టర్ తాడివలస

చీరాల టౌన్, మే 11, ప్రభాతవార్త



ఈపురుపాలెం పంచాయతీ సిండికేట్ కాలనీ బైపాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిండికేట్ కాలనీ యూత్ బూదాటి వెంకట కళ్యాణ్ జయంతి పురష్కరించుకుని చలివేంద్రం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని బాటసారిలకు దాహాన్ని తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అదే విధంగా దాత లసహకారంతో ఈ రోజు మజ్జిగ పంపిణీ చేయడం హర్షణీయమని అన్నారు. ప్రజా సేవలో ప్రజలందరూ కలిసి రావాలని సిండికేట్ కాలనీ యూత్ చేసే కార్యక్రమాల్ని ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూదాటి నాగమల్లేశ్వరరావు, వెంకట్ కుమార్, రుద్ర శ్రీనివాస్, నాగమల్లి అరవింద్, రాజేష్, అర్జున్, సాయి, తేజ, కాలనీ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు పరిశీలించిన వైసీపీ ఇన్‌ఛార్జి కరణం

చీరాల టౌన్, మే 11, ప్రభాతవార్త



వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ ప్రసాద్ నగర్‌లో ఆంజనేయ స్వామి గుడికి వెళ్లే రోడ్డుని చీరాల వైసీపీ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల హనుమాన్ జయంతి ఉన్నందున భక్తుల సౌకర్యార్ధం గుడి కమిటీ వారు రోడ్లు నిర్మాణం చేపట్టాలని అర్జీ ఇవ్వడంతో గురువారం పరిశీలించడం జరిగిందని రోడ్డు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాడివలస దేవరాజు, సంగు రాజశేఖర్‌రెడ్డి, ఆంజనేయస్వామి కమిటీ సభ్యులు దండే మునలారెడ్డి, నక్కల శ్రీనివాస్, వీసా రత్తయ్య, వీసా శంకర్, వడ్లమూడి కోటేశ్వరరావు, బూదాటి వెంకటేశ్వర్లు, ప్రసాద్, నగరం యువత పాల్గొన్నారు.

## వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కరణం

చీరాల టౌన్, మే 11, ప్రభాతవార్త



చీరాల మున్సిపాలటీ పరిధిలోని ఏడో వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ఎలక్ట్రికల్ లైన్స్, సిమెంటు రోడ్ల నిర్మాణాన్ని అధికారు సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆయన అధికారులకు సూచించారు. వార్డు ప్రజలు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ శ్యామ్, లైన్‌మెన్, కాంట్రాక్టర్ జోషి, వార్డు నాయకులు పేర్లి నాని, యాతం మేరిబాబు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోకోస్ యాప్‌పై వీఓఏలకు శిక్షణా తరగతులు

నాగులుప్పలపాడు, మే 11, ప్రభాతవార్త



మండల కేంద్రమైన నాగులుప్పలపాడు స్థానిక వెలుగు కార్యాలయ ఆవరణలో గురువారం ఏపీఎం రవికుమార్ అధ్యక్షతన లోకోస్ యాప్‌పై గ్రామ సంఘ సహాయకులకు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పాల్గొన్న ఏసీ ఎం.విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మహిళా సంఘాల యొక్క సభ్యురాలు సమాచారం, గ్రూపుల సమాచారం, గ్రామ సంఘాల యొక్క సమాచారాలు అనగా దేశమంతా ఈ లోకోస్ యాప్ ద్వారా ఒకే విధంగా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. లోకోస్ యాప్ ద్వారా సంఘ సభ్యుల యొక్క సమాచారాన్ని ప్రతి నెంబరుకు ఒక ఐడీ క్రియేట్ చేసి జాతీయ స్థాయిలో మహిళా సంఘాల యొక్క వివరాలన్ని ఆన్‌లైన్‌లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలు తప్పనిసరిగా ఈ సర్వే నిర్వహించబడుతుందన్నారు. అందువలనే మండలంలోని అందరూ గ్రామ సంఘ వీఓలకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐబీఏపీఎం శ్రీనవాస్, సీసీలు, వీఓఏలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న రాష్ట్రరెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు

కనిగిరి, మే 11, ప్రభాతవార్త



కనిగిరిలో మాజీ ఎంపీపీ దంతులూరి ప్రకాశం మనువరాలు ప్రియాంక పుష్పాలంకరణ వేడుకలో రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వైసీపీ నాయకులు మూలే గోపాల్‌రెడ్డి, సీతారాంపురం సర్పంచ్ రవీంద్రారెడ్డి, శివారెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బుర్రా



కనిగిరి మండలం చాకిరాల పంచాయతీలో వైసీపీ నాయకులు దంతులూరి కరుణాకర్ వారి కుమార్తె పుష్పాలంకరణ వేడుకలో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యులు బుర్రా మధుసూదన్‌యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫూర్, మండల నాయకులు పాల్గొన్నారు.

### వేడుకలో పాల్గొన్న వైసీపీ నాయకులు

కనిగిరి మండల ఎంపీపీ దంతులూరి ప్రకాశం మనువరాలి పెష్పాలంకరణ వేడుకకు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గుడిపాడు సర్పంచ్ నాగేందర్‌రెడ్డి, వైసీపీ నాయకులు పచ్చ వెంకట సుబ్బయ్య, రమేష్‌రెడ్డి, మోహన్‌రావు రఘురాంరెడ్డి ఈ కార్యక్రమానికి రావడం జరిగింది.

## నేడే బాలినేని, సచీదేవిల 39వ వివాహ వార్షికోత్సవం

### - శుభాకాంక్షలు తెలిపిన దారపనేని, జిల్లా వాసులు

పామూరు రూరల్, మే 11, ప్రభాతవార్త



జిల్లా సీనియర్ వైసీపీ నాయకులు, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ధర్మపత్ని సచిదేవిల వివాహ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని బాలినేని నివాసంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, ప్రకాశం జిల్లా కోఆపరేటీవ్ జిల్లా బ్యాంక్ చైర్మన్ మాదాసివెంకయ్య, దేవరపల్లి అంజిరెడ్డి, రామాంజనేయులు, కొమ్ము శ్యామేలు, షేక్ జానిలు గురువారం ద్వాన్స్ శుభాకాంక్షలు తెలిపారు. బాలినేనికి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపి షిర్డీ సాయిబాబా చిత్రపటాన్ని బహుకరించారు. ఇటువంటి వివాహ వార్షికోత్సవ వేడుకలు భవిష్యత్తులో ఇంకా ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతుణ్ణి ప్రార్ధిస్తున్నామని వారు తెలిపారు.

## భూబకాసురుడు గుంటుపల్లి శ్రీనుపై చర్యలేవి..?

### - ప్రశ్నిస్తున్న వైసీపీ దళిత నాయకులు, గ్రామస్తులు

పామూరు రూరల్,మే 11, ప్రభాతవార్త



పామూరు మండలంలోని ఇనిమెర్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని నర్రమారెళ్ళ గ్రామంలో గుమ్మలంపాడు, వగంపల్లి రెవెన్యూ గ్రామాల్లో దళితుల భూములను కబ్జాకి పాల్పడిన భూ బకాసురుడు అవనీతిపరుడు గుంటుపల్లి శ్రీనివాసులపై చర్యలను తీసుకోవడంలో రెవెన్యూ అధికారులు వెనుకబడుగు వేస్తున్నారని కోట్ల భూమిని కబ్జా చేసిన భూ బకాసురుడిపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారని వైసీపీ దళిత నేతలు మండల వైస్ ఎంపీపీ ఏసురత్నం, గంధం సాల్మన్, గంధం ఇస్సాకుతో పాటు గ్రామస్తులు గుంటుపల్లి చెంచురామయ్య పావులూరి ఆదినారాయణ, పోక పరమేశ్వర రావు, చావా సూరీలు, తదితరులు ప్రశ్నిస్తున్నారు. భూ ఆక్రమణపై జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులకు పలు ఫిర్యాదులు అంది ఉన్న మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో వెనుకబడుగు వేస్తున్నారని వారు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం అధికారులు మెతక వైఖరి వహించడం సమంజసం కాదన్నారు. భూ ఆక్రమణకు పాల్పడిన వారిలో వివాహం కాని మేడేపల్లి వెంకట కిరణ్‌కి, రెవెన్యూ రికార్డులో చావా గాంధీ పేరు నమోదు కాకపోయినా నాలుగు ఎకరాల భూమిని ఆన్‌లైన్‌లో పొందుపరచడం ఇది ఎక్కడి న్యాయం అని ప్రశ్నించారు. గతంలో ఉన్న తహశీల్దార్ భూముల విచారణ చేసి దొంగ పట్టాలుగా గుర్తించి అధికారులకు నివేదిక అందజేసి ఉన్నారని అయినా అధికారులు చర్యలు తీసుకోవడంలో మీనవేషాలు లెక్కిస్తున్నారని అన్నారు. ఒకే కుటుంబానికి చెందిన బంధువులు ఉన్నారని, అటిన జాబితాను పరిశీలించి గ్రామంలో భూమిలేని దళితులకు గ్రామస్తులకు పంపిణీ చేయాలని కోరారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే విచారణ చేపట్టి భూ అక్రమదారుడుపై చట్టపరమైన చర్యలు తీసుకొని భూమిలేని దలితులకు గ్రామస్తులకు పంపిణీ చేయాలని లేని పక్షంలో లబ్దిదారులతో కలిసి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## పలు శుభాకార్యాల్లో పాల్గొన్న గంగసాని టీమ్

పామూరు టౌన్, మే 11, ప్రభాతవార్త







పామూరు మండల పరిధిలో జరిగిన పలు వివాహ శుభకార్యాల వేడుకల్లో వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సే న్‌రెడ్డి, జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కల్లూరి రామిరెడ్డి, పువ్వాడి రాంబాబు, మండల సచివాలయ కన్వీనర్ షేక్ ఖాదర్‌భాషా, గట్ల భాస్కర్‌లు పాల్గొన్నారు. మోపాడు బంగ్లా దేగా నారాయణ కుమార్తె దివ్య వివాహానికి, చిలకపాడుగ్రామంలో పేరం లక్ష్మీ నారాయణరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు, లక్ష్మీ నరసాపురం గ్రామంలోని ఇల్లూరి శ్రీనివాసులురెడ్డి కుమార్తె సుప్రియ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిండునూరేళ్లు సుఖశాంతులతో అష్టేశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా కనిగిరి మండలంలో ఎంపీపీ దంతులూరి ప్రకాశం మనువరాలు పుష్పాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో పెద్దదోర్నాల

పెద్దదోర్నాల, మే 11, ప్రభాతవార్త

పెద్దదోర్నాల మండలంలో దీర్ఘకాలిక సమస్యలు ఎన్నో పరిష్కారం కాక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. కాల గమన చక్రంలో దశాబ్దాల గడుస్తున్న తీగలేరు వాగుపై వైచెర్లోపల్లి, గంటవాణిపల్లి, చిన్న దోర్నాల వద్ద బ్రిడ్జిల నిర్మాణం జరగలేదు. వర్షాలకు వాగుపై వచ్చే నీటి ప్రవాహంతో బస్సుల రాకపోకలు సైతంనిలిచిపోయి రాకపోకలు స్తంభించి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. అయితే ఈ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రజలు దశాబ్దాల తరబడి ఎదురు చూస్తూనే ఉన్నారు. రాజకీయ నాయకులు ఎన్నికల ముందు చూపూ శ్రద్ద అందలం ఎక్కినాక అవిమర్చిపోవడమే తంతుగా మారింది. అప్పట్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వెలిగొండప్రాజెక్టు సొరంగాల శంకుస్థాపనకు పెద్దదోర్నాలకు వచ్చిన సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టు వద్ద జరిగిన బహిరంగ సభలో గంటవానిపల్లి వద్ద తీగలేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. అప్పటి హామీ నేటికి హామీగానే మిగిలిపోయింది. గంటవానిపల్లి గ్రామస్తులు తీగలేరు వాగుతో వర్షాల సమయంలో రాకపోకలు లేక జనజీవన స్తంభించి పోవడం ఇక్కడ పరిపాలి అయింది. ఇక్కడ బ్రిడ్జి నిర్మించుటకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అప్పటి బహిరంగ సభలోనే అక్కడిక్కడ నిధులు మంజూరు చేసిన నేటికి బ్రిడ్జి నిర్మాణానికి నోచకోక యధారాజా తథా ప్రజా అన్న చందంగా ఉంది. అదే క్రమంలో చిన్న దోర్నాల వైచెర్లోపల్లి వద్ద కూడా ఇదే పరిస్థితి. ఇక పెద్దదోర్నాలలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి నిధులు మంజూరు కాకుండానే పెద్దదోర్నాలకు విచ్చేసిన అప్పటి దివంగత మంత్రి దాచర్ల ఆంజనేయులు సమక్షంలో అప్పటి ఒంగోలు ఎంపీ ప్రస్తుత చీరాల ఎమ్మెల్యే కరణం బాలరాం, ఆర్‌అండ్‌బి శాఖకు చెందిన కాంపౌండ్‌ను పగలగొట్టి ఏఈ క్వార్టర్‌ను చదును చేసి తాత్కాలికంగా ఇదే ఆర్టీసీ బస్టాండ్ అని బస్సులు నడిపించారు. ఎన్నికలు దులుపుకున్నారు. ఆ తర్వాత అప్పటి ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటుకు తన వంతు కృషి చేసిన ఫలితం కనిపించలేదు. తదుపరి నియోజవకర్గాల విభజన అనంతరం అప్పటి యర్రగొండపాలెం ఎమ్మెల్యే ఆదిమూలపు సురేష్ తన సొంత డబ్బులు ఆర్‌అండ్‌బి శాఖకు చెల్లించి ఆ 90 సెంట్ల స్థలాన్ని ఆర్టీసీ వారికి స్వాధీన పరిచారు. ఇక ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ఉపక్రమించే సమయంలో పెద్దదోర్నాల మాజీ సర్పంచ్ స్వర్గీయ వేచ్చ వెంకట సుబ్బయ్య వారసులు ఆర్‌అండ్‌బి స్థలం తమది అంటూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు స్టే ఇవ్వడంతో అప్పట్లో ఆరోస్టీ బస్టాండ్ నిర్మాణానికి బ్రేక్ పడింది. ఆ తర్వాత జరిగిన కోర్టు వాదనలతో వెచ్చ వెంకట సుబ్బయ్య వారసులది కాదు ప్రభుత్వానికి చెందిన స్థలమే ఇది అని తీర్పు వచ్చిందని ప్రస్తుత రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్ ఆర్‌అండ్‌బి స్థలాన్ని పరిశుభ్ర పరిచి విశాలం చేయించి త్వరలోనే ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం జరగబోతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఆర్టీసీ బస్టాండ్ కోసం కూడా ప్రజలు దశాబ్దాల కాలంగా నిరీక్షణతో ఎదురు చూస్తున్నారు. ఇక పెద్దదోర్నాలలో వర్షం వచ్చిందంటే వర్షం నీరు వెళ్లే మార్గం లేక రోడ్లపైనే వర్షం నీరు నిలిచి ప్రజలు ప్రయాణికులు పడే అవస్థలు అన్ని ఇన్ని కావు. భూగర్భడ్రైనేజీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర లేదు. ఏళ్ల తరబడి భూగర్భ డ్రైనేజీ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇక పెద్దదోర్నాల మండలంలో నిర్మించే వెలిగొండ ప్రాజెక్టుకు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు తొలుత సర్వే ఆదేశాలు ఇచ్చారు. ఆ తదుపరి అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సుంకేసుల వద్ద శంకుస్థాపన జరిపారు. ఆ తర్వాత వచ్చి స్వర్గీయ



ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వెలిగొండ పనులు వేగవంతం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోల్పోయి మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అధికార పీఠం ఎక్కారు. పలు సాంకేతిక కారణాలతో 15 కిలోమీటర్ల మేక ఒకటో సొరంగం తవ్వారు. 2018 సంక్రాంతి నాటికి నీళ్లు ఇస్తామని చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇవ్వలేకపోయింది. ఆ తదుపరి అధికారం వైఎస్సార్ కాంగ్రెస్ అధికారం చేపట్టింది. అధికారం చేపట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంవత్సరంలోగా వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. ఇచ్చిన హామీ మేరకు వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయారు అధికారం



లోకి వచ్చి నాలుగేళ్లు గడిచినప్పటికి రెండో సొరంగం పనులు ఇంకను జరుగుతున్నాయి. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయితే దుర్భిక్ష ప్రాంతాలైన ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల భూములతో పాటు పెద్దదోర్నాల మండలంలోని భూములు సస్యశ్యామలమవుతాయి. భూగర్భ జలాలు పెరుగుతాయి. అయితే



ఎవరేమి చెప్పిన అనుకున్న వెలిగొండ ప్రాజెక్టు మాత్రం సుమారు మూడు దశాబ్దాలుగా రాజకీయ వాగ్దానాలకు నిలయమైంది మినహా నిర్మాణం పూర్తి చేసుకోలేక పోతుంది. అయితే ఎవరికి వారు మాత్రం కిందపడ్డ చేయి మాదే అని వైకాపా, టీడీపీ నాయకులు అనడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇక నాడు నేడు పనులతో పాఠశాలలను అభివృద్ది చేస్తున్నామంటున్న పాలకులకు మాత్రం ఆ పాఠశాలలను నడిపించే ఎంఆర్‌సీ భవనం ఇనర్మాణం పూర్తి చేసుకుని ఏళ్ల తరబడి ప్రారంభానికి నోచుకోకుండా ఎదురు చూస్తుంది మాత్రం కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ఉపయోగించిన నిధులు వృధా అయినాయే తప్ప ప్రయోజనం చేకూరలేదు. ఇకపోతే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డు భవనాలు ఇప్పటికి వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో కంపచెట్టు పెరిగినిరూపయోగంగా ఉన్నాయి. ఒక భవనాన్ని మాత్రం ఇటీవలనే ఐసీడీఎస్ శాఖకు బదలాయించారు. మిగతావన్ని నిరూపయోగమే.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎంపీడీఓ కార్యాలయ భవన నిర్మాణంకు అంకురార్పణం జరిగి స్లాబ్ వరకు నిర్మాణం పూర్తి చేసుకొని అర్థాంతరంగా నిలిచిపోయింది. నూతన ఎంపీడీఓ కార్యాలయ భవనాన్ని పట్టించుకోలేదని విమర్శలు ఉన్నాయి. అయితే ఇటీవల మంత్రి ఆదిమూలపు సురేష్ చొరువ తీసుకొని అర్థాంతరంగా నిలిచిపోయిన ఎంపీడీఓ కార్యాలయ భవనాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినప్పటికి ఆలస్యంగా కార్యచరణ రూపొందించుకుంటుంది. పెద్దదోర్నాలకు అవసరమైన మౌలిక సంబంధమైన సదుపాయాలు మాత్రం ప్రజలకు చేరువ కాక ఆమడ దూరంలోనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెద్దదోర్నాల అభివృద్ధికి దోహదపడాలని ప్రజలు కోరుతున్నారు.

## పాసుపుస్తకం పోయినవి

సియస్‌పురం గ్రామానికి చెందిన కలిగిరి రమణయ్య తండ్రి తిరుపాలు అను నాకు ముండ్లపాడు రెవెన్యూలోని సర్వేనెం.139/1 లో 5ఎకరాల వ్యవసాయభూమి ఉంది. దీనికి సంబంధించిన పొలంపాసుపుస్తకం సియస్ పురం నుండి కనిగిరికి బస్సులో వెళుతుండగా పోయినది. ఇవి దొరికిన వారు సెల్ నెంబర్: 9390469516కు తెలియజేయగలరు.

## నోటీసు

నా క్లయింట్ దారం వాసుదేవరెడ్డి తండ్రి నాగిరెడ్డిగారు ఒంగోలు మండలంపెళ్లూరు గ్రామసర్వే నెం.56/4 నందు 281 దుల గల స్థలమును ఆరికట్ల వెంకటేశ్వర్లు తండ్రి బసవయ్య గారి వద్ద నుంచి విక్రయ ఖరారు అగ్రిమెంటును 6.1.2023 తేదీన చేసుకుని నా క్లయింటు అడ్వాన్స్‌ను రూ.50లక్షలు(అక్షరాల యాభై లక్షలు)లను ఆరికట్ల వెంకటేశ్వర్లుకు చెల్లించడమైంది. అతను నా క్లయింట్ నుంచి అడ్వాన్స్‌గా50 లక్షలు రూపాయలు తీసుకొని మరియు నా క్లయింట్ మిగిలి పైకమును చెల్లించుటకు సిద్ధమని ఆరికట్ల వెంకటేశ్వర్లుకు తెలియపరిచి నా క్లయింట్ పేరిట పై స్థలమును రిజిస్ట్రేషన్ చేయమని కోరారు. ఆరికట్ల వెంకటేశ్వర్లు మా క్లయింట్‌కు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇతరులకు అమ్ముటకు ప్రయత్నిస్తున్నాడని ఆ క్లయింట్‌కు తెలియవచ్చిన. కావున ప్రజలందరికి తెలియపరుచుట ఏమనగా చట్ట విరుద్ధంగా పై సర్వే నెంబరు స్థలమును ఇతరులు కొనుగోలు చేసిన యెడల తీసుకోవాలని వారిపై మా క్లయింటు చట్టరీత్యా చర్యలు తీసుకొనబడులని తెలియజేయడమైంది.

ఇట్లు
పత్తి వీర వెంకట బసవేశ్వరరావు,
న్యాయవాది, దర్శి, ప్రకాశం జిల్లా,
మొబైల్ నెంబరు 9963047745.

# పంజాబ్‌లో ఆగని గ్యాస్ లీకులు

## విషవాయువులు పీల్చి టీచర్లు, విద్యార్థుల ఉక్కిరిబిక్కిరి

**చండీగఢ్, మే 11:** పంజాబ్‌లో గ్యాస్ లీక్ ఘటనలు ఆగడం లేదు. ఇప్పటికే గత వారం లూథియానాలో గ్యాస్ లీక్ ఘటనలో 11 మంది మృత్యువాత పడగా, గురువారం దాదాపు అలాంటిదే మరో ఘటన చోటు చేసుకుంది. పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న నంగల్ నగరంలో ఈ గ్యాస్ లీక్ ఘటన చోటు చేసుకుంది. స్థానికంగా ఉన్న ఓ ఫ్యాక్టరీ నుంచి గ్యాస్ లీక్ కావడంతో పక్కనే ఉన్న స్కూల్లో విద్యార్థులు, టీచర్లు ఉక్కిరిబిక్కిరయ్యారు. లూథియానా గ్యాస్ లీక్ ఘటన తర్వాత నంగల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలోని పరిశ్రమ నుంచి గ్యాస్ లీక్ కావడంతో చాలా మంది పిల్లలు, ఉపాధ్యాయులు ఉక్కిరిబిక్కిరయ్యారు. స్థానికంగా అందుతున్న సమాచారం ప్రకారం ఒక ప్రైవేట్ పాఠశాల సమీపంలోని పరిశ్రమ నుంచి గ్యాస్ లీక్ అయిందని గుర్తించారు. ఆ తర్వాత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. దీంతో హుటాహుటిన పిల్లలు, ఉపాధ్యాయులను నంగల్‌లోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందిన వెంటనే డిప్యూటీ కమిషనర్ సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ సరిహద్దుల్లోని నంగల్ నగరంలోని ఓ ఫ్యాక్టరీ నుంచి గురువారం గ్యాస్ లీకైనట్లు గుర్తించారు. ఈ ఘటనతో చిన్న పిల్లలు, కొందరికి గొంతునొప్పి, తలనొప్పి వచ్చిందని నిర్ధారించారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమీపంలోని పాఠశాలకు చెందిన 7 మంది పిల్లలు కూడా గ్యాస్ పీల్చి అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. దీంతో వెంటనే స్థానిక అధికార యంత్రాంగం మొత్తం ప్రాంతాన్ని సీల్ చేసింది. ముందు జాగ్రత్త చర్యగా పాఠశాల విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నంగల్ గ్యాస్ లీక్ ఘటన నేపథ్యంలో పోలీసులు, ఉన్నతాధికారులు అక్కడికి చేరుకున్నారు. ఇతర విభాగాలు, ఆరోగ్య శాఖ నుంచి బృందాలను కూడా పిలిపించారు. గ్యాస్ లీక్ అయిన ప్రదేశంలో నిత్యం 300 నుంచి 400 మంది ఉంటారని గుర్తించారు.



# అన్ని జిల్లాల్లో డ్రోన్ నిఘా

## తొలిసారి కేరళలో అమలులోకి

**తిరువనంతపురం, మే 11:** దేశంలోనే తొలిసారిగా కేరళలోని అన్ని పోలీస్ జిల్లాల్లో డ్రోన్ నిఘా వ్యవస్థను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 20 పోలీస్ జిల్లాలకు ఒక్కో డ్రోన్‌ను అందించారు. ప్రత్యేకంగా శిక్షణ పొందిన పైలట్లకు లైసెన్స్‌లను పంపిణీ చేశారు. దేశంలోనే అభివృద్ధి చేసిన యాంటీ డ్రోన్ సాఫ్ట్‌వేర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ..పోలీస్ బలగాల ఆధునీకరణలో కేరళ ముందంజలో ఉందన్నారు. నేటి సమాజంలో డ్రోన్ల వినియోగం పెరిగినందున యాంటీ డ్రోన్ వ్యవస్థను అభివృద్ధి చేయడం కీలకమన్నారు. శిక్షణ పొందిన డ్రోన్ పైలట్లు తాము నేర్చుకున్నది సహోద్యోగులకు నేర్పించాలని సూచించారు. డ్రోన్ ఆపరేషన్‌పై ప్రత్యేక శిక్షణ కోసం 25మంది పోలీస్ సిబ్బందిని మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి పంపారు. మరో 20మందికి కేరళలోని డ్రోన్ ల్యాబ్‌లో ప్రాథమిక శిక్షణ ఇచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం వివిధ నిర్వహణ సమయంలో ఈ డ్రోన్లను వినియోగిస్తామని సైబర్‌డోమ్ నోడల్ అధికారి ఐజి ప్రకాశ్ తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లోనే పోలీసులు డ్రోన్లను ఉపయోగిస్తారు. అందువల్ల మా సిబ్బందికి ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వాలి. కొన్నిసార్లు సాధారణ డ్రోన్లు అందుబాటులో లేని ప్రాంతాల్లోనూ వీటిని వినియోగిస్తారు. రాష్ట్రస్థాయిలో డ్రోన్ ఫోరెన్సిక్ ల్యాబ్, యాంటీ డ్రోన్ వ్యవస్థను అభివృద్ధి చేసిన మొదటి రాష్ట్రం కేరళ. డ్రోన్ ఫోరెన్సిక్ ల్యాబ్ హానికరమైన డ్రోన్లను గుర్తించగలదు. వివరణాత్మక విశ్లేషణ కోసం వాటి నుంచి పూర్తి డేటాను తిరిగి పొందగలదు. అదేవిధంగా యాంటీడ్రోన్ వ్యవస్థ 5 కిలోమీటర్ల వ్యాసార్థంలో ఉన్న ఇతర డ్రోన్లను గుర్తించి వాటిని స్వాధీనం చేసుకోగలదు. ప్రత్యర్థి డ్రోన్లను ఇది నాశనం చేయగలదని అని ప్రకాశ్ వివరించారు.



# పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ సన్నిహితుడు అరెస్టు

**ఇస్లామాబాద్, మే 11:** పాకిస్థాన్‌లో రాజకీయ అనిశ్చితి కొనసాగుతోంది. పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ అరెస్టుతో ఆ దేశం భగ్గుమంటోంది. ఈ పరిస్థితుల్లో పిటిఐ పార్టీ నేతల అరెస్టులు ఆగడం లేదు. తాజాగా ఆ పార్టీ ఉపాధ్యక్షుడు, విదేశాంగశాఖ మాజీ మంత్రి షా మహ్మద్ ఖురేషీని అరెస్టు చేశారు. ఆయన ఇమ్రాన్ ఖాన్‌కు అత్యంత సన్నిహితుడు. ఆయన్ను అదుపులోకి తీసుకున్న దృశ్యాలను పార్టీ ట్విట్టర్‌లో షేర్ చేసింది. సాధారణ దుస్తుల్లో వచ్చిన కొందరు ఖురేషీని తీసుకెళ్తున్నట్లు అందులో కనిపిస్తోంది. ఇస్లామాబాద్ పోలీసులు తమ నేతను అరెస్టు చేసి రహస్య ప్రాంతానికి తరలించారని పార్టీ వర్గాలు తెలిపాయి. అంతకుముందు ఇమ్రాన్ హయాంలో మంత్రిగా పనిచేసిన ఫవాద్ చౌధురీ కూడా అరెస్టయ్యారు. ఈ అరెస్టుల నేపథ్యంలో తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ ఘర్షణలు పాక్ చరిత్రలో చీకటి అధ్యాయం అంటూ ఆర్మీ ఖండించింది. నిరసనకారులు ఆర్మీకి చెందిన ఆస్తులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని, వీటిని తాము ఏమాత్రం సహించబోమని హెచ్చరించింది. ఈ ఉద్రిక్తతల వల్ల ఎనిమిది మంది మరణించగా, 1900 మందిని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా, పాకిస్థాన్‌లో నెలకొన్న రాజకీయ అనిశ్చితిపై బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ స్పందించారు. ఇమ్రాన్ ఖాన్ అరెస్టు, ఆ దేశ అంతర్గత వ్యవహారమని వ్యాఖ్యానించారు. అయితే అక్కడి పరిస్థితులను గమనిస్తున్నామని చెప్పారు.

# తమిళనాడులో మంత్రుల శాఖలు పునర్వ్యవస్థీకరణ

## టిఆర్‌బి రాజాకు పరిశ్రమలు, డా.పిటిఆర్‌కు ఐటిశాఖ

**చెన్నై, మే 11:** తమిళనాడులో ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కేబినెట్‌నుపునర్వ్యవస్థీకరించారు. పళనివేల్ త్యాగరాజన్‌ను ఆర్థిక శాఖనుంచి ఇన్ఫర్మేషన్‌టెక్నాలజీ శాఖకు బదలీచేసారు. ఇపుడు తంగం తెన్నారసును కొత్త ఆర్థికశాఖ మంత్రిగా నియమించారు. టిఆర్‌బి రాజా మంత్రిగా ప్రమాణంచేసిన వెంటనే ఆయనకు కీలకమైన పరిశ్రమల శాఖను అప్పగించారు. టిమనో తంగరాజ్ పాలు పాడిపరిశ్రమ అభివృద్ధిశాఖను నిర్వహిస్తారు. ఎస్ఎం నాసర్‌ను ఇపుడు కేబినెట్‌నుంచి ఉపసంహరించారు. ఎంపి సామినాథన్ సమాచార మంత్రిని తమిళభాష అభివృద్ధి శాఖను కూడా అదనంగా కేటాయించారు. పళనివేల్ త్యాగరాజన్ ఇపుడు ఐటిశాఖతోపాటు డిజిటల్‌సేవలు కూడా నిర్వహిస్తారు. తొలిసారిగా అత్యంత కీలకమైన ఆర్థికశాఖను ఇవ్వడంతోపాటు మరో ప్రాధాన్యతకలిగిన శాఖ ఐటిశాఖకు తనను మార్చి మంత్రిపదవిని అప్పగించినందుకు పిటిఆర్ ముఖ్యమంత్రి స్టాలిన్‌కు ధన్యవాదాలుతెలిపారు. ఇపుడు కొత్తగా ఆర్థికశాఖ, మానవవనరుల నిర్వహణ శాఖలమంత్రిగా వచ్చిన తంగం తెన్నారసు ప్రణాళిక, పింఛన్లు, పెన్షనరీ సదుపాయాలు, గణాంక, పురావస్తుశాఖలు కూడా ఆయనపరిధిలోనికి వస్తున్నాయి. ముఖ్యమంత్రి కుమారుడు ఉదయనిధి స్టాలిన్, అల్లుడు శబరీసన్‌లు భారీ ఎత్తున సంపద కూడబెటుకున్నారని పిటిఆర్‌చేసినట్లుగా ఆడియో క్లిప్‌లు విడుదలయి సంచలనం కలిగించాయి. దీనితో పిటిఆర్ మంత్రిపదవికి ఉద్వాసన జరుగుతుందని అందరూ అంచనావేసారు. అయితే ఈ ఆడియోక్లిప్‌లు తనవి కాదని కుట్రపూరితంగా తనను ఇరికించే యత్నంచేస్తున్నారని అన్నారు. ఇలాంటి చీప్ పబ్లిసిటీ రాజకీయాలకు తలొగ్గకూడదని అన్నారు. ఆ తర్వాత బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కె అన్నామలై రెండో ఆడియోక్లిప్‌ను విడుదలచేసారు. టిఆర్‌బి రాజా మన్నార్‌గుడి స్థానంనుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయి ఇపుడు స్టాలిన్ మంత్రివర్గంలోకి చేరారు. రాజ్‌భవన్‌లో నిరాడంబరంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మంత్రిగా ప్రమాణం చేసారు. డిఎంకె కోశాధికారి అయిన టిఆర్‌బాలు కుమారుడే టిఆర్‌బి రాజా 2011నుంచి రాజా మూడుసార్లు ఎమ్మెల్యేగా నిలిచారు. ఇపుడు ఆయనకు పరిశ్రమల శాఖను అప్పగించారు.




# పాక్ ఉగ్రవాది అబ్దుల్‌రవూఫ్‌ను

## బ్లాక్‌లిస్ట్‌లో చేర్చకుండా అడ్డుకుంటున్న చైనా



**న్యూయార్క్, మే 11:** పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్ ఉగ్రసంస్థకు చెందిన కరుడుగట్టిన ఉగ్రవాది అబ్దుల్‌రవూఫ్ అజర్‌ను బ్లాక్ లిస్ట్‌లో చేర్చాలంటూ భారత్ ప్రతిపాదించిన తీర్మానాన్ని చైనా అడ్డుకుంది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి 1267 ఐఎస్ఐఎల్, అల్‌ఖైదా ఆంక్షల జాబితా కింద భారత్ చేసిన తీర్మానానికి చైనా అడ్డుపుల్ల వేసింది. గతంలో కూడా పాక్ ఉగ్రవాదులపై ఐరాస ఆంక్షలు విధించకుండా అడ్డుకున్న చరిత్ర చైనాకు ఉంది. రవూఫ్ గతంలో భారత్‌లో జరిగిన పలు ఉగ్రదాడులకు సూత్రధారిగా ఉన్నాడు. 1999లో జరిగిన ఐసి 814 విమాన హైజాక్‌లో కూడా ఇతని హస్తం ఉంది. దాంతోపాటు 2001లో పార్లమెంట్‌పై జరిగిన దాడి, 2016లో పఠాన్‌కోట్‌లో జరిగిన దాడివంటి ఉగ్ర ఘటనల్లో రవూఫ్ పాత్ర ఉంది. అతడిపై 2010 డిసెంబర్ నుంచే అమెరికా ఆంక్షలు విధించింది. గతేడాది ఆగస్టులో కూడా రవూఫ్‌ను ఉగ్రవాదిగా ప్రకటించాలని భారత్, అమెరికా చేసిన ప్రతిపాదనను చైనా నిలిపివేసింది. అంతేకాదు, పాక్‌కు చెందిన హాఫీజ్‌సయీద్, షాహిద్ మహ్మద్, సాజిద్‌మిర్‌లపై ఐరాస ఆంక్షలు విధించకుండా కాపాడింది. 2022 జూన్‌లో పాక్‌కు చెందిన లష్కరే ఉగ్రసంస్థకు చెందిన అబ్దుల్‌రహ్మాన్ మక్కీపై ఆంక్షల ప్రతిపాదనను కూడా చైనా అడ్డుకుంది. అయితే, భారత్, అమెరికా తీవ్రంగా ప్రయత్నించడంతో ఐరాస ఈ యేదాది జనవరిలో మక్కీని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇరు దేశాల ఒత్తిడికి చైనా తలొగ్గింది.

# ప్రసూతి మరణాలు ఎక్కువ ఉన్న పది దేశాల్లో భారత్

## ప్రపంచ ఆరోగ్యసంస్థ, యూనిసెఫ్‌ల సంయుక్త నివేదిక

**న్యూఢిల్లీ, మే 11:** ప్రపంచవ్యాప్తంగా 60శాతంవరకూ ప్రసూతి మరణాలు ఎక్కువజరుగుతున్న పదిదేశాల్లో భారత్ కూడా ఒకటిగా నమోదయింది. నవజాత శిశుమరణాలు, జన్మించిన వెంటనే చనిపోతున్న శిశువుల గణాంకాలు కొంతమేర ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచంలో మొత్తం జననాల్లో 51శాతం భారత్ వేనని వెల్లడించింది. నైజీరియా, పాకిస్థాన్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఇథియోపియా, బంగ్లాదేశ్, చైనా, ఇండోనేసియా, ఆఫ్ఘనిస్తాన్, టాంజానియాలు భారత్ తర్వాత స్థానాల్లో నిలిచినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ, యునిసెఫ్, యుఎన్ ఎఫ్ పిఎలు రూపొందించిన సంయుక్త నివేదికలో వెల్లడించాయి. ఆఫ్రికా దేశాలు, దక్షిణ ఆసియా ప్రాంతాల్లో అత్యధిక సంఖ్యలో మరణాలున్నట్లు ఈ నివేదిక ప్రస్తావించింది. 2021 సంవత్సరంలో ప్రసూతి మరణాలు 0.29 మిలియన్లు, ప్రసవాలు 1.9 మిలియన్లు, నవజాత శిశువుల మరణాలు 2.3 మిలియన్లుకలిపితే మొత్తం 4.5 మిలియన్ల మరణాలు సంభవించినట్లు నివేదికలో ప్రస్తావించారు. భారత్‌దేశంలో 2020లో 7.88 లక్షలు ప్రసూతి మరణాలు, ప్రసవించిన వెంటనే మరణాలు, నవ జాత శిశు మరణాలు చవి చూసినట్లు ఈ సంస్థలు వెల్లడించాయి. ప్రపంచంలోని జననాల్లో భారత్‌దేశం మొత్తంగా 17శాతం వాటాతో ఉంది. గర్భంలోను లేదంటే ప్రసవించిన వెంటనే, లేదా ఆ తర్వాత తొలివారాల్లో ప్రతి ఏటా 4.5 మిలియన్లకుపైగా మహిళలు, లేదా పిల్లలు కూడా మరణిస్తున్నట్లు సంస్థలు వెల్లడించాయి. ప్రతి ఏడు సెకన్లకు ఒక మరణం సంభవిస్తోందని, సరైన సంరక్షణ అందుబాటులో ఉన్నట్లయితే వీటిని తగినంతగా కట్టడిచేయవచ్చని వెల్లడించాయి.


కొవిడ్ మహమ్మారి కాలం లోనే గర్భిణీలకు వైద్యపరంగా తగిన వసతులు కల్పించేందుకు అడ్డంకులు సృష్టించినట్లు మహమ్మారి కారణంగానే మరిన్ని మరణాలు సంభవించాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆరోగ్య విభాగం డైరెక్టర్ డా.అన్షుబెనర్జీ వివరించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2102, మృతులు 8

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,74,909

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2102 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,74,909కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,21,781మంది కోలుకోగా 21,406మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,722చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా, 80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,690కి చేరింది.అందులో 68,23,846మంది కోలుకున్నారు.71,883మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,87,408కి చేరింది.అందులో 40,46,544మంది కోలుకున్నారు. 40,353మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36,10,014కి చేరింది. అందులో 35,71,070మంది కోలుకున్నారు. 38,075మంది మరణించారు.

# మిలన్‌లో పేలిపోయిన కార్లు - భారీ అగ్నిప్రమాదంలో ఒకరు మృతి



**మిలన్,మే 11:** ఉత్తర ఇటలీలోని మిలన్ నగరంలో అత్యంత రద్దీ కూడలిలో అనేకవాహనాలు ఒక్కసారిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఈ పేలుళ్లలో ఒకరుచనిపోయారని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు. ముందుగా ఒక వ్యాన్‌లో ఆక్సిజెన్ గ్యాస్ సిలిండర్లను రవాణాకు సిద్ధంచేయడం ఆ వాన్ పేలిపోయిందని, దీనితో పరిసరాల్లో పార్కుచేసి ఉన్న వాహనాలు అన్నీ కూడా దగ్ధం అయినట్లు వెల్లడి అయింది. సమీపంలోనే ఉన్న ఒక ప్రాథమిక పాఠశాల, ఒక నివాసిత భవనాన్ని ముందు జాగ్రత్తచర్యలుగా ఖాళీచేయించారు. పెద్దఎత్తున కార్లు అన్నీ దగ్ధం కావడంతో పరిసర భవనాల్లో ఉన్నవారినిసైతం ఆందోళనకు గురిచేసింది.

# భర్తకు రూ.50వేలు భరణం చెల్లించాలని భార్యకు ఆదేశం

### అత్యంత అరుదైన తీర్పు వెలువరించిన పుణె మేజిస్ట్రేట్

**పూణె, మే 11:** వైవాహిక బంధం దెబ్బతిన్నపుడు సాధారణంగా భార్య పోషణకు భరణంచెల్లించాలని భర్తకు న్యాయస్థానాలు తీర్పులు వెలువరిస్తాయి. ఓజంట విడాకుల కేసులో పూణె కోర్టు అత్యంత అరుదైన తీర్పును చెప్పింది. విడాకుల సమయంలో భార్యకు భర్త భరణం ఇవ్వడం అటుంచితే ఈ కేసులో భార్య భర్తకు శాశ్వత భరణం కింద 50 వేల రూపాయలు చెల్లించాలని తీర్పుచెప్పింది. కేసు వివరాల్లోకి వెళితే పూణెకుచెందిన ఓ జంటమధ్య విభేదాలు రావడంతో విడాకులకోసం సిటీ సివిల్‌కోర్టులో దరఖాస్తుచేసారు. భర్త బిటెక్ చదువుకోగా భార్య 33 ఎంటెక్‌చేసింది. భార్య తనకంటే ఉన్నత విద్యావంతురాలని ఆమెనుంచి తనకు భరణం ఇప్పించాలని భర్తకోర్టును అభ్యర్థించారు. ఇందుకు ప్రతిగా తనకు భర్త భరణం చెల్లించాలని వాదించింది. తాను ఎంటెక్‌చేసిన విషయం దాచిపెట్టిన భార్య తన భర్తనుంచి భరణం కోరుతూ తప్పుడు పత్రాలు మర్పించి కోర్టును తప్పుదోవ పట్టించేప్రయత్నంచేసిందని భర్త వాదనలు వినిపించారు. ఈ విడాకులకేసు విచారించిన పూణె సివిల్‌జడ్జి ఎ స్వీ పుల్బాంధే ఆమహిళ తప్పుడు పత్రాలు అందించినట్లు గుర్తించారు. కోర్టును తప్పుదోవ పట్టించేప్రయత్నంచేసినట్లు గ్రహించిన ఆయన భరణం కింద భర్తకు రూ.50వేలు చెల్లించాలని ఆదేశాలు జారీచేసారు. కోర్టును తప్పుదోవ పట్టించేప్రయత్నాలు, తప్పుడు పత్రాలను అందచేస్తే వచ్చే పరిణామాలను కూడా ఈ కోర్టు తన తీర్పుద్వారా హైలైట్‌చేసింది.

# ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌పై పాక్ సుప్రీంకోర్టు ఆగ్రహం

## గంటలోగా కోర్టులో హాజరుపరచాలని ఆదేశం



**ఇస్లామాబాద్, మే 11:** మాజీప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను అరెస్ట్ చేసిన తీరుపై పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రిజిస్ట్రార్ అనుమతి లేకుండా హైకోర్టు ప్రాంగణంలోకి ప్రవేశించి ఆయణ్ని అరెస్ట్ చేయడంపై మండిపడింది. అది పూర్తిగా కోర్టు ధిక్కరణే అని అభివర్ణించింది. ఇమ్రాన్‌ను గంటలోగా తమ ముందు ప్రవేశపెట్టాలని జాతీయ జవాబుదారీ బ్యూరో(ఎన్ఎబి)ని ఆదేశించింది. అల్‌ఖదీర్ ట్రస్టుకు అక్రమంగా భూములను కేటాయించి 5000 కోట్ల రూపాయలను దోచుకున్నారని ఆరోపిస్తూ దాఖలైన కేసులో ఇమ్రాన్‌ఖాన్‌ను పారామిలిటరీ రేంజర్లు మంగళవారం అరెస్ట్ చేశారు. ఓ కేసు విచారణ కోసం ఇస్లామాబాద్ హైకోర్టుకు వచ్చిన ఖాన్‌ను పాక్ రేంజర్లు చుట్టుముట్టి బలవంతంగా లాక్కెళ్లిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. తన అరెస్ట్‌ను సవాల్ చేస్తూ ఇమ్రాన్‌ఖాన్ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా..దానిపై పాక్ చీఫ్‌జస్టిస్ ఉమర్‌అతా బందియాల్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారించింది. "90మంది కోర్టు ప్రాంగణంలోకి అక్రమంగా ప్రవేశిస్తే అప్పుడు న్యాయస్థానం మర్యాద ఏముంటుంది..? కోర్టు లోపలే ఓ వ్యక్తిని ఎలా అరెస్ట్ చేస్తారు..? అరెస్ట్‌కు ముందు వారు కోర్టు రిజిస్ట్రార్ నుంచి అనుమతి తీసుకోవాలి. అలా చేయలేదు. ఇది పూర్తిగా కోర్టు ధిక్కరణే. అరెస్ట్ క్రమంలో కోర్టు సిబ్బంది కూడా వేధింపులను ఎదుర్కొన్నార్లు అని సుప్రీంకోర్టు ఆగ్రహించింది. ఇమ్రాన్‌ను గంటలోగా కోర్టు ముందు హాజరుపరచాలని ఎన్ఎబిని ఆదేశించింది. అల్‌ఖదీర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్‌ను బుధవారం అవినీతి నిరోధక కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో విచారణ జరిపిన న్యాయస్థానం ఆయనకు 8 రోజుల ఎన్ఎబి కస్టడీకి అనుమతించింది. ప్రస్తుతం ఇమ్రాన్ ఎన్ఎబి రిమాండ్‌లో ఉన్నారు.

# మెట్రోకోచ్‌లో యువతీ యువకుల అశ్లీల చేష్టలు

**న్యూఢిల్లీ, మే 11:** ఢిల్లీ మెట్రో రైళ్లలో తరచూ అశ్లీల చేష్టలతో యువతీ యువకులు దర్శనమిస్తుండటం ఇటీవలికాలంలో మరీ పెరిగిపోయింది. మెట్రోరైలులో కింద కూర్చుని ఒక యువకుడి ఒడిలో యువతి పడుకుని ఇద్దరూ ముద్దులమైకంలో తేలిపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఇతర ప్రయాణీకులు కూడా ఉన్నారని చూడకుండా వీరిద్దరూ ముద్దులమైకంలో తేలిపోతుండటం అక్కడ ఎవ్వరూ కూడా పట్టించుకోకపోవడం విచారకరం. పైగా అదే కోచ్‌లో ఏ ఒక్కరూ కూడా వీరిని మందలించినట్లు లేదు. దీనితో వీరిద్దరూ మరింతగా రెచ్చిపోతూ కనిపించారు. ఈ సంఘటనపై ఢిల్లీ మెట్రోరైల్‌కార్పొరేషన్ ఒక ప్రకటన విడుదలచేసింది. లాంటి సంఘటనలు సభ్యసమాజానికి మంచిది కాదని, ఈ సంఘటనలను సమీపంలోని సిఐఎస్ఎఫ్, మెట్రో సిబ్బందికి వెంటనే సమాచారం అందించాలని, వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించింది. కొందరు నెటిజన్లు ఈ విడియోలపై వారిద్దరిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తే మరికొందరు ఆ విడియో చిత్రీకరణను తప్పుపడుతూ పోస్టులుపెట్టారు. గడచిన కొన్ని నెలల్లో ఢిల్లీ మెట్రోకోచ్‌ల్లో అనేక విడియోలు వైరల్ అయ్యాయి. ప్రయాణీకులు బాధ్యతతో వ్యవహరించాలని, సమాజ పరిస్థితులను కూడా అవగాహనచేసుకుని సాంప్రదాయాలను పాటించాలని సమాజం హర్షించేవిధంగా నడుచుకోవాలనిసూచించింది. ఇలాంటి చర్యలు తోటి ప్రయాణీకులకు ఎంతో ఇబ్బందులు కలిగిస్తాయని వివరించారు. సంఘటనపై దర్యాప్తుజరిపిస్తామని, ఇకపై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండాచూస్తామని తెలిపారు.

# అంబులెన్సులు సిద్ధంగా ఉంచుకోండి

## ఎగ్జిట్‌పోల్స్‌పై బిజెపినేత వ్యంగ్యాస్త్రాలు

**బెంగళూర్, మే 11:** బుధవారం ఎన్నికలు జరిగిన కర్నాటక అసెంబ్లీలో మెజార్టీ సీట్లు కాంగ్రెస్ గెలుచుకుంటుందన్న ఎగ్జిట్‌పోల్ ఫలితాలపై బిజెపి నేత అమిత్ మాలవీయ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ నెల 13న ఫలితాలు వెల్లడి కానున్నాయి. కాగా, ఆరోజు కాంగ్రెస్ నేతలు అంబు లెన్సులు సిద్ధంగా ఉంచుకోవాలని మాలవీయ సూచించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వచ్చిన తర్వాత కాంగ్రెస్ గెలుపుపై ఆశ పెట్టుకున్న వారి సంబరాలు చూస్తుంటే సరదాగా ఉంది. అవి ఎగ్జిట్ పోల్స్. నిజమైన ఫలితాలు కావు. కాంగ్రెస్ శ్రేణులకు నాదో సలహా... ఎందుకైనా మంచిది మీరు అంబులెన్సులు దగ్గర ఉంచుకోండి. ఫలితాలు తారుమారు కావడానికే ఎక్కువ అవకాశం ఉంది. అప్పుడవి ఉపయోగపడ్తాయ్ని అని మాలవీయ అన్నారు. ఇక ఈ ఎగ్జిట్‌పోల్ ఫలితాలను కర్నాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తోసిపుచ్చారు. "క్షేత్రస్థాయి నుంచి మాకు అందిన సమాచారం చాలా స్పష్టంగా ఉంది. 100 శాతం మాకు మెజార్టీ వస్తుంద్ని అని బొమ్మై ధీమా వ్యక్తం చేశారు. అయితే, జాతీయ మీడియాతోపాటు కర్నాటక మీడియా సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం మెజార్టీ స్థానాలు కాంగ్రెస్‌కే వస్తాయని తేలింది. కొన్నింటిలో హంగ్‌కు అవకాశమున్నట్లు వెల్లడైంది.



# ప్రపంచదేశాల్లో 68.81కోట్లకుపెరిగిన వైరస్ రోగులు

## 68.73 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, మే 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. కరోనా వేరియంట్లు, ఉపవేరియంట్లు విజృంభిస్తుండటం, మరోపక్క ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతుండటంతో సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 68.81 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.73 లక్షలమంది చనిపోయారు. మరో 39,079 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.91 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6321 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.38లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకు పైగా బాధజతులుంటే వారిలో 16.30 లక్షల మంది చనిపోయారు. మరో 6317 కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. రికవరీలు 12.21కోట్లకు పైగా నమోదుకాగా మరో 25,56 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.70 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 15.45 లక్షల మంది చనిపోయారు. మరో 15,678 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా ఉంటే మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు.


# ఎన్‌సిపి మహారాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్‌కు ఇడి నోటీసు

**ముంబయి, మే 11:** ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ కేసులో ఎన్‌సిపి మహారాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే జయంత్‌పాటిల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీస్ జారీ చేసింది. ఈ నెల 12న తమ ముందు హాజరు కావాలని ఇడి ఆదేశించింది. ఐఎల్ అండ్ ఎఫ్ఎస్ సంస్థకు సంబంధించి అక్రమ లావాదేవీలు, మనీలాండరింగ్ ఆరోపణలతో 2019లో కేసు నమోదైంది. కోహినూర్ నిర్మాణ సంస్థకు రుణం మంజూరు విషయంలోనూ, అందులో పెట్టుబడుల విషయంలోనూ అక్రమాలు జరిగినట్లు ఇడి ఆరోపిస్తోంది. దాదర్(వెస్ట్) ప్రాంతంలో కోహినూర్ స్క్వేర్ టవర్ పేరుతో కోహినూర్ సిటిఎన్ఎల్ సంస్థ నిర్మాణ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఈ ఆరోపణలొచ్చాయి.

# బిజెపిలో చేరిన జెడియు మాజీ అధ్యక్షుడు ఆర్సీపి సింగ్




**న్యూఢిల్లీ, మే 11:** కేంద్ర మాజీ మంత్రి జెడియు మాజీ సీనియర్‌నాయకుడు రామచంద్ర ప్రసాద్‌సింగ్ జనతాదళ్‌కు రాజీనామాచేసి భారతీయ జనతాపార్టీలోచేరారు. గురువారం కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్రప్రధాన్, జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్‌లసమక్షంలో ఆయన బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన తర్వాత ఆర్సీపి సింగ్ మాట్లాడుతూ బీహార్‌సీఎం పల్టీమార్ అని అన్నారు. నితీష్‌కుమార్ బీహార్‌సిఎంగా చూడలేదని, నితీష్ ఒక పిఎం అని ఆయన పల్టీమార్(పిఎం)గానే ఉంటారని ఆయన అన్నారు. బీహార్‌ప్రజల సంక్షేమం కోసం ఆయనకు ప్రజలు పట్టం కట్టారని అవేమీ ఇపుడు నితీష్‌కు పట్టవని, ఒకరోజు ఒడిశాలో ఉంటే మరోరోజు జార్ఖండ్‌లోను, ఇపుడు మహారాష్ట్రలోను ఇలా పర్యటనలు చేస్తున్నారరని అన్నారు. ఇపుడు ఆయన ప్రతిపక్షాల ఐక్యతగురించి మాట్లాడుతున్నారని, ఇపుడు ఆయన నాయకుడు ఎవరని ఆయన ప్రశ్నించారు. ప్రధాన నాయకుడెవరూ లేకుండా విపక్ష ఐక్యతను ఎలా కోరుకుంటున్నారని ఆర్సీపి సింగ్ ప్రశ్నించారు. నితీష్‌కుమార్‌కు రాజకీయ నైతిక విలువలు లేవని, ఎంతమాత్రం ఆయన సిఎం పదవిలో కొనసాగేందుకు అర్హత లేదని అన్నారు. 2013నుంచి 2022 వరకూ ఆయన కుటుంబసభ్యుల పేరిట ఉన్న ఆస్తులు వివరాలను వెల్లడించాలని, అంతేకాకుండా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలపై ఆయన్ను వివరణ కోరిన తర్వాత పార్టీక్రమశిక్షణ వేటుకు గురయ్యారు. 1984 బ్యాచ్ ఐఎఎస్ అధికారి యుపికేడర్‌కు చెందిన ఆయన బీహార్‌సిఎం నితీష్‌కుమార్‌వద్ద ఏడేళ్లపాటు ప్రిన్సిపల్ కార్యదర్శిగా కూడా పనిచేసారు. ఆ తర్వాతనే జెడియుకు జాతీయ అధ్యక్షుడుగా నియమితులయ్యారు.




# విడాకులు తీసుకుంటున్న ఫిన్లాండ్ ప్రధాని సనా మారిన్!

**ఫిన్‌లాండ్, మే 11:** అతిచిన్న వయసులోనే దేశ అత్యున్నత పదవి చేపట్టి ఫిన్‌లాండ్‌లో డైనమిక్ ప్రధానిగా పేరు తెచ్చుకున్న సనా మారిన్ ఇటీవల పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమిపాలైన విషయం విదితమే. తాజాగా వైవాహిక బంధానికి ఆమె ముగింపు పలికారు. భర్త మార్కస్ రైకోనెన్ నుంచి ఆమె విడాకులు తీసుకోనున్నారు. ఈ విషయాన్ని సనా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించింది. "ఏమేమిద్దరం విడాకులకు దరఖాస్తు చేసుకున్నాం. మేం చిన్నప్పటి నుంచి కలిసి ఉన్నాం. కలిసి పెరిగాం. 19 యేళ్లుగా కలిసే ఉన్నాం. ఇప్పటికీ మేం మంచి స్నేహితులమే. మా ప్రియమైన కుమార్తెకు తల్లిదండ్రులమే. ఒక కుటుంబంగా మా కుమార్తె కోసం సమయాన్ని వెచ్చిస్తాం" అని ప్రధాని సనా మారిన్ ఇన్‌స్టా స్టోరీస్‌లో రాసుకొచ్చారు.

వ్యాపారవేత్త, మాజీ ప్రొఫెషనల్ ఫుట్‌బాలర్ అయిన మార్కస్ రైకోనెన్‌తో సనా మారిన్ కొన్నాళ్ల పాటు సహజీవనం చేశారు. వీరి బంధానికి గుర్తుగా ఓ కుమార్తె జన్మించింది. సనా ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన యేడాది తర్వాత 2020లో వీరు పెళ్లి చేసుకున్నారు. అయితే మూడేళ్లకే వైవాహిక బంధానికి స్వస్తి పలుకుతూ విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. 2019 డిసెంబరులో సనా మారిన్ ఫిన్‌లాండ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటికి ఆమె వయసు 34 యేళ్లు. ప్రపంచంలోనే అతి పిన్న వయసులో ప్రధాని పదవి చేపట్టిన వ్యక్తిగా ఆమె అరుదైన ఘటన సాధించారు. కొవిడ్ సమయంలో ఎన్నో నూతన విధానాలను అమల్లోకి తెచ్చి ఐరోపా సమాఖ్యతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు.

అయితే ప్రజాధనం వ్యయం, పార్టీల్లో పాల్గొనడం వంటి వ్యవహారాలపై విమర్శలు రావడంతో ఆమె పాపులారిటీ తగ్గిపోయింది.

దీంతో మారిన్ రాజీనామా చేశారు. అయితే కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు అపద్ధర్మ ప్రధానిగా కొనసాగుతున్నారు.

# మానవసేవే మాధవసేవ నేడు ప్రపంచ నర్సుల దినోత్సవం

## - ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం



**తొట్టంబేడు, మే 11 ప్రభాతవార్త** ఎవరైనా రోగులను తాకాలంటేనే వెనుకంజవేస్తారు. కనీసం వారి వద్దకు కూడా రారు. అలాంటి వారిని చేరదీసి వారి రోగాన్నినయం చేసి లేడీ విత్‌ది లాంప్ గా పేరెన్నికగన్న ఫ్లోరెన్స్ నైటింగేల్ జన్మదినం నేడు. నేడు అన్ని ప్రభుత్వ ఆస్పత్రిలోను, నర్సింగ్ కళాశాలల్లోనూ ప్రపంచ నర్సుల దినోత్సవం'ను జరుపుకుంటున్నారు. ఈసందర్భంగా నర్సుల దినోత్సవం ప్రాముఖ్యతను గురించి తెలుసుకుందాం. రోగులకు వైద్యులు ఇచ్చే ఔషదం ఎంత ముఖ్యమో, నర్సులు చేసే సేవలు కూడా అంతే ముఖ్యం. లేడి విత్ ది లాంప్‌గా పేరెన్నికగన్న ఆమె చేసిన సేవల వలన మరణించే రోగుల సంఖ్య బాగా తగ్గింది. ఎంతో ధనవంతుల కుటుంబంలో జన్మించిన ఫ్లోరెన్స్ నర్సింగ్‌చేయడానికే నిర్ణయించుకుంది. ఎన్నో కష్టాలు ఎదురైనా చిరునవ్వులతో ఎదుర్కొన్నది. తనతండ్రి విలియం ఎడ్వర్డ్ ఎంతో ధనికుడు. తన కుమార్తెలకు గణితం, భూగోళం వ్యాకరణం చరిత్రతో పాటు గ్రీకు, లాటిన్ భాషలు బోధించే వాడు. అయినా పేదలకు, అనాధలకు సేవ చేయాలన్న అభిలాష ఫ్లోరెన్స్ నైటింగేల్‌కు పుట్టుకతోనే వచ్చింది. 1820వ సంవత్సరం మే 12న ఇటలీలోని ఫ్లోరెన్స్‌లో జన్మించింది. తల్లి నైటింగేల్ నీస్మిత్, తండ్రి విలియం ఎడ్వర్డ్ షోర్‌లు. తనతో పాటు ఇద్దరు అక్కచెల్లెళ్లు ఉండేవారు. ఆరోజుల్లో ఆస్పత్రులు అద్వాన్న స్థితిలో ఉండేవి. అప్పట్లోనే నర్సు వృత్తిని చేపట్టడానికి ఫ్లోరెన్స్ నిశ్చయించుకుంది. ఆమెను నర్సింగ్ వృత్తి నుంచి దృష్టిని మరల్చాలన్న ఉద్దేశ్యంతోనే తల్లిదండ్రులు ఆమెను ఇటీలికి పంపారు. అక్కడ ఆమెకు సిడ్నీ హెర్బర్ట్ పరిచయమయ్యాడు. ధనికులు పేద వారికి సేవచేయాలని ఆయన పదేపదే చెప్పడంతో ఫ్లోరెన్స్ నర్సింగ్ వృత్తిని చేపట్టాలని నిర్ణయించుకుంది. 1851లో జర్మనీ వెళ్లి క్రిస్టియన్ నర్సింగ్‌స్కూల్‌లో 3నెలల పాటు శిక్షణ పొందింది. 1853లో నైటింగేల్ అనే ఓమిత్రుడు ఆమెను అశక్తులైన వృద్ధులకోసం ఉన్న లండన్ ఆస్పత్రిలో పనిచేయమన్నాడు. దీంతో ఆమె సరే అనడంతో లండన్ ఆస్పత్రిలో ఆమె ఎన్నో మార్పులు చేసింది. అంతలో 1854-56లో క్రిమియాలో ఘోర యుద్ధం జరిగింది. ఫ్లోరెన్స్ వచ్చి తోటి నర్సులతో పాటు యుద్ధంలో గాయాలైన సైనికులకు నిరుపమానమైన సేవలందించింది. సాటి నర్సులు ఫ్లోరెన్స్‌తో ఉన్నప్పుడు విసుక్కునే వారు. కానీ ధనిక కుటుంబం నుంచివచ్చిన ఆమె ఈపనిని ఎంతో ఇష్టంతో చేసేది. ఎంతో గుండె నిబ్బరంతో, చిమ్మచీకట్లో కూడా చేతిలో లాంతరు తీసుకెళ్లి సేవలు చేసింది. అందుకే ఆమెను లేడీ విత్‌ది లాంఫ్ అనేవారు. మొదట్లో అధికారులు జ్వలించి పోయేవారు. తర్వాత ఆమె నిరుపమాన సేవలకు ముగ్దులయ్యారు. వారికి రోజు, రోగులకు కావాల్సిన మందులు పరికరాలు పంపమని అభ్యర్థనలు పంపి తెప్పించేది. రాత్రివేళల్లో అహర్నిశలు కష్టపడి పనిచేసేది. ఆమె ఎక్కడికి వెళ్లినా సైనికులు ఆమెకు పుష్పగుచ్చం అందించే వారు. అది చూసి తోటి డాక్టర్లు, నర్సులు అసూయ చెందేవారు. అయినా ఆమె తన సేవలను మానకుండా చేస్తూండగా ఒకనాడు సృహతప్పి పడిపోయింది. సైనికులకు వచ్చిన జ్వరమే ఆమెకు వచ్చింది. కాసిల్ ఆస్పత్రిలో ఆమెను రోగిగా చేర్చుకున్నారు. ఆమెను చూసి మిగతా రోగులు, కన్నీరు కార్చారు.కొంచెం బాగా అవగానే ఆమె తిరిగి క్రిమియా స్కూటారి ఆసుపత్రుల మధ్య తిరుగుతూ రోగులకు సేవలందించింది. గ్రంధాయాలు అందుబాటులో ఉంచి, అక్షరాస్యతను పెంచేది. ఆమె నోట్స్ ఆన్ హాస్పిటల్స్, నోట్స్ ఆన్ నర్సింగ్, అనే గ్రంధాలను రాయడమే కాకుండా విక్టోరియారాణికి, ప్రభుత్వ అధికారులకు ఆస్పత్రిల్లో మెరుగైన వసతులు కల్పించాలని అభ్యర్ధనలను పంపింది. అప్పటి నుంచే నర్సులకు తప్పనిసరిగా శిక్షణను ఇవ్వడం ప్రారంభమైంది. 1860 జూన్ 24న నైటింగేల్ ట్రైనింగ్ స్కూల్ ఫర్ నర్సెస్ అనే సంస్థను లండన్‌లో స్థాపించారు. ఆమెనూ మదర్ ఆఫ్ మెదరన్ నర్సింగ్'గా గుర్తించారు. భారతదేశానికి కూడా ఆమె ఇతోధిక సేవలందించింది. 1859లో విక్టోరియా రాణి ఆరోగ్య సంస్కరణల కోసం ఒక కమీషన్ను నియమించింది.చెన్నై నగరపు మేయర్ మహిళలకు నర్సుల శిక్షణను ప్రోత్సహించారు.

# జోరుగా క్రికెట్ బెట్టింగ్‌లు

## ఐపిఎల్ సీజన్లో నగరం నుంచి గ్రామీణ ప్రాంతాలకు విస్తరించిన బెట్టింగులు

## నెట్ పాయింట్లు హోటళ్లు, రెస్టారెంట్లు, ప్రైవేటు కార్యాలయాలే అడ్డా

## మూడు రకాల క్రికెట్ బెట్టింగ్‌లతో రోజు కోట్లలో పందాలు

**ఒంగోలు క్రైమ్, మే 11, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ జోరందుకుంది. ఐపీఎల్ దానాధన్ టోర్నమెంట్‌తో రెక్కలు తొడిగంది. ఈ ఉచ్చులో చిక్కుకొని అనేక మంది బయటకు రాలేకపోతున్నారు. ఆర్ధికంగా మానసికంగా చితికిపోతున్నారు. ఈ బెట్టింగ్‌ల కోసం యువత, విద్యార్థులు అడ్డదారులలో బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. క్రికెట్ బెట్టింగ్ మూడు రకాలుగా జరుగుతుంది. అందులో ఒకటి యాప్‌ల ద్వారా కాగా మరొకటి ఏజెంట్లు, ఇంకొకటి హ్యాండ్‌న అంటూ హ్యాండ్ నడుస్తోంది. కొంతమందికి యాప్ డౌన్లోడ్ చేసుకుని ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతున్నారు. ఇందులో ఏజంట్లు ద్వారా జరిగే బెట్టింగ్ అధికం. క్రికెట్ బుకీలు ఏజెంట్లుగా నమ్మకస్తులను నియమించుకుంటున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, బడ్డీ కుట్ల నిర్వాహకులు, నెట్ షాపు పాయింట్లు కొన్ని వ్యాపార సంస్థల కార్యాలయాలు తదితర ప్రాంతాల్లో వారిని ఏజెంట్లుగా ఏర్పాటు చేసుకున్నారు. వారికి భారీగానే జీతం కూడా చెల్లిస్తున్నారు. కొన్ని చోట్ల స్థానికంగా ఉండే యువకులు గ్రూపులుగా ఏర్పడి ఈ వ్యహారాన్ని నడుపుతున్నారు. నగదు చెల్లింపులు గ్రూపునకు నాయకత్వం వహించిన యువకుడి ద్వారా జరుగుతుంది. మ్యాచ్ ప్రారంభ సమయంలో కొంతమంది ఏజెంట్లు ఫోన్లో ద్వారా తమ పందెం చెబుతారు. నగదు లావాదేవీలన్ని ఆన్‌లైన్‌లోనే జరుగుతాయి. మరి కొంత మంది మ్యాచ్ ప్రారంభం కాగానే పందెం రాయుళ్ల వద్దకు వచ్చి వారి పందెం కన్ఫామ్ చేసుకుని నగదు తీసుకెళ్తుంటారు. మరుసటి రోజు ఉదయం గెలిచిన వారు వద్దకు నగదును అందజేస్తారు. బార్లు, హోటళ్లు, రెస్టారెంట్లు, పందాలు వేసే వారు చేరి మ్యాచ్ పూర్తి అయ్యే వరకు అక్కడే సరదాలు వేసే వారు చేసి మ్యాచ్ పూర్తి అయ్యే వరకు అక్కడే సరదాలు చేసి డబ్బులు వచ్చిన వారు ఆనందంతో పోగొట్టుకున్న వారు దు:ఖంతో వెళ్తున్నారు. దీంతో బార్లకు ఏపీఎల్ జోరు భాగా వచ్చి వచ్చింది. కాగా యాప్‌ల ద్వారా పందెం వేయాలంటే దాని నిర్వహించే వారి ఖాతాలో సదరు వ్యక్తి రూప్ పది వేలు డిపాజిట్ చేయాలి అలా అయితేనే అవకాశం ఉటుంది. ఏజెంట్లు ద్వారా అయితే ఇంకో విధంగా వీరు పందెం రాయుళ్ల వద్ద రూపు పది వేల నుంచి రూపు పది లక్షల వరకు డిపాజిట్లు రూపంలో వసూళ్ల చేస్తారు. ఆ సమయంలో బెట్టింగ్ రాయుళ్ల సెల్‌ఫోన్ నెంబర్లు తీసుకుంటారు. ఆట ప్రారంభమయ్యే ముందు ఫలానా నెంబర్లలో తామున్నామంటూ సమాచారం ఇస్తారు. ఆ రోజుకి ఆ నెంబర్లతోనే ఫోన్ ద్వారా బెట్టింగ్ నిర్వహిస్తారు. ఇలా ప్రతి రోజు మారుస్తుంటారు. పందెం కాసే వారి డిపాజిట్ సొమ్ము అయిపోతే మళ్లీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. హ్యాండ్‌లో రెండు రకాలుగా పందెం జరుగుతుంది. గ్రూపులుగా గ్రూపులుగా తయారై ఒకటి, కొందరు మధ్య వర్తులుగా వ్యవహారించి తమకు తెలిసిన వారితో పందెం కాయిస్తారు. ముందుగానే డబ్బులు వసూళ్లు చేసి గెలిచిన వారి వద్ద కమీషన్ తీసుకుని చెల్లిస్తుంటారు. గతంలో క్రికెట్ బెట్టింగ్ గెలుపోటములపై ఎక్కువగా నడిచేవి కానీ ఇప్పుడు బంతి బంతికి, పరుగు పరుగుకు



ఒక రేటు ఉంటుంది. ఈ బంతి బౌండర్ దాటుతుందని ఫలానా ఆటగాడు ఇంత స్కోర్ చేస్తాడని బౌలర్ వికెట్ తీస్తాడని ఇలా రకరకాలుగా పందెలు కాస్తున్నారు. అందుకు సంబంధించిన ఆన్‌లైన్‌లో పేపర్ అన్ పేపర్ అనే రెండు ఆప్షన్లు ఉంటాయి. పేపర్ అని ఆప్షన్ చేసిన వారికి వారు చెప్పినట్లు జరిగితే అతను వేసిన పందెంపై మూడు శాతం అదనంగా వస్తుంది. ఏజెంట్ల ద్వారా జరిగే బెట్టింగ్‌లు కూడా ఇంచుమించు ఇలాగనే ఉంటాయి. ఇందులో బెట్టింగ్ కాసిన వ్యక్తి గెలిస్తే అతనికి రెండు శాతం అదనంగా చెల్లిస్తారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో బెట్టింగ్ నడుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇది జోరుగా కొనసాగుతోంది. ఒంగోలు అయితే ప్రతి సెంటర్‌లోనూ ఈ బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. ఈ క్రికెట్ బెట్టింగ్‌కు ఎక్కువగా యువకులు, విద్యార్థులు బానిసలు అవుతున్నారు. స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉండటంతో ఈ బెట్టింగ్ ఉచ్చులో చిక్కుకొని బంగారు భవిష్యత్తును ఆసనం చేసుకుంటున్నారు. కూలినాలి చేసుకునే వారు సైతం అత్యాశతో ఈ ఊబిలోకి దిగుతున్నారు. ఆర్ధికంగా మానసికంగా ఇబ్బందులు పాలవుతున్నారు. కొందరు రూ.100కు పది రూపాయలు వడ్డీ చొప్పున అప్పులు తీసుకొని పందెం కాస్తున్నారు. బెట్టింగ్‌లో ఓడిన వారు వడ్డీలు చెల్లించలేక ఆస్తులు అమ్ముకుంటున్నారు. గతంలో అనేక మంది ఆత్మహత్యలు కూడా చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. క్రికెట్ బెట్టింగ్‌లు విషయంలో పోలీసులు అంటే ముట్టనట్లు వ్యవహారిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఒంగోలు నగరంలో ఈ తరహా బెట్టింగ్‌లపై విచారణ చేపట్టి అడ్డుకోకపోతే చాలా మంది నష్టపోయే ప్రమాదాలు ఉన్నాయి. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ రైలు రెచ్చిపోతుండటంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ ఉత్కంఠ భరితంగా సాగుతుండటంతో పందాలు కూడా రోజు కోట్ల రూపాయలు నడుస్తున్నాయి. బుక్కీలు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఎక్కడ నేరుగా డబ్బు మార్పిడి లేకుండా జాగ్రత్త పడుతున్నారు. వ్యవహారమంతా ఆన్‌లైన్ ఫోన్లలో సాగిస్తున్నారు. ఎక్కవ మంది మ్యాచ్ గులుపు మీద పందాలు వేస్తున్నారు. ఇలాంటివి హ్యాండ్ జరుగుతున్నాయి. యాప్‌ల్లో మాత్రం టాస్ విన్నింగ్ నుంచి ప్రతి బాల్‌కు పందాలు నడుస్తున్నాయి. ఏ ఆటగాడు ఎన్ని పరుగులు తీస్తాడన్నట్టుతో పాటు ప్రతి బాల్‌పై పందెం కాస్తున్నారు. ఈ క్రికెట్ బెట్టింగ్‌లు పుణ్యమా అని చోటు చేసుకుంటున్న పరిణామాలు పరిశీలిస్తే ఇటీవల ఒంగోలు గాంధీ రోడ్డులోని జ్యూవెలరీ షాపులో గత నెల 22న చోరీ జరిగింది. 200 గ్రాముల బంగారం, రూ.3లక్షల నగదు అపహరణకు గురైంది. ఈ కేసులో దొంగను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. చోరీ సొత్తు ఆ యువకుడు క్రికెట్ బెట్టింగ్ కాసినట్లు తేలింది. అందుకోసమే దొంగతనాలు చేస్తున్నట్లు కూడా పోలీసులకు వెల్లడించాడు. అదే విధంగా నగరంలో క్రికెట్ బెట్టింగ్ వేసి నగదు చెల్లించని ఒక యువకుడిని గత నెలలో కొందరు కిడ్నాప్ చేశారు. రెండు రోజులు చిత్రహింసలకు గురి చేశారు. అనంతరం వీడియో కాల్‌లో ఆయన తల్లికి చూపించారు. ఆమె పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసి కొంత మందిని అరెస్టు చేశారు. అలాగే బెట్టింగ్‌లు కోసం అధిక వడ్డీలతో అప్పులు చేస్తున్న యువత విద్యార్థులు అనేక మంది ఆర్ధికంగా అష్టకష్టాలను ఎదుర్కొంటున్నారు. మరి మరి కొంత మంది తప్పుడు మార్గాలను ఆశ్రయించి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మరి కొంతమంది అధిక మొత్తంలో పందాలు కాసి ఆర్ధికంగా చితికిపోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు,ఎస్‌బీ అధికారులు బెట్టింగ్ రాయుళ్ల వ్యవహార శైలి పై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా కొంతమేర క్రికెట్ బెట్టింగ్‌లు భారీ నుంచి కొంతమేర కొద్దిమందిని కాపాడవచ్చు.



క్రికెట్ అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులతో ముఖ్యమంత్రి ఆత్మీయ సమావేశం

**విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త** వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రపంచ కప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు రూ. 10 లక్షల చొప్పున నగదు బహుమతి ప్రతిభ ఉన్న క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి తగిన ప్రోత్సాహం ఉంటుందని ప్రకటించిన ముఖ్యమంత్రి వైజాగ్ స్టేడియం వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహం ఆవిష్కరణ చేశారు.

# 23వేల మంది రైతులకు 43270 ఎకరాల చుక్కల భూములకు విముక్తి !

## ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

## చారిత్రాత్మక ఘట్టానికి కావలి వేదిక కావడం అదృష్టం

## వ్యవసాయ శాఖామాత్యులు కాకాని

**నెల్లూరు (కావలి) మే 11 ప్రభాతవార్త** 23వేల మంది రైతులకు 43270 ఎకరాల భూములను 22ఎ నిషేధిత భూముల జాబితాలోనుంచి తొలగించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందచేసే చారిత్రాత్మక ఘట్టానికి కావలి పట్టణం వేదిక కావడం మనందరి అదృష్టమని వ్యవసాయశాఖామాత్యులు కాకాని గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సిఎం కావలి పర్యటనకు సర్వం సిద్ధమని ఆయన తెలిపారు. మంత్రి కాకాని, ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలసిన రఘురామ్‌లు గురువారం సాయంత్రం కావలిలో సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. సిఎం బహిరంగ వేదిక వద్ద మీడియాతో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర రైతాంగానికి శుక్రవారం పండుగరోజన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న చుక్కల భూముల సమస్యకు సిఎం విముక్తి కలిగిస్తున్నారన్నారు. అసాధారణ నిర్ణయం తీసుకున్న ముక్యమంత్రికి ఘనస్వాగతం పలికేందుకు కావలి పట్టణం ముస్తాబయ్యిందన్నారు. సిఎంకు ఘనస్వాగతం పలికేందుకు రైతులందరూ ఎదురు చూస్తున్నారన్నారు. చుక్కలభూముల సమస్యను పరిష్కరించి రైతుపక్షపాతిగా జగనన్న ముద్రవేసుకున్నారన్నారు. రాష్ట్రంలో అకాలవర్షాలతో దెబ్బతిన్న రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. రంగుమారినా, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. పంట నష్టపోయిన రైతులకు భీమా, ఇన్‌ఫుట్ సబ్సిడి త్వరలో అందచేస్తామన్నారు. ఏ ఒక్కరైతు నష్టపోకుండా ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

**పొలిటికల్ టూరిస్ట్‌లు చంద్రబాబు, పవన్ కళ్యాణ్....**

చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు పొలిటికల్ టూరిస్ట్‌లని మంత్రి కాకాణి అభివర్ణించారు. వారు వస్తుంటారు.. పోతుంటారన్నారు. హైదారాబాద్‌లో ఇల్లు కట్టుకుని కాలం గడపాల్సిందేనన్నారు. అంతేతప్ప వారివల్ల ఈ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలసిల రఘురామ్, ఎమ్‌సి ఛైర్మన్ సన్నెబోయిన ప్రసాద్, వైసిపి నేతలు జనిగర్ల మహేంద్రయాదవ్, అయ్యవారు కృష్ణారెడ్డి, చెన్ను ప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# అన్నదాతను ఏడిపిస్తున్న జగన్

## - అన్నం పెట్టే రైతన్న కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదు - నన్ను కలిసిన రైతులను వేధిస్తే తీవ్ర పరిణామాలు చవిచూడాల్సి వస్తుంది.. ఖబడ్దార్

## మీడియా సమావేశంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

**రాజమహేంద్రవరం, మే 11, ప్రభాతవార్త:** అన్నదాత సంక్షేమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి విస్మరించారని, నిత్యం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న రైతన్నను కనీసం ప్రకృతి వైఫరీత్యాలలో కూడా పట్టించుకోకపోవడం అత్యంత దారుణమని జనసేన పార్టీ వ్యవస్థాపకుడు కొణెదల పవన్ కళ్యాణ్



అన్నారు. అన్నం పెట్టే రైతు తరచూ కన్నీరు పెట్టడం రాష్ట్రానికి మంచిది కాదని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. తూరు ్పగోదావరి జిల్లాలో అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను, పంట పొలాలను పరిశీలించడానికి వచ్చిన ఆయన గురువారం రాజమహేంద్రవరం నగరం ఏవీ అప్పారావు రోడ్డులోని జనసేన నూతన కార్యాలయంలో రైతులతో ముఖాముఖీ నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ విభజన జరిగినప్పటి నుంచి ఉభయ గోదావరి జిల్లాలు పచ్చగా ఉంటాయన్నారని తెలిపారు. అయితే క్షేత్రస్థాయి పర్యటనలో సకాలంలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం, వ్యవసాయశాఖ మంత్రి పర్యటించకపోవడం, ముఖ్యమంత్రి స్పందించకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. రుణమాఫీ వద్దని, పావలా వడ్డీకి ఎకరానికి రూ.25వేలు రుణం ఇస్తే సరిపోతుందని రైతులు చెబుతున్నారని తెలిపారు. గోనె సంచులు ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రతీ రైతుకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ప్రతీ గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. జనసేనకు ఆవేదన చెప్పిన రైతులను వేధిస్తే వైసీపీ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం నడిబొడ్డు నుంచి హెచ్చరిస్తున్నా.. రైతులపై లాఠీచార్జీలు చేసినా.. బైండోవర్ కేసులు పెట్టినా వైసిపి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు.ఆయన వెంట పార్టీ జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ తదితరులు ఉన్నారు.

# బెజవాడలో బిటెక్ విద్యార్ధిది ఆత్మహత్యే

## ఇఎంఐ డబ్బు వాడుకున్నాడని తండ్రి మందలించినందుకే ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడి

## ఆత్మహత్యకు ముందు కూడ తల్లిదండ్రులతో మాట్లాడిన జీవన్

**విజయవాడ క్రైం,మే 11,ప్రభాతవార్త** బెజవాడ,పెద పులిపాక వద్ద మూడొంతులు పైతగా కాలిపోయిన జీవన్ ఆత్మహత్యకు పాల్పడినట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జమ్ములమూడి జీవన్ విజయవాడ లోని పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. తల్లిదండ్రులు నాగమణి, సుధాకర్‌లు, వీరి స్వగ్రామం తోట్లవల్లూరు మండలం,వల్లూరిపాలెం.కొంత కాలం క్రితం వీరు నగరానికి ఇచ్చి క్రీస్తురాజపురంలో ఉంటున్నారు. తండ్రి సుధాకర్ ఒక అపార్ట్‌మెంట్‌లో వాచెమెన్‌గా పనిచేసేవాడు. సుధాకర్ ఇటీవల లోన్ కట్టమని జీవన్‌కు రూ.12వేలు ఇవ్వగా వాటిని జీవన్ తన స్వంత అవసరాల నిమిత్తం వాడుకున్నాడు. అది తెలిసిన సుధాకర్ తన కుమారుడు జీవన్‌ను మందలించాడు. దాంతో తీవ్ర ఆవేదనకు గురైన జీవన్ సోమవారం ఇంటి నుండి వెళ్ళి తన స్నేహితుని ఇంటిలో బస చేసి,మంగళవారం ఉదయం తన ఇంటికి వచ్చాడు. సాయంత్రం స్నేహితుడి పుట్టిన రోజు పార్టీ ఉందని తల్లికి చెప్పి బయటకు వెళ్ళాడు. తన ఇన్‌స్ట్రాగాం ఖాతాలో బహుశా ఇదే తన చివరి రోజని పోస్ట్ పెట్టగా,అతని స్నేహితుడు అది చూసి వ్యంగంగా పోస్ట్ చేస్తే,రాత్రికి తెలుస్తుందిలే అని జీవన్ పోస్ట్ పెట్టాడు. శ్యాం పుట్టినరోజు సందర్భంగా గురునానక్ కాలనీ లోని ఓ హోటల్‌లో జరిగిన పార్టీకి హాజరయ్యాడు. పార్టీ ముగిసాక 11 గంటలకు ఇంటికి వస్తానని తల్లికి ఫోన్ చేసి చెప్పాడు. పార్టీ అనంతరం స్నేహితులతో కలిసి అక్కడే నిద్రపోయాడు. హఠాత్తుగా అర్ధరాత్రి 12.30కు స్నేహితుడిని నిద్రలేపి ద్విచక్ర వాహనం తాళాలు తీసుకొని బయటకు వచ్చాడు.తెల్లవారుజామున యనమలకుదురు లోని ఒక బంకులో పెట్రోల్ సీసాలో పోయించుకున్నాడు. తండ్రి మొబైల్‌కు ఫోన్ చేసి ఈఎంఐ డబ్బు స్వంతానికి వాడుకొని ఇబ్బంది పెట్టానని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. నాన్నను జాగ్రత్తగా చూసుకోమని తల్లికి జాగ్రత్తలు చెప్పి, ఫోన్ పెట్టేయడంతో అనుమానించి తల్లి నాగలక్ష్మి పలుమార్లు జీవన్‌కు ఫోన్ చేసినప్పటికి ఫోన్ ఎత్తలేదు.అనంతరం చోడవరం కరువుకాల్వ కట్టకు ఫర్లాంగు దూరంలో డొంక రోడ్డులో పెట్రోల్‌ను తలపై నుండి పోసుకొని నిప్పంటించుకొని ఘటనా స్థలం లోనే మృతిచెందాడు. పెట్రోల్ బంకు నుండి ద్విచక్ర వాహనంపై ఒక్కడే బయలుదేరినట్లుగా మార్గ మధ్యలో ఉన్న సిసి కెమేరాల్లో విజువల్స్ దొరికాయి. పెనమలూరు పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఒక్క చాన్స్ అంటే నమ్మారు, ఏం జరిగిందో చూడండి

## సీమ రైతాంగంపై కనికరం లేని కఠినాత్ముడు జగన్: నారాలోకేష్

**జూపాడుబంగ్లా, మే 11 , ప్రభాతవార్త** ఒక్క చాన్స్ అంటే నమ్మి వైఎస్‌ఆర్ పార్టీకి ఓట్లు వేయడంతో నేడు ఏం జరుగుతుందో చూడండని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి చేపట్టిన యువగళం పాదయాత్ర నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజక వర్గంలోని జూపాడుబంగ్లా మండలంలోకి 96వ రోజు గురువారం ప్రవేశించడంతో తెదేపా కార్యకర్తలు ,నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని లోకేష్‌కు అడగడుగునా బ్రహ్మరథం పట్టారు. పాదయాత్రలో పసుపు దళం ఉత్సాహంగా లోకేష్ వెంట కదిలింది. మండ్లెంలో టిడిపి నాయకుడు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర ంలో కార్యకర్తలు లోకేష్‌కు గజమాలతో స్వాగతం పలికారు. తర్తూరు క్రాస్ రోడ్డు వద్ద గ్రామస్థులు యువనేతను కలిసి సమస్యలు విన్నవించుకున్నారు. మండ్లెం గ్రామ రైతుల జలదీక్షకు లోకేష్ సంఘీభావం ప్రకటించారు. మండె ్లం భాషా ్రపురం గ్రామాల రైతుల పొలాలకు నాగటూరు ఎత్తిపథకం నుండి సాగునీరు అందించాలని రైతులు లోకేష్ ద ృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన టిడిపి అధికారంలోకి రాగనే రైతుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక కొండలు,గుట్టలు, వాగులు, వంకలన్నీ మాయమైపోతున్నాయన్నారు. అక్రమ గ్రావెల్ తవ్వకాలతో అడ్డగోలుగా దోచుకోవడం వైకాపా నాయకులకు నిత్యక ృత్యంగా మారిందన్నారు. భాదితులపైనే ఎదురు కేసులు పెట్టడం రాజారెడ్డి రాజ్యాంగం ప్రత్యేకతని ఎద్దేవ చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం పెట్టిన తపుడు కేసులన్నింటిని ఎత్తివేస్తామన్నారు.క ృష్ణా నది చెంతనే వున్న మండ్లెం ప్రాంత రైతుల పొలాలకు సాగునీరు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. కరువు కోరల్లో చిక్కుకున్న రాయలసీమ రైతాంగాంపై కనికరం లేని కఠినాత్ముడు



జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. విధ్వంసక పాలకుడు జగన్ వినాశక చర్యలకు ప్రత్యేక సాక్షి తంగడంచలో నిలిచిపోయిన జైయిన్ ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నారు. అనంతరం బిసిలతో ముఖాముః కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిసిలు అడిగే ప్రశ్నలకు ఆయన సమయస్ఫూర్తితో జవాబు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు ఏరాసు ప్రతాపరెడ్డి, భూమా అఃలప్రియ, నంద్యాల పార్లమెంట్ నియోజక వర్గం ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి అధికార ప్రతినిధి కాకర్ల చిన్న వెంకటస్వామి, బండిజయ రాజు, జయసూర్య, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్,గిరీశ్వరరెడ్డి,మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, రవి కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# తనను మోసం చేశాడని ప్రేమించిన యువకుడిని హతమార్చిన ప్రియురాలు

**గోకవరం, మే 11, ప్రభాతవార్త:** నాలుగేళ్ల పాటు ప్రేమించి పెళ్లి చేసుకుంటానని చెప్పి.. ముఖం చాటేసిన ప్రియుడ్ని అర్ధరాత్రి ఇంటికి వెళ్లి మరీ ప్రియురాలు హత్య చేసిన ఘటన తూర్పుగోదావరి జిల్లా ్లలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిల్లా ్లలోని గోకవరం మండలం తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన ఒమ్మి నాగ శేషు (26) గ్రామంలో చిన్నపాటి పనులు చేసుకొని జీవనం సాగిస్తుంటాడు. రంపచోడవరం మండలం చిలకవీధికి చెందిన యువతి రాజమహేంద్రవరంలో చదువుతున్న సమయంలో నాగశేషుతో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో ఇరువురు నాలుగేళ్ల పాటు ప్రేమించుకున్నారు. నాగశేషు కుటుంబ సభ్యులు ఏడాది క్రితం గొల ్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన యువతితో నాగశేషుకు వివాహం జరిపించారు. అప్పటి నుంచి ఈ విషయాన్ని నాగశేషు ప్రియురాలి వద ్ద దాచి ఉంచాడు. ఇటీవల ప్రియురాలికి విషయం తెలియడంతో పలుమార్లు నాగశేషుతో గొడవ పడింది. ఈ నేపథ్యంలో నాగశేషుని ఏలాగైనా అంతమొందించాలనుకున్న ఆ యువతి తన స్నేహితుడు రాజవొమ్మంగి మండలం దూసరపాముకు చెందిన శివన్నారాయణతో కలిసి గురువారం తెల్లవారుజామున ప్రియుడు నాగశేషు ఇంటికి వెళ్లి డాబాపై నిద్రిసు ్తన్న నాగశేషును నిద్రలేపి గొడవకు దిగింది. దీంతో కొంతసేపు వారి ఇద ్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. గొడవ పెద్ ్దది కావడంతో ఆగ్రహావేశానికి గురైన యువతి తన వెంట తెచ్చుకున్న కతి ్తపీటతో నాగశేషుపై దాడి చేయగా ఆమెతో వచ్చిన తన స్నేహితుడు కర్రతో దాడి చేశాడని, దీంతో నాగశేషు తల్లి అడు ్డకునేందుకు ప్రయత్నించగా ఆమెని కర్రతో చేతులతో కొట్టా ్టరని పోలీసులు తెలిపారు. దీంతో పెద్ద్దగా కేకలు వినిపించడంతో స్థానికులు అక్కడకు చేరుకోగా రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న నాగశేషును 108 అంబులెన్స్‌లో రంపచోడవరం తరలిస్తుండగా మృతిచెందాడని తెలిపారు.

# సన్‌ఫ్లవర్ కొనుగోళ్లలో మార్క్‌ఫెడ్

**హైదరాబాద్ మే 11, ప్రభాతవార్త:** తెలంగాణ మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్) ద్వారా పొద్దుతిరుగుడు పంటను కొనుగోలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి మార్క్‌ఫెడ్ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలోని కామారెడ్డి, సంగారెడ్డి, సిద్ధపేట్ తదితర జిల్లాల్లో 18,500 ఎకరాల్లో పొద్దుతిరుగుడు పంటను రైతులు సాగు చేశారు.

# సీహారియర్ మ్యూజియం ప్రారంభం

**విశాఖపట్నం, మే 11, ప్రభాతవార్త**విశాఖపట్నం పర్యాటక అభివృద్ధిలో భాగంగా పది కోట్ల రూపాయల వ్యయంతో విశాఖ మెట్రో పాలిటన్ రీజియన్ అభివృద్ధి అథారిటీ ఏయూ కన్వెన్షన్ సెంటర్ పక్కగా నిర్మించిన సీ హారియర్ టూరిజం ప్రాజెక్టును ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహన్‌రెడ్డి గురువారం సాయంత్రం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మ్యూజియంలో ఏర్పాటు చేసిన యుద్ధ విమానం, ఇతర ప్రదర్శన అంశాలు పరిశీలించారు.

యంగ్ హీరో నాగచైతన్య, లీడింగ్ ఫిల్మ్ మేకర్ వెంకట్ ప్రభుల తెలుగు, తమిళ ప్రాజెక్టు కస్టడీ.. మోస్ట్ ఎవైటెడ్ మూవీస్‌లోఒకటి... కృతిశెట్టి కథనాయికగా నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్రీకన్ బ్యానర్‌పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీ నిర్మాణవిలువలు, సాంకేతిక నిపుణులతో ఈసినిమాను నిర్మించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. శ్రీనివాసచిట్టూరి నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. మే 12న విడుదల కాబోతున్న నేపథ్యంలో నాగచైతన్యతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..



# నా కెరీర్‌లో మంచి సినిమా అవుతుంది

**సినిమా పూర్తయ్యాక దర్శకుడు చెప్పింది వచ్చిందనకున్నారా?**
నాకు కథ ఏమిచెప్పారో అది తీశాను... మొన్ననే ఆర్ఆర్ అన్నీ అయ్యాక థియేటర్‌లో సినిమా చూశాను.. మంచి సినిమా ఇవ్వబోతున్నామనే కాన్ఫిడెన్స్ వచ్చింది..ఇది ఏ రేంజ్‌లో ఉంటుందనేది ప్రేక్షకుల తీర్పును బట్టి ఉంటుంది.

**చేసిన సినిమాల్లో తప్పొప్పులు గురించి ఆలోచిస్తారా?**
నటుడిగా నాకు నేనే తప్పులు వెతుకుతుంటాను. అదే నా ఇంప్రూవ్‌మెంట్ కూడ

**అరవింద్‌స్వామి నుంచి ఏం నేర్చుకున్నారు?**
అరవింద్‌గారికి స్క్రిప్టు పేపర్ ఏం ఇస్తారో దాన్ని ఓన్‌గా తన శైలిలో ఇంప్రూవ్‌మెంట్ చేసుకుంటారు.. పేకప్ అయ్యాక కూడ ఆ పాత్ర గురించే ఆలోచిస్తారు.. నైట్ మెసేజ్ కూడ ఫలానా సీన్ గురించి ఇలా ఉండాలంటూ చెబుతారు.

**కస్టడీలో పోలీసుగా ఫ్యాన్స్ ఏవిధంగా రిసీవ్ చేసుకుంటారు?**
నేను పర్టిక్యులర్‌గా పలానా పాత్ర అనేది చేయను.. కథను బట్టి పాత్రను బేరీజువేసుకుంటాను.. లవ్ స్టోరీలను గతంలో చేశాను. కంటిన్యూగా అవే చేస్తే నటుడిగా ఎదగలేను.. చైతన్య ఎలాటి కథలోని పాత్రలైనా బాగా చేస్తాడు అన్పించుకోవాలి..

**పోలీసు పాత్ర యాంగ్రీగా ఉంటుంది... అండర్ డాగ్ ప్లే చేయటానికి ఎలాంటి కేర్ తీసుకున్నారు?**
కానిస్టేబుల్ పాత్ర ఫస్టాఫ్‌లో ఎంజాయ్ చేసేవిధంగాఉంటుంది.. సెకండాఫ్‌లో వచ్చే సరికి కానిస్టేబుల్ గ్రోత్ మారుతూ ఉంటుంది..ఇది అందరికీ కనెక్ట్ అవుతుంది కూడ..

**నటి పరంగా కృతిశెట్టిలో మీరు గమనించింది ఏంటి?**
ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా పండించింది.. నటిగా తను చాలా మెచ్యూర్డ్ . తమిళం బాగా నేర్చుకుంది.

**మీరు తమిళ్ డబ్బింగ్ చెప్పారా?**
నటుడిగా వాయిస్ ముఖ్యం.. అందుకే తమిళంలో నేను డబ్బింగ్ చెప్పాను.. మొదట్లో చిన్నచిన్న లోపాలున్నా బాగానే చెప్పగలిగాను.

**అక్కినేని ఫ్యాన్స్ గొప్పగా ఫీలయేట్లు ఉంటుందా?**
నూరుశాతం వారికి పాజిటివ్‌గా ఉంటుంది.. అక్కినేని అభిమానులకు మంచి సినిమా ఇచ్చాననే నమ్మకం నాకుంది.

**కూల్‌గా ఉండే మీరు ఫెరోషియస్ పాత్ర ఎలా చేయగలిగారు?**
అది వృత్తిపరంగా చేస్తాం... కూల్ అనేది వ్యక్తిగతం.. ఏ నటుడికైనా వర్క్‌షాప్ చాలా ఉపయోగపడుతుంది.. అది నాకు ఉపయోగపడింది.. దానివల్ల బడ్జెట్ పరంగా నిర్మాత కొంత సేవింగ్ కన్పిస్తుంది..

**కస్టడీ 2 ఉంటుందా?**
ప్రేక్షకులు హిట్ చేస్తే తప్పకుండా చేస్తాం..

**అందరూ పాన్‌ఇండియా వైపు వెళ్తున్నారు?**
తెలుగు, తమిళ, ఆడియెన్స్‌నా టార్గెట్.



నటుడిగా వాయిస్ ముఖ్యం.. అందుకే తమిళంలో నేను డబ్బింగ్ చెప్పాను.. మొదట్లో చిన్నచిన్న లోపాలున్నా బాగానే చెప్పగలిగాను.

నేను సినిమాచూశా.. చాలా నమ్మకంతో ఉన్నా.. ఆడియెన్స్ ఎలా స్వీకరిస్తారో వారి తీర్పే ఫైనల్..

ఈచిత్రం నూరుశాతం అక్కినేని అభిమానులకు పాజిటివ్‌గా ఉంటుంది.. వారికి మంచి సినిమా ఇచ్చాననే నమ్మకం నాకుంది.

**కస్టడీ అనేది సీరియస్ యాక్షన్ సినిమా కదా..? మీకున్న ప్రజెంట్ మూడ్‌ను షూటింగ్‌లో ఎలా మ్యాచ్ చేస్తుకున్నారు.. మీకు అన్పించిన ఛాలెంజ్ ఏంటి?**
ప్రతి సినిమాకు రెండు నెలలు వర్క్ షాప్ చేస్తాను.. క్యారెక్టర్ ఎలా ఉండాలి.. అనేవి కథలోని కొన్ని సీన్స్‌ను 5డి కెమేరాతో షూట్ చేస్తాం.. ఈ కథ పరంగా కొంత మంది పోలీసు కానిస్టేబుళ్లను పరిశీలించారు.. కొంతమందిని కలిశాను కూడ.. ఇలాంటివి కొంత మంది దర్శకులు ఎంకరేజ్ చేస్తారు. అలా వెంకట్ ప్రభు నాకు ఫ్రీడమ్ ఇచ్చారు.. పోలీసు కానిస్టేబుళ్లను కలిశాక వారి కష్టాలు విన్నాక నాకే ఇన్‌స్పైరింగ్‌గా అన్పించింది.. అందుకే వారి కథలు చెప్పాలనుకున్నా.

**యాక్షన్ సినిమాల్లో పోలీసు పాత్రల్లో మీకు ఎవరు ఫేవరేట్?**
ఘర్షణ ఆల్ టైం... ఇక ఇంటర్నేషనల్ పరంగా జేమ్స్ బాండ్ 007 సినిమాలు అంటే ఇష్టం.

**మానాడు సినిమా తర్వాత ఈ సినిమా అనుకున్నారా?**
వెంకట్ ప్రభు గారి మానాడు సినిమాకు ముందే కస్టడీ కథ ఒకే అయ్యింది.. ఈ కథ నాకు చాలా ఎక్సయిటింగ్‌గా అన్పించింది.. అందుకే చేశాను.

**వెంకట్ ప్రభు దర్శకత్వంలోసినిమా చేశాక ప్రేక్షకులు, ఎలా రెస్పాండ్ అవుతారని అన్పిస్తుంది?**
నేను సినిమాచూశా.. చాలా నమ్మకంతో ఉన్నా.. ఆడియెన్స్ ఎలా స్వీకరిస్తారో వారి తీర్పు ఫైనల్.. నేను చేసే ప్రతి సినిమా డిఫరెంట్‌గా ఉంటుంది. ఇలాంటి రోల్ నాకు కస్టడీలో వర్కవుట్ అయిందిఅనుకుంటా.. ఈసినిమా తర్వాత పూర్తి భిన్నమైన సినిమా చేయబోతున్నా.

**యాక్షన్ పార్ట్ చేసేటపుడు ఎటువంటి కేర్ తీసుకున్నారు?**
యాక్షన్ సీన్స్ చాలా నాచురల్‌గా ఉంటాయి.. ఫైట్ మాస్టర్లతో రిహార్సల్స్ చేశాక షూట్‌కు వెళ్లాం... పైకి ఎగిరే సన్నివేశాలు, అండర్ వాటర్ వంటి సీన్స్ వారితో చర్చించాక చేసినవే.. కస్టడీ ట్రైలర్ టీజర్‌లోఅది మీకు కన్పిస్తుంది.. మనం ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రేక్షకులు ఇట్టే పట్టేస్తారు.. అందుకే యాక్షన్ పార్ట్ చాలా కీలకం

**ఈ సినిమాలో.. మీరు ఏ పాత్ర చేస్తున్నారు?**
నేను కానిస్టేబుల్‌గా నటించా..నా పాత్ర పరంగా వెంకట్‌ప్రభుతారుచెప్పింది చెప్పినట్టు తీశారు.. పూర్తి న్యాయంచేశాను. ఎంజాయ్ చేస్తూ చేసిన పాత్ర ఇది.

**తెలుగు దర్శకులతో నటించారు. తమిళ దర్శకుడిలో మీకు గమనించిన వ్యత్యాసం ఏంటి?**
ఒక్కో దర్శకుడిది ఒక్కో శైలి... వెంకట్‌ప్రభు గారి స్క్రీన్‌ప్లే చాలా వెరైటీగా ఉంటుంది.. మానాడు అనే సినిమాలో చాలా కన్‌ఫ్యూజ్ పాయింట్‌ను తేలిగ్గా చూపించేవారు.. మెచ్యూర్డ్ డైరెక్టర్ .





న్యూ ఫొటోషూట్ కృతిసనోన్

# ఈసారి పెర్ఫామెన్స్ బద్ధలైపొద్ది

'ఉస్తాద్ భగత్‌సింగ్' ఫస్ట్ గ్లింప్స్



గబ్బర్ సింగ్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్, స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్ర నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఇప్పటికే మొదటి షెడ్యూల్ పూర్తయింది. అలాగే మ్యూజిక్ సిట్టింగ్స్ కూడ మొదల య్యాయి.. ఇక ఇపుడు ఈ సినిమా నుంచి మాసివ్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసి అభిమానుల్లో ఉత్సాహం నింపారు మేకర్స్..ఈసారి కేవలం వినోదం మాత్రమే కాదు. అంటూ గబ్బర్ సింగ్‌ను మించి సంచలన విజయాన్ని అందుకోవటానికి పవన్ -హరీష్‌ల ద్వయం సిద్ధమవుతోంది.. కేవలం పవన కల్యాణ్ అభిమానులుమాత్రమే కాదు. తెలుగు సినీప్రేక్షకులు సైతం గబ్బర్ సింగ్ ప్రభంజనాన్ని అంత తేలికగా మర్చిపోలేరు. మే 11కే ఉస్తాద్ ఫస్ట్ గ్లింప్స్ విడుదలకావటం మరింత ప్రత్యేకంగా నిలిచింది. గురువారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు.. సాయంత్రం ఈ ఫస్ట్ గ్లింప్స్ అభిమానుల అంచనాలకు మించిఉంది.. ఏ కాలమున దర్మమునకు హాని కలుగునో.. అధర్మము వృద్ధి నొందునో... ఆయా సమయములయందు ప్రతి యుగమునా అవతారము దాల్చుతున్నాను. అంటూ ఘంటసాల గాత్రంతో భగవద్గీతలని శ్లోకంతో గ్లింప్స్ ప్రారంభమైంది.. అభిమానుల సమక్షంలో పండగలా జరిగిన ఈ వేడులో పవన్ వీరాభిమాని సతీష్ కోట చేతులమీదుగా గ్లింప్స్‌ను విడుదల ఏశారు.. ఈసందర్భంగా దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడారు. గబ్బర్‌సింగ్ మన పదేళ్ల ఆకలి తీరిస్తే.. గబ్బర్‌సింగ్ నుంచి భగత్‌సింగ్ వరకు ఇది 11 ఏళ్ల ఆకలి అన్నారు. ఈ క్షణం కోసం 11 ఏళ్లుగా ఎదురుచూస్తున్నానని అన్నారు. అందుకే ఈ ఎగ్జయిట్‌మెంట్‌ని ఫ్యాన్స్‌తో పంచుకోవాలని మీ సమక్షంలో గ్లింప్స్‌ను విడుదల చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నిర్మాత నవీన్ యెర్నేని, దర్శకుడు దశరథ్, చంద్రమోహన్, నిర్మాత ఎస్‌కెఎన్ తదితరులు పాల్గొన్నారు..


# 'హ్యాపీ ఎండింగ్'..రిలీజ్‌కు రెడీ ...

యశ్‌పూరీ, అపూర్వరావు జంటగా రూపొందుతున్న చిత్రం హ్యాపీ ఎండింగ్.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహిస్తునానరు. ఈచిత్రాన్ని హామ్స్ టెక్ ఫిల్మ్స్, సిల్లీ మాంక్స్ నిర్మించారు. త్వరలోనే విడుదలకు ముస్తాబవుతున్న హ్యాపీ ఎండింగ్ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది మూవీ టీం.. ఈ పోస్టర్‌ను చూడగానే ఆకట్టుకునేలా ఉంది.. టైటిల్ భిన్నంగా హీరో యశ్ కూర్చొని ఉండగా, వెనక గణపతి ఫొటో ఉంది.. ఒక మునీశ్వరడుతో పాటు విల్లునుఎక్కుపెట్టిన వ్యక్తి, విల్లు చేతబట్టి యుద్ధానికి వెళుతన్నాడా అనేలా మరోవ్యక్తి ఫొటోస్ కన్పిస్తుండగా, పోస్టర్‌లో ఏంటి బాబా శాపం ఇచ్చాడా.. అనే ట్యాగ్‌లైన్ ఆకట్టుకుంటోంది.. అన్ని వర్గాలకు నచ్చేలా ఉంటూనే యువతరాన్ని టార్గెట్ చేసుకుని రూపొందిన చిత్రమిది.. యష్ పూర్తి, అపూర్వ రావు, అజయ్ ఘోష్, విష్ణు ఓయ్, ఝాన్సీ, అనిత చౌదరి, హర్ష రోషన్,జియా శర్మ నటిస్తున్నారు.






# నాగశౌర్య 'రంగబలి' రిలీజ్ డేట్



యంగ్ అండ్‌ప్రామిసింగ్ హీరో నాగశౌర్య రంగబలి అనే ఆసక్తికరమైన ప్రాజెక్టు కోసం డెబ్యూ దర్శకుడు పవన్ బాసంశెట్టితో కలిసి పనిచేస్తున్నారు.. ఉగాది నాడు విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో, పల్లెటూరి నేపథ్యంలో సాగే కథతో రంగబలి ఫన్‌రైడ్‌గా ఉండబోతుందనే సూచనలను అందిస్తోంది.. విభిన్నమైన కాన్సెప్ట్‌లతో విభిన్నమైన చిత్రాలను తెరకెక్కించటంలో మంచి అభిరుచి ఉన్న ఎస్ఎల్‌వి సినిమాస్‌కు చెందిన సుధాకర్ చెరుకూరిఈచిత్రానిన అత్యంత వైభవంగా నిర్మిస్తున్నారు. లేటెస్ట్ అప్‌డేట్ ఏంటంటే.. రంగబలి జూలై 7న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల అవుతోంది. నాగశౌర్య ట్రెండీ గెటప్‌లోకన్పిస్తున్న పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ వార్తను అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాలో నాగశౌర్య విభిన్నమైన పాత్రలో నటిస్తున్నారు.. అందుకు ఆయన మేకోవర్ అయ్యా రు.. ఈచిత్రంలో ప్రముఖ సాంకేతిక నిపుణులు వివిధ క్రాఫ్టలలో పనిచేస్తున్నారు. ఈసినిమా షూటింగ్ చివరి దశలో ఉంది. హీరోయిన్, ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# వైష్ణవ్‌తేజ్ మూవీకి మ్యూజిక్ డైరెక్టర్‌గా ప్రకాష్‌కమార్...



తెలుగులో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్,పంజా వైష్ణవ్‌తేజ, శ్రీలీల, జోజు జార్జ్, అపర్ణా దాస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న పివి 104 (వర్కింగ్ టైటిల్)తో అలరిం చటానికి సిద్ధమవుతోంది... ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్న ఈచిత్రాన్ని శ్రీకరా స్టూడియోస్ సమర్పిస్తోంది.. శ్రీకాంత్ ఎన్.రెడ్డి ఈసినిమాతో రచయితగా, దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై రోజురోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి.. చిత్ర తారాగణంలోలేటెస్ట్ సెన్సేషనల్ టాలెంట్ శ్రీలీలతోపాటు, ప్రతిభగల నటీనటులు జోజు జార్జ్, అపర్ణాదాస్ చేరటంతో సినిమాపై అంచనాలు రెట్టింపయ్యాయి.. తన తొలి చిత్రం ఉప్పెనతో సంచలన విజయం అందుకున్న వైష్ణవ్‌తేజ్ విభిన్నమైన జోనర్‌లను ఎంచుకుంటున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు జివి ప్రకాష్‌కుమార్ రంగంలోకి దిగుతున్నారు.. ఈచిత్రానికి ఆయన సంగీతం అందించబోతున్నట్టు తాజాగా ప్రకటించారు. ఈచిత్రం అల్బమ్ కచ్చితంగా మరో పెద్ద చార్ట్‌బస్టర్ కానుందని యూనిట్ చెబుతోంది..

# 'మళ్లీ పెళ్లి' ట్రైలర్ రిలీజ్

'నవరసరాయ' డాక్టర్ నరేష్ వికె, పవిత్ర లోకేష్‌తో కలిసి మెగా మేకర్ ఎంఎస్ రాజు దర్శకత్వంలో చేసిన గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టు మళ్లీ పెళ్లి. మే 26న థియేట్రికల్ రిలీజ్‌కు సిద్ధమైంది... విలక్షణమైన కథాంశంతో తొలిసారిగా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రాన్ని విజయ కృష్ణ మూవీస్ బ్యానర్‌పై నరేష్ స్వయంగా నిర్మిస్తున్నారు. సినిమా టీజర్‌తోపాటు పాటలకు మంచిస్పందన వచ్చింది. గురువారం ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. ట్రైలర్ ఎలా ఉందంటే.. మూడు ప్రధాన పాత్రలను పరిచయంచేసేలా టీజర్ ఉంది.. ట్రైలర్ కథాంశాన్ని వెల్లడిస్తోంది. నరేష్ తన సహనటి పవిత్రా లోకేష్‌లో నిజమైన ప్రేమను తెలుసుకున్న సూపర్‌స్టార్., తోటి వ్యక్తికి కూడ చక్కటి భావాలు ఉన్నాయని గ్రహిస్తాడు.. ఇద్దరికీ అప్పటికే పెళ్లి అయింది మరియు పవిత్ర లోకేష్ నరేష్ పట్ల తన భావాలను దాచటానికి ప్రయత్నిస్తుంది.. నరేష్ మాజీ భార్య వనిత విజయ్‌కుమార్ మీడియాను ఆశ్రయించటంతో విషయాలు గందరగోళంగా మారాయి. కథాంశం చాలా ఆసక్తిని కలిగిస్తుంది మరియు కథనం మరింత ఆకర్షణీయంగా ఉంది. నరేష్, పవిత్ర లోకేష్‌పాత్రలను ఎంఎస్ రాజు ఆసక్తికంగా డిజైన్ చేశారు.. సూపర్‌స్టార్ పాత్రలోనరేష్ బాగా కన్పించారు.. పవిత్ర లోకేష్ తన పాత్రను సమర్ధవంతంగా పోషించారు.. మరికొందరు తమ తమ పాత్రల్లో కన్విన్సింగ్‌గా కన్పించారు.. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ, నాకు ఊహ తెలినప్పటి నుంచి విజయనిర్మలగారు, కృష్ణగారు



దేవుళ్లు, వారి మేకప్ చైర్‌లో కూర్చుని పండంటికాపురంకు మేకప్ వేసుకున్నానని అన్నారు. నటుడిని, కావాలనేది నా కోరిక, అలా నేను బాలనటుడిగా నటించిన పండంటి కాపురం 1972లో రిలీజ్ అయింది.. ఎస్వీ రంగారావు, వంటి హేమాహేమీల మధ్య నటించానని అన్నారు. 1973లో నాతో అమ్మగారు ఆలోచనలను పంచుకున్నారు. అందుకే ఆ బ్యానర్ విలువ తెలుసు.. ఇక మూడేళ్ల నాటి నుంచి ఎంఎస్ రాజుగారితో ట్రావెల్ అవుతున్నానని అన్నారు. రెబల్ కథతో సినిమా చేయాలనుకున్నా ఈ సినిమా కథ గురించి ఆలోచిస్తుండగా విజయలక్ష్మిమూవీస్ మరలా ప్రారంభించటానికి అద్భుతమైన కాన్సెప్ట్ కుదిరింది అన్పించింది.. అందుకే చేశామన్నారు. నటి పవిత్ర లోకేష్ మాట్లాడుతూ, విజయకృష్ణ ఫిలింస్ బ్యానర్‌లో సినిమాలు ప్రేక్షకులు ఎంజాయ్ చేసేలా ఉంటాయన్నారు. ఎంఎస్ రాజు మాట్లాడుతూ, ఈసినిమా థీమ్ ఏంటంటే.. ఫస్టాఫ్ కంటే సెకండాఫ్ బాగుండాలి. .అది సినిమాకే కాదు జీవితం కూడ అలాగే ఉండాలని అనుకుంటాం... ఇది ప్రపంచ సమస్య దీనిపైనే సినిమా తీయాలనుకుని చేసిందే మళ్లీ పెళ్లి అని అన్నారు.. జయసుధ,శరత్‌బాబు కీలకపాత్రలు పోషిస్తున్నారు... .ఈచిత్రంలో వనిత విజయకుమార్, అనన్య నాగళ్ల, రోషన్, రవివర్మ, అన్నపూర్ణ, భద్రం, యుక్త, ప్రవీణ్ యండమూరి, మదు తదితరులు నటిస్తున్నారు.. సినిమా ఎమోషన్స్‌తోపాటు వినోదం మరియు ఇతర అంశాలతో కూడి ఉంటుంది ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది.. ఈ వీడియో కుటుంబ సభ్యులన విశేషంగా ఆకట్టుకుంటోంది..

# ప్లేఆఫ్ ఛాన్స్ ఆ నాలుగు జట్లకే!



## మలిదశకు చేరుకున్న ఐపిఎల్ 2023సీజన్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ కీలకదశకు చేరింది. గ్రూపుదశ ముగింపునకు వస్తున్నా ప్లే ఆఫ్స్‌కు చేరేజట్ల విషయంలో ఒక క్లారిటీరాలేదు. ఢిల్లీకేపిటల్స్ మినహా ఇతర తొమ్మిదిజట్లు ఇంకా ప్లే ఆఫ్స్ రేసులోనే ఉన్నాయి. దీనితోగ్రూప్‌స్టేజ్‌లో చివరిమ్యాచ్‌లు మరింత రసవత్తరంగా సాగుతున్నాయి. ఇపుడు ఒత్తిడికి తలొగ్గకుండా గెలిచిన జట్లే ముందుకు వెళతాయి. తొమ్మిదిజట్లు ప్లేఆఫ్స్ రేసులో ఉన్నా కొన్ని జట్లకు ప్లే ఆఫ్స్ ఛాన్స్ మరింత ఎక్కువ ఉనానయి. డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ ధోనీ సారథ్యంలోని చెన్నై సూపర్‌కింగ్స్ జట్లు ప్లేఆఫ్స్ చేరడం ఖాయమైనట్లే. ఇప్పటికే 16 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్న గుజరాత్ టైటాన్స్ మరో మ్యాచ్‌గెలిస్తే ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. అలాగే ఢిల్లీపై విజయంతో 15 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ మరో మ్యాచ్ గెలిస్తేచాలు ప్లేఆఫ్స్ చేరుతుంది. ధోనీ సేన మలిదశకు చేరుకునే అవకాశాలు 98శాతం ఉన్నాయి. అదేసమయంలో క్వాలిఫయర్ వన్‌కు అర్హత సాధించేఛాన్స్‌లు 70శాతంవరకూ ఉన్నాయి. క్వాలిఫయర్‌లో గెలిచినజట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడినజట్టు ఫైనల్‌చేరడానికి ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టుతో నాకౌట్‌మ్యాచ్ ఆడాలి. ఆర్సీబీపై విజయం సాధించిన ముంబయి ఇండియన్స్ పాయింటన లపట్టికలో మూడోస్థానంలోకి రావడమేకాకుండాప్లేఆఫ్స్ ఛాన్స్‌ను మెరుగుపరచుకుంది. 11 మ్యాచ్‌ల్లో 12 పాయింట్లను ఖాతాలో వేసుకున్న రోహిత్‌సేన మిగిలినమూడు మ్యాచ్‌ల్లో గెలిస్తే నాకౌట్‌కు చేరుతుంది. రెండింట గెలిస్తే మాత్రం భారీ విజయాలుసాధించాలి. ముంబయికి ప్లేఆఫ్స్ 61శాతం ఉంటే ముంబయిక్వాలిఫయర్ వన్ ఆడే ఛాన్స్ 16 శాతం మాత్రమే.ఇక లక్నోసూపర్‌జెయింట్స్ పరంగాచూస్తే జట్టుఖాతాలో 11పాయింట్లు ఉన్నాయి.చెన్నైతోజరిగిన మ్యాచ్‌వర్షంవల్ల రద్దు కావడంతో లక్నోకు కలిసొచ్చింది. గుజరాత్‌చేతిలో 56 పరుగుల తేడాతో ఓడినా జట్టు ఇప్పటికీ ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఉంది. ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు 44% ఉన్నాయి. సూపర్‌జెయింట్స్ తదుపరిదశకు చేరుకోవాలంటే మిగిలినమూడు మ్యాచ్‌ల్లోనూ కచ్చితంగా గెలవాల్సి ఉంటుంది. లేదంటే ఇతర జట్ల ఫలితాలకోసం ఎదురుచూడాలి. ఇక రాజస్థాన్‌రాయల్స్‌కు ప్లేఆఫ్‌ఛాన్స్‌లు 25శాతంమాత్రమే. చివరిమూడు మ్యాచ్‌లు కోల్‌కత్తా, ఆర్సీబీ, పంజాబ్‌కింగ్స్‌తో ఆడుతున్న రాజస్థాన్ ఈమూడు గెలిస్తేనే అర్హత సాధిస్తుంది. ఇక కోల్‌కత్తాజట్టుకు ప్లేఆఫ్స్ ఛాన్స్‌లు 23శాతం మాత్రమే ఉన్నాయి. రాజస్థాన్‌పై మ్యాచ్ గెలిచి తీరాలి. తర్వాత చెన్నై లక్నోలను సైతం గెలవాల్సి ఉంటుంది. కోహ్లీకెప్టెన్సీలోని ఆర్సీబీ జట్టుకు ప్లేఆఫ్స్ అవకాశాలు 22శాతమే ఉన్నాయి. రాజస్థాన్, హైదరాబాద్, గుజరాత్‌జట్లపై భారీ విజయాలుసాధిస్తేనే జట్టు ప్లే ఆఫ్స్‌పై ఆశలుంటాయి. వరుస విజయాలతో సీజన్‌ల దూకుడుగా ఉన్న ప్లే ఆఫ్స్ చేరేఛాన్స్ మాత్రం పంజాబ్‌కింగ్స్‌కు 14శాతమే. పంజాబ్‌ప్లేఆఫ్ ఛాన్స్‌లు ఇపుడు ఢిల్లీచేతుల్లో ఉన్నాయి. ఇక పది మ్యాచ్‌ల్లో 4 విజయాలుసాధించిన సన్‌రైజర్స్ జట్టు తొమ్మిదోస్థానంలో ఉంది. జట్టు ప్లేఆఫ్స్ చేరేచాన్స్ 13శాతమే. నాలుగుమ్యాచ్‌ల్లో గెలిస్తేనే ప్లేఆఫ్స్‌కు చేరుతుంది. ఒక్కమ్యాచ్‌లో ఓడినా టోర్నీనుంచి నిష్క్రమించినట్లే. గుజరాత్‌జట్టుతో ఓడినా ఆర్సీబీ, ముంబయి, లక్నోలపై గెలిస్తే ప్లే ఆఫ్స్ ఆజట్లకు కష్టం అవుతుంది. ఇక ఢిల్లీకేపిటల్స్ అవకాశాలు కేవలం రెండుశాతమే ఉన్నాయి. ఏదైనా మిస్టరీ జరిగితే తప్ప ఆ జట్టు లీగ్‌నుంచి నిష్క్రమించక తప్పదు. చివరి మూడు మ్యాచ్లల్లో ఆజట్టు పంజాబ్‌తో రెండుసార్లు, చెన్నైతోను తలపడాల్సి ఉంటుంది.



## చిన్ననాటి కోచ్‌ను గుర్తుచేసుకున్న కింగ్‌కోహ్లీ

**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ తనకు అవకాశం వచ్చిన ప్రతిసారి తన కెరీర్‌లో చిననానాటి గురువు రాజ్‌కుమార్‌శర్మ పాత్ర ఎంతో ఉందని చెపుతుంటాడు. ఆయే తన సత్తా గుర్తించాడని ఇప్పటికే ఎన్నోసార్లుచెప్పాడు. కోహ్లీకి తొమ్మిదేళ్లవయసునుంచే రాజ్‌కుమార్‌వద్ద శిక్షణ తీసుకున్నాడు. చిన్నవయసులోనే కోహ్లీ ట్యాలెంట్ గుర్తించినరాజ్‌కుమార్‌శర్మ ఆతనికోసం ప్రత్యేకమైన కోచింగ్ రెజిమెన్‌తయారుచేసాడు.ప్రత్యేకశ్రద్ధతో కోహ్లీని తీర్చిదిద్దాడు. అదేకృషి ఇపుడు ప్రపంచం గర్వపడే విధంగా కోహ్లీ గొప్ప ఆటగాడిగా నితలిచాడు. తాజాగా మరోసారి రాజ్‌కుమార్‌శర్మకు కోహ్లీధన్యవాదాలు తెలిపాడు. తన కెరీర్‌లో రాజ్‌కుమార్‌శర్మ పాత్ర ఎంతోకీలకమని చెపుతూ సోషల్‌మీడియాలో ఎమోషనల్‌పోస్టుపెట్టాడు. ఇన్నేళ్లుగా తనకు మార్గదర్శనంచేస్తున్న ఆయనకు ధన్యవాదాలు చెప్పాడు. కొందరుక్రీడలు ఎప్పుడూ రెండో ఆలోచనగానే మిగిలిపోతాయనిఅలాంటిది ఆరంభంనుంచి నీసత్తాను ఎవరైనా నమ్మితే వాళ్లగొప్పతనాన్ని సెలబ్రేట్‌చేసుకోవడం చాలా ముఖ్యం అని ఫీలవుతానని కోహ్లీపోస్టుపెట్టాడు. కోచ్‌గానేకాకుండా ఒక మెంటార్‌గా నాక్రీడాప్రయాణంలో నావెంటే ఉండి మద్దతుగానిలిచిన రాజ్‌కుమార్‌శర్మసర్‌కు నేను జీవితాంతం రుణపడి ఉంటానని తన గురువకు ధన్యవాదాలుతెలిపాడు.

## ఫిట్‌నెస్‌తో ఉన్నా కెప్టెన్ బౌలింగ్‌ఛాన్స్ ఇవ్వడంలే: శార్దూల్‌ఠాకూర్

**న్యూఢిల్లీ:** ఫిట్‌నెస్‌సమస్యలతో తానుబాధపడుతున్నట్లు వస్తున్న వార్తల్లోనిజంలేదని కోల్‌కత్తా నైట్‌రైడర్స్ బౌలింగ్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్ అన్నాడు. ఫిట్‌గానే ఉన్నా తమ కెప్టెన్ బౌలింగ్ ఇవ్వడంలేదని తెలిపాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోఎనిమిది మ్యాచ్లఉ ఆడిన శార్దూల్‌ఠాకూర్ బ్యాటింగ్‌లో 109 పరుగులుచేస్తే బౌలింగ్‌లో 15 ఓవర్లుకూడా వేయలేదు. ఆరు ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు మాత్రమేతీసాడు. సీజన్‌మధ్యలో గాయంతో జట్టుకు దూరం అయిన శార్దూల్ తర్వాత రీఎంట్రీ ఇచ్చినా గతంలోలా ఎక్కువోవర్లు బౌలింగ్ చేయలేదు. దాంతో ఆతడు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నాడని ఇంగ్లండ్ వేదికగా ఆసీస్‌తోజరిగే డబ్ల్యుటిసి ఫైనల్ ఆడటం కష్టమేననే వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే శార్దూల్‌ఠాకూర్ తాను ఎందుకు బౌలింగ్‌చేయడంలేదో చెప్పాడు. మాజట్టునిండా ఆల్‌రౌండర్లు ఉన్నారని, 11 మందిలో ఎనిమిది మంది బౌలర్లు ఉన్నారని, నాతోపాటు ఆండ్రీ రస్సెల్, సునీల్‌నరైన్, వెంకటేశ్ అయ్యర్‌వంటి ఆల్‌రౌండర్లున్నారని కెప్టెన్ రాణాకూడా ప్రతి మ్యాచ్‌లో ఒకటిరెండుఓవర్లు బౌలింగ్‌చేస్తున్నాడని, సీజన్‌మధ్యలో చిన్నగాయం అయి తగ్గిందని శార్దూల్‌చెప్పాడు.



## ఐసిసి ర్యాంకుల్లో నంబర్‌త్రీ భారత్!

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదలచేసిన వన్డే ర్యాంకుల్లో భారత్‌మూడోస్థానానికి పడిపోయింది. ఆస్ట్రేలియా టీమ్ ప్రస్తుతం 118 పాయింట్లతో నంబర్‌వన్ స్థానంలో కొనసాగుతుండగా పాకిస్థాన్ టీమ్ 116 పాయింట్లతో రెండులో ఉంది. కానీ కేవలం ఒక పాయింట్ తేడాతో భారత్‌మూడోస్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. గత ఏప్రిల్‌లోన్యూజిలాండ్‌తో పాకిస్థాన్ జట్టు ఐదు వన్డేల సిరీస్‌ని తమ సొంత గడ్డపై ఆడింది. ఈ సిరీస్‌లో తొలినాలుగు మ్యాచ్‌ల్లో గెలిచిన పాక్ చివరి వన్డేలో ఓటమిపాలయింది. అయితే ఆసిరీస్‌ను 4:1తో దక్కించుకున్న పాక్ ఐసిసి వన్డే ర్యాంకింగ్స్‌లో రెండుకి చేరింది. మరోవైపు భారత క్రికెటర్లుప్రస్తుతం ఐపిఎల్ 2023లో ఆడుతున్నారు. దాంతో టీమిండియా మరికొన్నిరోజులు వన్డేలు ఆడే అవకాశం లేదు. వన్డే ర్యాంకింగ్స్‌లో ఈ మూడు దేశాలు టాప్3లో ఉంటే తర్వాత న్యూజిలాండ్ 104 పాయింట్లతోను, ఇంగ్లండ్ 101, దక్షిణాఫ్రికా 101, బంగ్లాదేశ్ 97, ఆఫ్ఘనిస్తాన్ 88, శ్రీలంక 80, వెస్టిండీస్ 72 పాయింట్లతో ఉన్నాయి. ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు అగ్రస్థానంలో ఉంటే ఇంగ్లండ్,న్యూజిలాండ్, పాకిస్థాన్‌తర్వాతస్థానాల్లో ఉన్నాయి. అలాగే టెస్టు ర్యాంకింగ్స్లఓను భారత్ నంబర్‌వన్‌స్థానంలో ఉంది. పాక్ మాత్రం ఆరోస్థానంలోకి పడిపోయింది.

## భారత్‌లో తమ జట్టు ఆడేందుకు మా సర్కారు ఒప్పుకోదు

### పాక్‌బోర్డుఛైర్మన్ నజీమ్‌సేథి



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2023 వేదిక, వివాదం తర్వాతజరిగిన పరిణామా లనేపథ్యంలో పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌నజమ్‌సేథీ సంచలన వ్యాఖ్యలుచేసాడు. వన్డే వరల్డ్‌కప్ 2023కోసం తమ జట్టు భారత్‌లో అడుగుపెట్టేందుకు పాకిస్థాన్‌ప్రభుత్వం ఒప్పుకోదని చెప్పాడు. పాకిస్థాన్ ఆడాల్సిన మ్యాచ్‌లు తటస్థ వేదికలపై నిర్వహిస్తేనే తాము ప్రపంచకప్ ఆడతామని లేదంటే లేదని తెగేసి చెప్పాడు. భారత్‌పాక్‌జట్లమధ్య ప్రపంచకప్ మ్యాచ్ అక్టోబరు 15న అహ్మదాబాద్‌లోని నరేంద్రమోడీ అంతర్జాతీయ స్టేడియంలో జరుగుతుందన్న ప్రచారంతో పిసిబిఛైర్మన్ వివరణ ఇచ్చాడు. ఆసియాకప్ వేదిక మార్పుతోనే వివాదం మొదలయిందని, భద్రతా కారణాలతో పాక్‌లో ఆసియాకప్ ఆడితే తాము పాల్గొనేదిలేదని బిసిసిఐ చెప్పింది. దీనితో పిసిబి వెనక్కుతగ్గింది. తటస్థవేదికపై అంటే యుఎఇ భారత్ ఆడాల్సిన మ్యాచ్‌లు నిర్వహించేప్రతిపాదన తెచ్చింది. ఒదుకు ఐసిసిఐ అంగీకరించింది. దీనితో మెగా టోర్నీ సజావుగా సాగుతుందనిభావించారు. అయితే ఆసియాకప్‌జరిగే సెప్టెంబరు మాసంలో యుఎఇలో ఎండలు అధికంగా ఉంటాయని సాకుగా చూపుతు శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాలు యుఎఇ ప్రతిపాదనకు ససేమిరా అంటున్నాయి. దీనితో రంగంలోకి దిగిన ఎసిసి, యుఎఇ పాక్‌లలోకాకుండా టోర్నీ మొత్తం శ్రీలంకలోనిర్వహించేప్రతిపాదన తెచ్చింది. ఈ ప్రతిపాదనకు పాక్‌బోర్డు అంగీకరించలేదు. భారత్ మ్యాచ్‌లను యుఎఇలో నిర్వహిస్తే తాము అంగీకరించినపుడు కొత్తగా శ్రీలంక, బంగ్లాదేశ్‌లు అనవసరమైన లొల్లిచేయడం సరికాదని చెపుతోంది. గతంలో ఐపిఎల్, ఆసియాకప్ టి20 టోర్నీలు ఆగస్టు, సెప్టెంబరునెలల్లో యుఎఇలో జరిగిన అంశాన్ని గుర్తుచేస్తూ కాదూ కూడదని టోర్నీని శ్రీలంకలోనిర్వహిస్తామంటే తాము నిష్క్రమిస్తామని పాక్‌బోర్డు బెదిరిస్తున్నది. అదే వ్యాఖ్యలను ఇపుడు నజీమ్‌సేథి కూడా చెప్పారు.



## తండ్రికాబోతున్న మాక్స్‌వెల్

**ముంబయి:** ఐపిఎల్ 2023లో మంచి ఫామ్ చూపిస్తున్న ఆర్సీబీ బెంగళూరు బ్యాటర్ గ్లెన్‌మ్యాక్స్‌వెల్‌కు మరో గుడ్‌న్యూస్ వినిపించింది. మ్యాక్సీ భార్య వినీరామన్ గర్భవతి అన్న సమాచారం తెలిసింది. ఈ వార్తను తన సోషల్‌మీడియాలో ఆమెప్రకటించింది. గత ఏడాది మార్చిలోనే వినీ, మ్యాక్సీలు పెళ్లిచేసు కున్న సంగతి తెలిసిందే. క్రిస్టియన్ తమిళ సాంప్రదాయాలప్రకారం వివాహంచేసుకున్న ఇద్దరికీ మగబిడ్డపుట్టబోతున్నట్లు వెల్లడించింది. సెప్టెంబరులో మా కన్నులపంట రెయిన్‌బోబేబీ పుట్టబోతున్నట్లు ప్రకటించేందుకు గ్లెన్,నేను చాలా సంతోషంగా ఉన్నామని, ఈజర్నీ అంత ఈజీగా సాఫీగా సాగలేదే ఆవిషయం గుర్తించడానికి కూడా ఈక్షణం చాలా ముఖ్యం అని వెల్లడించింది. వినీ పోస్టుపై టీమ్‌మేట్ కోహ్లీభార్య అనుష్కశర్మతోపాటు ఆరోన్‌ఫించ్‌భార్య అమీ ఫించ్,ఉస్మాన్‌ఖవాజా భార్య రాచెల్ ఖవాజా తదితరులు స్పందించారు. ఈ ప్రత్యేకసందర్భం పురస్కరించుకుని మ్యాక్స్‌వెల్ జంటకు అభినందనలు తెలిపారు.

# వాణిజ్యం

## అష్నీర్ గ్రోవర్‌పై ఎఫ్ఐఆర్ నమోదు..

**ముంబై, మే 11:** దేశంలో వేగంగా మార్కెట్లోకి చొచ్చుకొచ్చిన పేమెంట్స్ యాప్ భారత్ పే. అయితే ఈ కంపెనీని స్థాపించిన గ్రోవర్ కుటుంబం నాటకీయ కారణాలతో కంపెనీ నుంచి బయటకొచ్చిన విషయం విదితమే. అయితే తాజాగా భారత్‌పే మాజీ మేనేజింగ్ డైరెక్టర్ అష్నీర్ గ్రోవర్, ఆయన కుటుంబంపై ఎఫ్ఐఆర్ నమోదైంది. మోస, ఫోర్జరీ, నేరపూరిత కుట్ర వంటి 8 సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఎఫ్ఐఆర్‌లో గ్రోవర్‌తో సహా ఐదుగురు కుటుంబసభ్యులు రాడార్ కిందకు వచ్చారు. ఇందులో గ్రోవర్ భార్య మాధురీ జైన్ గ్రోవర్, అతని అన్నదమ్ములు శ్వేతాంక్ జైన్, దీపక్ గుప్తా, సురేష్ జైన్ ఉన్నారు. కుటుంబ సభ్యులు పొందే సేవలకు అనుసంధానించబడిన ట్రావెల్ ఏజెన్సీలకు గ్రోవర్ అక్రమ చెల్లింపులు చేశారని ఆర్థిక నేరాల విభాగం ఆరోపించింది. గ్రోవర్ 86 నకిలీ, తప్పుడు ఇన్



వాయిస్‌లను ఉపయోగించి నకిలీ మానవ వనరుల సలహాదారులకు గ్రోవర్, ఇతరులు రూ.7.6కోట్ల మేర అక్రమ చెల్లింపులు చేశారని ఆరోపించబడింది. ఈక్రమంలో సాక్ష్యాలను నాశనం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నేరం రుజువైతే గ్రోవర్ కుటుంబ సభ్యులకు గరిష్టంగా 10యేళ్ల జైలు శిక్ష పడనున్నట్లు తెలుస్తోంది. గ్రోవర్ కుటుంబ సభ్యులు ఫిన్‌టెక్ యూనికార్న్‌ను దాదాపు రూ.81 కోట్ల మేర మోసగించారని ఎఫ్ఐఆర్‌లో వెల్లడించబడింది. జనవరి 2022లో ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలు రావడంతో గ్రోవర్‌ను కంపెనీ మార్చిలో తొలగించింది.

## హిండెన్‌బర్గ్‌కు షాక్..అదానీకి అనుకూలంగా

**ముంబై, మే 11:** జనవరి చివర్లో అమెరికా సంస్థ హిండెన్‌బర్గ్ భారత బిజినెస్ టైకూన్ గౌతమ్ అదానీకి చెందిన వ్యాపారాలపై నివేదికను విడుదల చేసింది. ఈ నివేదిక భారత స్టాక్ మార్కెట్లలో కల్లోలాన్ని సృష్టించిన విషయం విదితమే. ఈ ఆరోపణల నేపథ్యంలో సెబి వంటి సంస్థలు కూడా నిజానిజాలను బయటకు తీసుకొచ్చేందుకు దర్యాప్తు ప్రారంభించాయి. తాము ఎలాంటి అవకతవకలకు పాల్పడలేదని ఇన్వెస్టర్లలో ధైర్యాన్ని నింపేందుకు అదానీ గ్రూప్ చేయని ప్రయత్నాలు లేవు. అప్పులను ముందుగా చెల్లించడం నుంచి విదేశీ ఇన్వెస్టర్లను ఆకర్షించడం వరకు అనేక ప్రణాళికలను అవలంబించింది. అయితే ఈ క్రమంలో మారిషస్‌లో ఉన్న బూటకపు కంపెనీల నుంచి డబ్బును అదానీ గ్రూప్ రీరూట్ చేసిందంటూ అతిపెద్ద ఆరోపణలను కూడా చేసింది. ఆ కంపెనీలను వినియోగించుకుని షేర్ ధరలను ప్రభావితం చేసిందని అదానీపై హిండెన్‌బర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. అయితే వీటికి తాజాగా గట్టి సమాధానం దొరికిందని చెప్పుకోవచ్చు. ఈ క్రమంలో మారిషస్ ఆర్థిక సేవల మంత్రి మహేన్ కుమార్ సీరుత్తున్ దేశ పార్లమెంట్‌లో కీలక కామెంట్స్ చేశారు. ఇవి ఆదానీ గ్రూప్‌కు ఊతమిచ్చేందుకు దోహద పడ్డాయి. తమ దేశంలో షెల్ కంపెనీలు ఉన్నాయంటూ అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ నిరాధారమైన, తప్పుడుఏ ఆరోపణలు చేసిందని మంత్రి వెల్లడించారు. మారిషస్ సిఇసిడికి కట్టుబడి ఉందని చెప్పారు. ఒక పార్లమెంట్ సభ్యుడు లిఖితపూర్వక నోటీసుకు మంత్రి ఇలా బదులిచ్చారు. చట్టం ప్రకారం షెల్ కంపెనీలకు మారిషస్‌లో అనుమతి లేదని మారిషస్ ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇప్పటి వరకు ఎలాంటి ఉల్లంఘనలు కనుగొనలేదని మంత్రి వెల్లడించారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ కమిషన్ హిండెన్‌బర్గ్ నివేదికను పరిగణన లోకితీసుకుందని, అయితే రెగ్యులేటర్ చట్టం గోప్యత నిబంధనకు కట్టుబడి ఉందని అందువల్ల వివరాలను వెల్లడించలేమని ఆయన అన్నారు. మొత్తానికి తమ దేశంలో ఎలాంటి షెల్ కంపెనీలు లేవని పార్లమెంట్ సాక్షిగా మారిషస్ ప్రభుత్వం చేసిన వ్యాఖ్యలు అదానీ గ్రూప్‌కు పెద్ద ఊరటను అందిస్తున్నాయి.



## మైక్రోసాఫ్ట్ ఉద్యోగులకు షాక్

**వాషింగ్టన్, మే 11:** మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల కష్టకాలం ఇంకా కొనసాగుతోంది. ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ యాజమాన్యం తాజాగా మరో షాకిచ్చింది. ఆర్థిక సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో ఈ యేడాది సంస్థలోని ఫుల్‌టైం ఉద్యోగుల జీతాలను పెంచబోమని తాజాగా స్పష్టం చేసింది. బోనస్‌లు, స్టాక్ అవార్డులు, ఇతర ప్రోత్సాహకాలు మాత్రం యధాతథంగా కొనసాగుతాయని చెప్పింది. ఈ జనవరిలో మైక్రోసాఫ్ట్ ఏకంగా 10వేల మందిని తొలగించిన విషయం విదితమే. ఈ విషయమై మైక్రోసాఫ్ట్ ప్రతినిధి తాజాగా స్పందిస్తూ, సంస్థ ఉద్యో



గులు, వ్యాపారం, భవిష్యత్తుకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. సంస్థలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్న తరుణంలో ఇది మరింత ఆవశ్యకమని చెప్పారు. సంస్థ సిఇఒ సత్య నాదెళ్ల సారథ్యంలో మైక్రోసాఫ్ట్ కృత్రిమ మేథపై దృష్టిసారించిన విషయం విదితమే. చాట్‌జిపిటి రూపకర్త ఓపెన్ ఏఐ సంస్థలో పెట్టుబడులు కుమ్మరించింది. అంతేకాకుండా ఏఐ ఉత్పత్తులను బింగ్ సర్చ్ ఇంజిన్‌తో పాటూ మైక్రోసాఫ్ట్ ఇతర ఉత్పత్తుల్లో సమ్మిళితం చేస్తోంది. మైక్రోసాఫ్ట్‌లో ప్రస్తుతం జరుగుతున్న ప్లాట్‌ఫాం షిఫ్ట్‌కు సంబంధించి ఉద్యోగులకు సత్య నాదెళ్ల ఇటీవలే ఓ లేఖ రాశారు. ఆర్థిక అనిశ్చితి, పెరుగుతున్న పోటీ, కృత్రిమ మేథ రంగంలో మార్పుల నేపథ్యంలో మైక్రోసాఫ్ట్‌లో కీలక మార్పులు జరుగుతున్నాయని ఆయన తన లేఖలో స్పష్టంగా పేర్కొన్నారు.

## మాన్‌కైండ్ ఫార్మాపై ఐటీ దాడులు..

**న్యూఢిల్లీ మే 11:** దేశీయ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన మాన్‌కైండ్ ఫార్మా కార్యాలయాలపై ఆదాయపు పన్ను అధికారులు దాడులు చేపట్టారు. అందిన సమాచారం ప్రకారం ఐటి శాఖ ఢిల్లీలోని కంపెనీ కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తోంది. ఈ వారం మార్కెట్లోకి ఐపిఒగా వచ్చి విజయవంతంగా స్టాక్ లిస్ట్ జరిగిన తర్వాత తాజా చర్యలు వచ్చాయి. అయితే కంపెనీ కార్యాలయాలపై ఐటి దాడుల నేపథ్యంలో కంపెనీ షేర్లు దాదాపు 5.5 శాతం మేర క్షీణించాయి. అయితే దీనిపై అటు ఐటి అధికారుల నుంచి కానీ, ఇటు కంపెనీ యాజమాన్యం నుంచి కానీ ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఎందుకు ఈ దాడులు జరుగుతున్నాయనే విషయంపై ఇప్పటి వరకు స్పష్టత లేదు. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, పన్ను ఎగవేత ఆరోపణలపై ఆదాయపు పన్ను శాఖ గురువారం మాన్‌కైండ్ ఫార్మా కార్యాలయాల్లో సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. డిపార్ట్‌మెంట్ ఢిల్లీలోని కంపెనీ ప్రాంగణాలు, సమీపంలోని ప్రదేశాలను శోధిస్తోంది. కంపెనీకి సంబంధించిన పత్రాలను తనిఖీ చేస్తోంది. ఈ క్రమంలో కొందరిని ప్రశ్నిస్తున్నట్లు వెల్లడైంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. తర్వాత పరిమిత శ్రేణిలో కదలాడుతూ ఆఖరికి ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం సెన్సెక్స్ 62,158.10 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై ఇంట్రాడేలో 62,168.22 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 35.68 పాయింట్లు క్షీణించి 61,904.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,357.80 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 18.10 పాయింట్లు క్షీణించి 18,297 పాయింట్ల వద్ద నిలిచింది. టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, మారుతి సుజుకి, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, యాక్సిస్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్ కంపెనీ, విప్రో, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్, భారతీ ఎయిర్‌టెల్, టాటా మోటార్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ, నెస్లే ఇండియా, ఐటిసి వంటి షేర్లు అత్యధికంగా క్షీణించాయి. నాలుగోత్రైమాసికంలో ఏసియన్ పెయింట్స్ ఆదాయం 11 శాతం పెరిగింది. నికర లాభంలో 44శాతంవృద్ధి నమోదైంది. ఒక్కోషేరుపై రూ.21.25 డివిడెండ్ ప్రకటించింది. దీంతో కంపెనీ షేరు విలువ 3.34 శాతం పెరిగి రూ.3,143 వద్ద నిలిచింది.



## ముడి సోయా, సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సెస్ రద్దు

**న్యూఢిల్లీ, మే 11:** ముడి సోయాబీన్, పొద్దుతిరుగుడు నూనెల దిగుమతులకు సాధారణ కస్టమ్స్ సుంకం నుంచి కేంద్ర ఆర్థిక శాఖ మినహాయింపునిచ్చింది. అలాగే అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్‌మెంట్ సెస్‌ను కూడా తొలగించింది. ఈ మినహాయింపులు జూన్ 30 వరకు కొనసాగుతున్నట్లు తెలిపింది. ఈ మినహాయింపులు పొందడానికి కేంద్రం కొన్ని షరతులు విధించింది. టారిఫ్ రేట్ కోటా లైసెన్స్ ఉన్న దిగుమతిదారులకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపులు లభిస్తాయని స్పష్టంచేసింది,. టిఆర్‌క్యూ ప్రకారం కేంద్రం విధించిన పరిమితి మేరకు నూనెలను దిగుమతి చేసుకుంటే తక్కువ సుంకాలు వర్తిస్తాయి. పరిమితి దాటితే అధిక సుంకం వర్తిస్తుంది. ముడి సోయా, సన్‌ఫ్లవర్ నూనెలకు దిగుమతి సుంకం నుంచి మినహాయింపునిస్తూ కేంద్రం నోటిఫికేషన్ కూడా జారీచేసింది. గురువారం నుంచే మినహాయింపులు అమల్లోకి వస్తున్నట్లు ప్రకటించింది.



## తొమ్మిదేళ్ల కనిష్టానికి స్టార్టప్‌ల నిధులు!

**న్యూఢిల్లీ, మే 11:** దేశీయ స్టార్టప్ కంపెనీలు నిధులు సేకరించడంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. నిధుల సమీకరణతో పాటు ఒప్పందాల సంఖ్యాపరంగా ఈ యేడాది ఏప్రిల్‌లో స్టార్టప్ కంపెనీల నిధుల సేకరణ తొమ్మిదేళ్ల కనిష్టానికి చేరుకుంది. భారత స్టార్టప్‌లలో గత నెల ఏంజెల్ ఇన్వెస్ట్‌మెంట్, వెంచర్ కేపిటల్ ఫండింగ్ 58 ఒప్పందాలు చేసుకోగా, సుమారు రూ.3,120 కోట్ల నిధులను పెట్టుబడిగా పెట్టాయి. ప్రముఖ పరిశోధనా సంస్థ విసి సర్కిల్ ప్రకారం, తొమ్మిదేళ్లలోనే ఎన్నడూ లేనంత ఎక్కువ నిధులను స్టార్టప్ కంపెనీలు రాబట్టాయి. గతేడాది ఏప్రిల్‌లో భారతస్టార్టప్‌లు 146ఒప్పందాల ద్వారా సుమారు రూ.28వేల కోట్ల విలువైన నిధులను సమీకరించాయి. ఈ యేడాదిలో ఇప్పటివరకు గత యేడాది వచ్చిన దాంతో మొత్తానికి దగ్గరగా కూడా లేకపోవడం విశేషం. ఈ యేడాది మార్చిలో స్టార్టప్‌లకు మెరుగైన నిధులు వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు చుట్టుముట్టడం, స్టాక్ మార్కెట్లలో అస్థిరత, కీలక వడ్డీరేట్లు పెరగడం వంటి అంశాల కారణంగా పెట్టుబడిదారులు స్టార్టప్‌లలో ఇన్వెస్ట్ చేసేందుకు వెనుకాడారు. దాని వల్లే స్టార్టప్‌లు విపరీతమైన నగదు కొరత సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయని విసి సర్కిల్ పేర్కొంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps